REGISTERED No. 1118

విడిపత్రిక అణా

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 15-1-40 సోమవారము MADRAS, MONDAY JANUARY 15, 1940 { No. 249

నూతన సంవత్సర ప్రారంభమున
మచిలీపట్టణము

హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్సూరెన్సుకంపెనీ,లిమిటెడ్.

దేశీయులకు నమస్కరించుచు యీ అయిదవ సంవత్సరములోకూడ యథాప్రకారం తోడ్పడ ప్రార్థించుచున్నారు.

శ్రీ దుర్గాకళామందిరము,
13-1-40 శనివారము
మొదలు

శ్రీ కృష్ణా ఫిలిం కంపెనీవారి
బ్రహ్మాండమైన హిందీ టాకీ

లంకాదహనం
LANKA DAHANAM

రాబోవు తెలుగు టాకీ :—
కుబేరాపిక్చర్సువారి బ్రహ్మాండమైన ఫిల్ము
మైరావణ
విడుదలకై ఎదురుచూడుడు.

కావలెను.

బోనసు చెల్లించుచు జయప్రదముగా పని చేయుచున్న ఒక హైందవ భీమా సంస్థ తిరుపున నెల్లూరు, గుంటూరు, విశాఖపట్టణము సెంటరులలో పనిచేయుటకు సమర్థులు ఏజన్సీ అర్హనైజర్లు కావలెను. శక్తి సామర్థ్యములు గలవారికి మంచి ఆర్జనసదుపాయములు గలవు. 20—1—1940 తేదిలోగా దరఖాస్తులను పంపుకొనుడు.

బాక్సు నెం. 2/184.
C/o ఆంధ్రపత్రిక, మదరాసు

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:-
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వామేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎ.సి.

చెవుడు

అద్భుతమైన క్రొత్త శాస్త్రపరిశోధన
చెవులో చీముకారుట, పోటు, గుంట, ధ్వని, దురద, పురుపిటికాయలు, చెవులో సుయిమను ధ్వనివినబడుట, చెవిలోనిధ్వనిపొరలు సక్రమముగా లేక మాట సరిగావినబడకుండుట జ్వరమువలనగాని, క్వినైను సరిగా వాడకపోవుటచేత గాని, కలిగిన కొంచెముగాని లేనిపూర్తిగాని చెవుడు మున్నగునవి మా బధిర్తహరణ్ నూనెవలన పూర్తిగ నివారణ కొగలవు. ఈ అమోఘమైన చికిత్సవలన వందలకొలది ప్రజలకు చెవుడు పూర్తిగ నెమ్మళించి, శబ్దము బాగుగ విన వచ్చుచున్నది. గుణము కన్పించనిచో, సొమ్ము వాపసు చేయబడును. ఖరీదు రు 2.
AROGYA SADAN, Durgadevi St., BOMBAY 4.

"భారత ప్లేట్"
14 కిలోకన్నంటే కాలపు సారీపిన్నులు
భారత ప్లేట్
అనగా పెలగున్న నిజమైన బంగారము లోభాగమున లోహముల అనలేన రోల్డుగోల్డు గాజులందుగా వుండును నల్లబడకుండ గాజులందుగా వుండును పరిమళములు తాపిపిన్నులు ప్రయోగ ప్రతి పిన్నుపై మీదను ముద్రమున్న సంగతి పడు లేగకూడ దారకును.
భారత్ ప్లేట్ ముద్రమున్నగా నమునంచలేను ఎలంట్రప్రతి పట్టగనుండును కావలెను.
రోల్డుగోల్డు అని అట్టెగిల్టువస్తువులను కొనిమోసపోవద్దు.
భారత రోల్డు గోల్డు వర్క్సు.
మలకపూడి వాసు, మచిలీపట్నం.

అమృతాంజనము వారి

తామరతైలము
తామర, తేట, ఏనుగుగజ్జి, శోళ, పాడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.

పాడ్ట్ 40 నం॥

దంతచూర్ణము
పండ్ల పోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తళతళలాడుచు బాగుగానుండును



ది సౌత్ ఇండియా కో ఆపరేటివ్
ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్, మద్రాసు.
(1932 సం॥ లో కో ఆపరేటివ్ సొసైటీస్ చట్టప్రకారం రిజిస్టరు కాబడినది)
అధ్యక్షులు:—గౌరవనీయులైన వి. రామదాసు పంతులు, బి. ఏ., బి. ఎల్.,

నూతన వ్యాపారాభివృద్ధి
1939 సం॥ నకు (1-1-39 నుండి 31-12-39 వరకు)

అంగీకారమునకు వచ్చిన ప్రపోజల్సు	రు. 35,07,075
సంవత్సరములో జారీచేయబడిన పాలసీలు	రు. 28,25,000
కంపెనీ స్థాపితమైనప్పటినుంచి సొమ్ము చెల్లించిన వ్యాపారము గత ఎనిమిది సంవత్సరములలోపుగనే.	ఒక కోటికి మించినది

పై తెలుపబడిన సంఖ్యల మూలమున ప్రజలకు కో ఆపరేటివ్ సంస్థలపై గల అభిమానము అన్ని సందేహముల పారద్రోలగలదు.

సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్యూరెన్సు సొసైటీ పూర్తిగ పాలసీ హోల్డర్లకు చెందినదై షేరు లేక డిబెంచరు మూలధనము లేనిదై యున్నది. లాభములన్నియు సంపూర్ణముగ పాలసీ హోల్డర్లదే-ఇదే గొప్ప ఆదర్శము.

దూరదృష్టిగల పెట్టుబడులు :
మితవ్యయముతో గూడిన మేనేజిమెంటు :
ఎక్కువ లాభములు
ప్రభుత్వ అజమాయిషీ
తక్కువ ప్రిమియం రేట్లు :
సుళువైన పాలసీ నిబంధనలు

సుప్రసిద్ధులైన డైరెక్టర్లు గలిగియుండుట గూడ గొప్ప విశేషము
ఈ సొసైటీలో ఒక పాలసీ యుండిన ఎంతయో సంరక్షణ గలిగియుండును
ఒక ఏజన్సీ—చాల గౌరవదాయకమైన వృత్తి
వి. వెంకటచలం, ఎం. ఏ., బి. ఎల్., కార్యదర్శి.

నోటీసు

మదనపల్లి డి॥ ము॥ కోర్టు
O. S. 38/1939. I. A. 787/1939.

వాది: వాయల్‌పాడు శ్రీ కన్యకాపరమేశ్వరి నిధి లిమిటెడ్ by సెక్రటరి P. R. K. వెన్నరాయశెట్టిగారు.
ప్రతివాదులు: 1. సైయ్యద్ అబ్దుల్ రహిమాన్ సాబు, 2. సైయ్యద్ నజమున్నిసా బేగం.

పై నెంబరులోని వాది, ప్రతివాదుల పైన ఫైనల్ డిక్రీచేయవలెనని కోరి పైమనిచి దాఖల్ చేసుకొన్నందున 27-1-1940 తేదికి వాయిదా వేయబడి వున్నది. అందుకు మీకు ఆక్షేపణ వున్నయెడల సరిగ తేదిన పగలు 11 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనంటే కేసు యెస్సుపార్టీగా తీర్మానింపబడునని తెలియచేయడమైనది.

డి. వెంకట్రమణ శెట్టి,
వాది ప్లీడరు.

—:జాతక ఫలములు:—
జనన తేది జనన కాల ఘడియలు గాని 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని 1 సంవత్సరంవరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 లు అగును.
ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము,
(వయా) తణుకు, తూర్పుగోదావరి జిల్లా.

హోమియోపతి ఇంజక్షనులు

The Calcutta Research Homoeopathic Society. వారి ఇంజక్షనులు, సిద్ధౌషధములు మావద్ద దొరుకును. క్యాటలాగు ఉచితము. ఆంధ్రదేశమునకు సోలేయేజంటు : డాక్టరు లంక రామారావు, మెయిన్ రోడ్డు, కాకినాడ

కుష్ఠు, బొల్లి వగైరా

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స:- కేటలాగు ఉచితము. బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) ప్రొప్రయిటరు:- జి. వి. రెడ్డి, గోపాలపురం:- తూ॥ గో॥ జిల్లా.



ఆరోగ్యమున ఇంద్రజాలము

క్రూక్సు విటమినులలో బలము నొసంగి,
అంటువ్యాధులనుండి కాపాడు గుణములు గలవు

సరియైన ఆరోగ్యమునకు మామూలు ఆహారముతోపాటు సక్రమమైన విటమినుల సప్లయి గూడ చాల అవసరమైయున్నది. అంటువ్యాధుల నుండి కాపాడగల ఏ విటమిను, ప్రకాశవంతమైన డి విటమిన్ బలమునకును, జీవశక్తికి మీకు చాల అవసరము. ఈ విటమినుల ఇంద్రజాల శక్తి క్రూక్సు హాలిబట్ ఆయిలు ద్వారా సమృద్ధిగా సప్లయి కాగలదు. క్రూక్సు హాలిబట్ ఆయిల్ ప్రతియొక చుక్కలోను శ్రేష్ఠమైన కాడ్‌లివర్ ఆయిల్ కన్న ఏ విటమిన్ 80 రెట్లును, డి విటమిన్ 30 రెట్లును అధికముగా చేరియున్నది. ప్రతి చుక్కలో నున్న విటమిన్ యొక్క ఇంద్రజాల శక్తివలన బలము జీవశక్తి, అంటువ్యాధుల నుండి కాపాడుకొన శక్తి కలుగును. క్రూక్సు హాలిబట్ ఆయిలును మీ కొరకును, మీ బిడ్డలకొరకును కొనుము. ప్రతినిత్యము మాతాదు పుచ్చుకొనుచు సంవత్సరము పొడుగునను ఆరోగ్యవంతులుగ నుందుము. 25 క్యాప్సూల్సు గల సీసాలలోను లేదా పూర్తి మోతాదు చాక్లెట్ పొదుగబడిన టాబ్లెట్సునను లేదా ద్రవరూపమున దొరుకును. విటమిన్ బలము నిర్మీత ప్రమాణము గలిగి పూచీతో గూడియున్నది.

CROOKES'
PURE HALIBUT
'COLLOSOL' OIL (BRAND (Regd.)

హాలిబటువారి ఉత్పత్తులు మరి నాలుగు కూడ గలవు: హాలిమాల్టు, హాలి సిట్రాల్, హాలి కాల్సిన్, హాలిడెక్సాల్. క్రూక్సు హాలిబటు ఉత్పత్తులన్నియు గూడ వాడుకొను వారికి చేరకముందు ఎవరి చేతులతోను తాకబడవు.

ప్రతినిత్యము మాతాదు పుచ్చుకొని సంవత్సరము పొడుగునను ఆరోగ్యముగ నుండుము
ది క్రూక్సు లేబొరేటరీస్ (బ్రిటిష్ కొలాయిడ్సు లిమిటెడ్) పార్కు రాయల్ లండన్, ఇంగ్లాండు.
బొంబాయి: 10, గ్రహాం రోడ్, బెలార్డు ఎస్టేటు. 1 B 7.



అందమునకు
అరవింద షర్టింగులు
మెస్సర్సు:— అజీత్ భాయ్ జయంతిలాల్ అండ్ కో,
బట్టల వర్తకులు, 5, గిడ్డంగి వీధి, మదరాసు. (ADP.—JNR.)

టెండరులు

రు 50,000 ఖరీదును పాకీపనివాండ్రు కాలనీ నిర్మాణమునకు సీల్డు టెండర్లు గుంటూరు మునిసిపలు కమీషనరుచే 20-1-40 తేది మధ్యాహ్నము 3-30 గంటలవరకు తీసుకొనబడును. మునిసిపలు ట్రెజరీలో రు 2/- చెల్లించి, టెండరు ఫారములను మునిసిపలు ఇంజనీరు నుండి బడయవచ్చును. పూర్తి వివరములను ఆఫీసు కాలమున మునిసిపలు ఇంజనీరు నడిగి తెలుసుకొనవచ్చును.

(సం) కె. రామకృష్ణయ్య చౌదరి,
కమీషనరు.
మునిసిపలు ఆఫీసు, గుంటూరు

ఘనసారచందిని

ఇది ఎగరోగమునకు వజ్రాయుధము-ఎరుపు, తెలుపు, పసిమి, మొదలగు అంటు సంబంధమగు వ్యాధులు, మూత్రము విగింపుట, స్త్రీల పుష్పవ్యాధులు-మొదలగు వాటిని ఖండించుటలో దివ్యమయినది.
సీసా 1-8 కు 1-4-0
[illegible] ఆర్తరు సీసా కు 0-8-0
పోస్టు ప్రత్యేకము.
పి. పి. ఏ. అండ్ కంపెనీ,
[illegible] - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

విజయసంజీవని



ఆంధ్ర దినపత్రిక చందా

6 నెలలకు	...	రు. 12-0-0
12 నెలలకు	...	రు. 24-0-0

ఆంధ్ర వారపత్రిక

సం. చందా	రూ. 4-0-0

సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు.

ఆంధ్రపత్రికా కార్యాలయము,
నెం. 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

రేటు రాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు		బయలు దేరువేళ	వచ్చు వేళ
కలకత్తా మెయిలు	రా.	7 45	ఉ. 8 0
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ.	8 0	రా. 6 40
పూరీ ప్యాసింజరు	రా.	8 25	ఉ. 10 40
కావలి ప్యాసింజరు	మ.	12 40	మ. 2 50
బొంబాయి మెయిలు	రా.	8 55	ఉ. 5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 40	సా. 5 25
రాయపూరు ప్యాసింజరు	ఉ.	9 25	సా. 3 35
కటేసుంట ప్యాసింజరు		—	ఉ. 9 45
కటేసుంట ప్యాసింజరు		—	రా. 9 30
బెజ్వాడ మెయిలు	రా.	9 30	ఉ. 6 10
బెజ్వాడ ఎక్స్‌ప్రెస్	మ.	1 0	మ. 2 10
బెజ్వాడ ప్యాసింజరు	ఉ.	6 25	రా. 8 5
బెజ్వాడ ప్యాసింజరు	రా.	9 40	ఉ. 5 30
జోలార్పేట ప్యాసింజరు	మ.	12 50	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	సా.	5 30	—
అగ్రహారం ప్యాసింజరు	సా.	6 26	—

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా.	8 5	ఉ. 7 26
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	7 5	ఉ. 8 35

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా.	9 0	ఉ. 6 30
పెన్కోటా ప్యాసింజరు	ఉ.	7 30	రా. 7 5
[illegible] ప్యాసింజరు	మ.	3 45	ఉ. 11 5
తిరువేండ్రం ఫాస్ట్ ప్యా॥	రా.	9 40	ఉ. 6 5
తిరువనంతపురం ఎక్స్‌ప్రె	రా.	10 15	ఉ. —
తిరుచినాపల్లి ఫా॥ ప్యా॥	—	—	మ. 2 55

(శార్డులైను మీదుగ)

తిరువేండ్రం ఎక్స్‌ప్రెస్	రా.	8 15	ఉ. 7 5
కోట్టాయం ఫా॥ ప్యా॥	ఉ.	11 35	ఉ. —
,, (నెం 25) ,,		—	ఉ. 7 30

యస్. ఐ. రైల్వే (బీచిస్టేషను)

కంజీవరం ప్యాసింజరు	ఉ.	6 17	ఉ. 9 1
,, ,,	మ.	1 30	సా. 1 38
,, ,,	సా	5 56	రా. 8 44

ఆంధ్రదేశవార్తలు

తాడేపల్లిగూడెం

రైలు క్రిందపడి మరణించెను

తాడేపల్లిగూడెం, జనవరి 11:—

పండిపాటి అప్పలు అను కొల్లి కాపుమనుడు కైకరము కూలిపనికి పోవుచుండగా నిన్న ఉదయము అతడు స్వగ్రామము చేబోలు-కైకరము స్టేషనుల మధ్య వంతెనపై నుండి పోవుచుండ మద్రాసు - కాకినాడ దగ్గిలి కేటు మైలు బండి క్రింద ప్రమాదవశమునపడి మరణించెను. బెజవాడ రైల్వేపోలీసు సబ్ఇన్స్పెక్టరు వచ్చి పంచాయతీ జరిపించిరి.

(స్వ. వి)

ధర్మవరము

పంచాయతి యెన్నికలు

ధర్మవరం, జనవరి 10:—

నేటిదినము శ్రీ. ఎమ్. నారాయణరావుగారి (తహసీల్దారు) పరిశీలనక్రింద గ్రామపంచాయతి సంఘములో ఖాళీ పడిన మూడుస్థానములకు ఎన్నికలు జరిగినవి. శ్రీ. మోకా మల్లప్ప, జక్కా నారాయణప్ప, కలువల చిన్నానారాయణప్పగారు అధికసంఖ్యాధిక్యచే ఎన్నుకొనబడిరి.

యూనియనోర్డు ప్రత్యేకసమావేశము

నిన్న శ్రీ డి.పి. విశ్వనాథరావుగారి యధ్యక్షతక్రిందను, యూనియనోర్డు ప్రత్యేక సమావేశము జరిగినది. 1939-1940 సంవత్సరపు రివైజ్డ్ బడ్జెట్టును 1940-1941 సంవత్సరపు బడ్జెట్టును అంగీకరింపబడెను.

నరికిమారుగా జొన్నపాగుట

ఈమధ్యకాలమందు యీయూరి చెఱువులో వైశాఖపు పంటకు లేగినవీరు లేనంగున నీ ఉ ఖ్రిందభూములలో వరికిమారుగా జొన్నపైరు పెట్టబడుచున్నది. (స్వ. వి.)

చిత్తూరు

శ్రీ పార్థసారథిఅయ్యంగారి గ్రామనిర్మాణ ప్రచారము

చిత్తూరు, జనవరి 12:—

చిత్తూరు తాలూకా కలికిరివారిపల్లిలో ప్రారంభింపబడనున్న గ్రామ పునరుద్ధారణ సంఘము తరపున కూడిన సభలో నిన్నటిదినము శ్రీ పార్థసారథిఅయ్యంగారు యం. యల్. ఏ. గారు, నిర్మాణకార్యప్రచారకులు శ్రీ సీతారామయ్యగారున్ను గ్రామములో జరుపవలసిన విద్యాధానము రోడ్డుల నేర్పాటుచేయుట, గ్రామమును పరిశుభ్రపరచుట మున్నగు నిర్మాణ కార్యములను గూర్చి విపులముగ బోధించిరి.

ఈ గ్రామమున నింతవరకు గ్రామస్థులు స్వయముగ చందాల మూలమున 600 వందల రూపాయలను ప్రోగుచేసి రమ్యమైన పాఠశాల భవనమును నిర్మించియున్నారు

గంగాధర నెల్లూరు నిర్మాణసంఘము

ఈ గ్రామములో కొలదికాలమునుంచి జగనుచుండు నిర్మాణ కార్యములయందు శ్రీ పార్థసారథిఅయ్యంగారు, శ్రీ వేంకటాచలయ్యగారు, శ్రీనివాసాచార్యులుగారున్ను మొన్నటిదినమున, బోయి గ్రామములోని యువకులకు పైకార్యముల యందు మరింత ప్రోత్సాహము గలుగునట్లు మాట్లాడిరి. (స్వ వి)

ఎలమంచిలి

కాంగ్రెసు ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

ఎలమంచిలి, జనవరి 11:—

ఈ తాలూకాకు ఏర్పడిన కాంగ్రెసు నియోజకవర్గముయొక్క మూడు స్థానములలో మొదటి స్థానమునకు ఫీర్కాకు శ్రీ గడ్డం సన్యాసిరావుగారును, ఎలమంచిలి ఫీర్కాకు శ్రీ చింతలపాటి వెంకటసూర్యనారాయణ రాజుగారును, తూర్పు సర్వసిద్ధి ఫీర్కాకు శ్రీ మేమాని సత్యనారాయణ, మిస్సుల వీరవెంకటసత్యనారాయణ, తాతా దేవకీనందన్ గార్లును అభ్యర్థులుగా నామినేషనులు దాఖలుచేసిరి. మొదటి రెండు ఫీర్కాల అభ్యర్థులును పోటీలేకుండా ఎన్నుకోబడినట్లుప్రకటింపబడెను. మూడవ ఫీర్కా ఎలెక్షను యీ నెల 24 తేదీని జరుపబడునని యును, సదరు స్థానమునకు 605 వోటర్లు వున్నారనియు తెలియుచున్నది.

ప్రాతవిద్యార్థిసంఘము

స్థానిక బోర్డు హైస్కూలు ప్రాతవిద్యార్థి సంఘ అష్టమ వార్షికోత్సవము యీ నెల 20 తేదీని బొబ్బిలి హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు శ్రీ రావికంటి రామచంద్రరావు, ఎమ్. ఎ, ఎల్. టి. గారి అధ్యక్షతను జరుగునని తెలియుచున్నది.

కర్నూలు

ఉపాధ్యాయ సంఘము

కర్నూలు, జనవరి 11:—

కర్నూలుజిల్లా ఉపాధ్యాయుల సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము నిన్న సాయంత్రం రెవరెండు బి. జె. రాఘవుడ్ గారి అధ్యక్షతను జరిగెను. అర్ధసంవత్సర సమావేశము యీనెల 27 తేదిని జరుపుటకును, దక్షిణ భారత ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడగు యస్. కే. యజ్ఞనారాయణఅయ్యరు గారినిఅధ్యక్షతవహించుటకును, కర్నూలు విద్యాశాఖాధికారియగు జి. దామోదర మొదలియారుగారిని ప్రారంభోత్సవము జరుపుటకుగాను కోరుచు తీర్మానించిరి.

మలబారు ఉపాధ్యాయులయెడ సానుభూతి

మలబారుజిల్లా ఎయిడెడ్ ఉపాధ్యాయుల సంఘమువారి ధైర్యత్యాగములకు కొనుకూడుచు వారు ప్రత్యక్షపోరాటము ఆపునట చేసినందులకు సంతోషమును వెలిబుచ్చుచు, దక్షిణ భారత ఉపాధ్యాయుల సంఘము మధ్యవర్తిగా నుండి వారు చేయుపనికి సహకారము జూపవలసినదనియు, ప్రభుత్వమువారు కారాగారశిక్ష అనుభవించువన్న ఉపాధ్యాయులను వెంటనే వదలివేసి రాష్ట్రములోనుండు ప్రాథమిక ఉపాధ్యాయుల కోరికలను నెరవేర్చుచు, అందులో ముఖ్యముగా మలబారు ఉపాధ్యాయుల కోరికలను సుందు నెరవేర్చుచు, ప్రధాన విద్యాధికారి వీరి కోరికలను వినుటకు అంగీకరించినందులకు తమ సంతోషమును తెల్పుచు కారియీ విషయమందు సత్వరశ్రద్ధ వెంటనే పుచ్చుకొనవలెను" అను తీర్మానము నిన్న సాయంత్రం కర్నూలుజిల్లా ఉపాధ్యాయుల సంఘ యాదజనాన్యమున జరిగిన బహిరంగసభలో ఆమోదింపబడెను. కర్నూలువ్యాయవాది జి. కే. శ్రీగిరిరావు బి.ఏ. బి. యల్. గారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

అనంతపురం

మండల ప్రాథమికోపాధ్యాయ మహాసభ, తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

మకాం మడకశిర, జనవరి 9:—

అనంతపురమండల ప్రాథమిక ఉపాధ్యాయ మహాసభ మధ్యాహ్నకార్యక్రమము జాతీయగీతముతో ప్రారంభింపబడెను. శ్రీ పి. టి. శ్రీనివాసాచార్యులుగారు (పెనుగొండ ఉన్నతపాఠశాల ఆంధ్ర పండితులు) భారతమును చదువుటను, కవిత్వముల గురించి హృదయరంజకముగా ఉపన్యసించిరి. తరువాత, అనంతపురం, కడపజిల్లాల విద్యాశాఖాధికారిగారైన శ్రీ సి. రఘునాథన్ బి. ఎ. ఎల్. టి, టి. డి. ఎం.ఆర్. ఎస్. టి. గారు బోధనాక్రమపద్ధతి తరగతులను ప్రారంభించిరి.

అంత యీ క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి —

1 జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘమును రిజిస్టరు చేయించుకొనవలెను.

2. ఎలిమెంటరీ పాఠశాలలయందు ఉపాధ్యాయులు బాలురకు ఉచిత విద్యనుబోధింపవలెనని బోర్డువారిని ప్రార్థించిరి.

3. ఇంతకుముందు ఆయా స్కూళ్లలో పనిచేసిన సర్వీసును సర్వీసు రిజస్టరులో చేర్చవలెనని ఉపాధ్యాయులు బోర్డు వారిని కోరుచు తీర్మానము.

4 జిల్లా బోర్డువారు ఇదివరకు ఏర్పరచియుండిన పరపతి సంఘముయొక్క అక్రమమును గమనించి అందు ఉపాధ్యాయులు వేసిన డిపాజిట్లను వాపసుచేయుటకు తీర్మానము.

5. ఉపాధ్యాయుల కోతలను (జీతాల) తీసివేయవలసినదిగ తీర్మానము

6 జిల్లాలోని హైయరు గ్రేడు ఉపాధ్యాయులుగ 2 వ గ్రేడు ఉపాధ్యాయులను మార్చరాదని తీర్మానము.

7. ఉపాధ్యాయులకు డ్యూటీ అలవెన్సులు యివ్వవలసినదిగ బోర్డువారిని కోరుచు తీర్మానములు ఆమోదింపబడెను.

శ్రీకాకుళం

మ్యునిసిపల్ బడ్జెట్ మీటింగు

శ్రీకాకుళం, జనవరి 10:—

శ్రీకాకుళం మ్యునిసిపల్ కౌన్సిలు ప్రత్యేక సమావేశము 9 1-40 తేదీని చైర్మన్ శ్రీచల్లా నర్సింహంనాయుడుగారి అధ్యక్షతను జరిగెను.

1939-40 సం॥రపు రివైజ్డు బడ్జెటున్ను 1940-41 సం॥రపు బడ్జెట్టు ఎస్టిమేటున్ను సభ వారామోదించిరి. 1940-41 సంవత్సరములో, మ్యునిసిపాలిటీఆదాయము రు 1,21,170 లును ఖర్చు రు 1,04,500 బడ్జెట్టుతో కమీషనరుగారు సూచించిన మేరకు, మలేరియాహాలీలు, పబ్లిక్ టోటీలు, కుండనీరుతోడేవారు, డ్రింక్ డిస్టరు స్వీపర్లు, ప్రయివేటుటోటీలు, గడ్డివెళ్కువాడు, స్లాటరుహౌసుక్లీపరు, ఒక్కొక్కనికి రు 1-0-0 హెచ్చించుట కుండనీరుతోడేవారిసంఖ్య 7 నుండి 8 శాంక్షన్ కోరుటయు, చెత్తబండ్లిసంఖ్య 8 నుండి 10 హెచ్చించుట హైస్కూలు మాన్యుయల్ ట్రయినింగ్ క్లాసు బంగ్రోతుజీతము 7 నుండి 10 వఱకు శాంక్షనుకోరుటనుగూర్చి కౌన్సిలువారాలోచించవలసినదిగా లోకల్ బోర్డు యిన్స్పెక్టరుగారు పంపిన నియమావళినిగూర్చి నర్సింహంనాయుడుగారు యిన్స్పెక్టరుగారి సూచనల ప్రకారము పుర్యోగులను నియమించుకొన్న 5, 6 సం॥ముల తర్వాతి ఆపుర్యోగులు హెచ్చుజీతములు తీసుకొను చూ యుండెనపుడుయులో మ్యునిసిపాల్టీఖర్చు ఎక్కువ అయిపోవుననియు, దానిని చక్కగా ఆలోచించాలనియు తెలిపిరి. వారిసూచనల మేరకు ఒక లైటింగు సూపరింటెండెంటును ఒక నౌకరును, ఒక లాంపులైటరును నియమించుకోవడం పని బాగా వుంటుందని యనిరి.

ఆఖరుకు శ్రీ నర్సింహంగారు చెప్పినరీతిగా పుర్యోగములకు సమ్మతితెలుపుచు ఇన్స్పెక్టరుగారి సూచనల మేరకు మేనేజరుగారు జీతములు యిచ్చినచో ప్రస్తుతం పనిచేయుచున్న మేనేజరుకు నష్టముగాయుండునని వారిజీతము యిప్పటి వలెనే వుంచవలెననికోరుచూ తీర్మానముచేయబడెను.

శ్రీ తాళూరు రామకృష్ణారావుగారి స్థానే డా॥ గైనెడి వెంకట్రావునాయుడుగారిని, కంట్రాక్టుకమిటీ సభ్యులుగా ఎన్నుకొనిరి.

పాలకొండ రోడ్డు మీదను, సబ్ కలక్టరు ఆఫీసునుండి చింతలమెట్టువఱకున్నూ, ఇల్లిసిపురంరోడ్డుమీదను ఎలక్ట్రిక్ దీపములు వుంచుటకున్ను నిశ్చయింపబడెను

పార్లమెంటుసభ

నిన్నసాయంత్రము 5½ గంటలకు కద్దరు హాలులో శ్రీకాకుళం పార్లమెంటు సంఘస్థులు కొప్పుపెట్టి వెంకటకృష్ణారావు, యం. ఎ. గారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీకాకుళం సబ్ కలక్టరు శ్రీ యస్. చక్రవర్తి, ఐ. సి. యస్. గారు సభాప్రారంభోత్సవము గావించిరి

అధ్యక్షులు పార్లమెంటు ఆదర్శములగూర్చి వివరించినపిదప చక్రవర్తిగారు మ్యునిసిపాల్టీ వారి కార్యక్రమములలో సహోయధూతులుచు, తగు సలహాలను యొసంగి పనిచేయవలెననియు, అందని ఆకాశమునకు ప్రాకులాడుటకన్న, అందినపనులకు ఆరంభించుట యుత్తమమని తెల్పిరి వందనములతో సభ ముగిసెను. (స్వ. వి.)

తెనాలి

పురపాలకసంఘ సమావేశము

తెనాలి, జనవరి 10:—

ఈరోజు పుదయం 8 గంటలకు పురపాలక సంఘ ప్రత్యేక సమావేశము రావి సత్యనారాయణచౌదరి బి.ఏ. గారి అధ్యక్షతను జరిగి తెనాలి మునిసిపాలిటీయొక్క 1938-39 సం॥ల తాలూకు యెలిమెంటరీ యెడ్యుకేషన్ జనరల్ ఫండ్సుయొక్క ఆడిట్ రిపోర్టున్నూ, అందుపై కమీషనరుగారు తయారుజేసిన చిత్తుజవాబులున్నూ ఆమోదించిరి. పిదప సాధారణ సమావేశమునందు మునిసిపల్ కవున్సిలర్లలో చాలా మందికి ఇంగ్లీషు రానందువలనను, మునిసిపల్ వ్యవహారములు తెలుగులోనే జరుపుటకు ప్రభుత్వమువారిని కోరుచును తీర్మానించిరి. తెనాలి మునిసిపాలిటీయొక్క సిబ్బందిని, వారికిచ్చు జీతములు, గ్రేడ్సు వగైరాలను గురించి ఇన్స్పెక్టరు ఆఫ్ లోకల్ బోర్డు అండ్ కవున్సిల్సువారి నుండి వచ్చిన లెటరు, అందుపై కమీషనరుగారి నోటునుగురించి చర్చించి తగిన సలహా నొసంగుటకును, ఈ దిసువారిని కమిటీ సభ్యులుగా నియమించిరి. (1) ఈదర సుబ్బయ్యచౌదరి, (2) డా॥ కె. పుళకిక్, (3) నీలం రాఘవయ్యనాయుడు, (4) కన్నెగంటి వీరయ్యచౌదరిగార్లు. తదుపరి తెనాలి మునిసిపాలిటీయొక్క జనరల్ ఫండ్సు 1939-40 సం॥ల బడ్జెటు యెస్టిమేట్లున్నూ, చర్చించి, కొన్ని సవరణలు గావించి 10 రోజులలోగా నిర్ణయమును తెలుపుటకు పై కమిటీసభ్యులకు వదలి తుదినిర్ణయమును రాబోవు సమావేశమునకు వచ్చునట్లుగా తీర్మానించిరి. తరువాత జనవరిలో జరుగు బకరీదుపండుగకు తగిన వసతులను కల్పించుటకు రు 30 లు మంజూరుగావించుచు తీర్మానించిరి.

డిప్యూటీ కలెక్టరుగారు చార్జీతీసికొనుట

రావుబహదూర్ జి. సుబ్బారెడ్డిగారు తెనాలికి వచ్చి తిరిగి, డిప్యూటీ కలెక్టరు చార్జీ తీసికొనిరి.

బీదలకు అన్నదానము

తెనాలి శాంతిభవనమందు కాయకష్టము జేయలేని కుంటి గ్రుడ్డి అనాదలకు అన్ని వర్గములవారికి శ్రీకాకుమాను రామస్వామిగారిచే డిశంబరుమాసములో షుమారు 12 వందలమందికి అన్నదానము గావింపబడెను. (స్వ. వి.)

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘము

తెనాలి

అఖిలభారత కాంగ్రెసు కార్యసంఘమువారు యీ నెల 26 వ తేదీ స్వాతంత్ర్యదినముగా నిర్ణయించినారు. సదరు తేదీన కాంగ్రెసువాదులెల్లరు ఆయా గ్రామాలలో బహిరంగసభలు జరిపి, ప్రమాణ పత్రములపై సంతకములు చేసి, ఖద్దరులోను, మిగిలిన నిర్మాణ కార్యక్రమములలోను తమ కున్న విశ్వాసమును ప్రకటించవలసియున్నది. గాన ప్రతిగ్రామ, పట్టణ, తాలూకా కాంగ్రెసుసంఘములు యీ కార్యక్రమమును దీక్షతో బూని, ఆ తేదీన ఆయా గ్రామ, పట్టణములలో శాంతియుతమయిన ఊరేగింపులు గూడ జరిపి, యీ కార్యక్రమమును దిగ్విజయముగా కొనసాగించి, సభకు హాజరయినవారి సంఖ్యయు, ప్రమాణ పత్రములపై సంతకములు చేసిన వారి జాబితాయు తయారు జేసి యీ కార్యాలయమునకు పంపప్రార్థన.

ప్రమాణ పత్రములను అన్ని పట్టణ, తాలూకా కాంగ్రెసు సంఘములకు పంపెదము. వారు వెంటనే వారి అధీన సంఘములకు సరియైన కాలములో అందజేయవలసిన దని కోరడమయినది

వెలువోలు సీతారామయ్య,
ప్రధాన కార్యదర్శి.
గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘము.

చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘం

చిత్తూరులోలో రాంఖుర్ కాంగ్రెసుకు ప్రతినిధులుగా పోటీలేకుండా ఈదిసువారిని ఎన్నుకోబడినమైనది.

అభ్యర్థి పేరు	నియోజకవర్గము
1. ఎం అనంతశయనంఅయ్యంగారు	తిరుత్తని
2. ఆర్.బి. రామకృష్ణమరాజుగారు	,,
3 వి. కె. శేషగోపాచారిగారు	,,
4. కె. వరదాచారిగారు	చిత్తూరు
5 ఇ. సీతారామరావుగారు	మదనపల్లి
6. కె రామకృష్ణయ్యగారు	చంద్రగిరి
7. జె. వెంకట్రామయ్యగారు	కుప్పం, ఎట్టేటు.

సం. ఆర్. బి. రామకృష్ణరాజుగారు,
ఎన్నికోద్యోగి.



ఆతడు జీవిత సౌఖ్యమును పొందుచున్నాడు. ఎప్పుడు మనోధైర్యము కలిగియున్నాడు. జీవితకష్టములను తృణప్రాయముగ నెదుర్కొనుచున్నాడు.

మీరుకూడ జీవితమునందు విజయమును పొందగలరు. మీరు మొదట ఆరోగ్యమును సంపాదించుకొనవలెను. ఆరోగ్యమును చేకూర్చుటకు వాటర్‌బరీస్ కాంపౌండు వలె మరొకటి పనిచేయదు. దానిలో లివర్, మూత్ర సాధనములు, లోహము, తామ్రము, పుష్టినికలిగించు యితర ఖనిజములు చేరియున్నవి.

వాటర్ బరీస్ కాంపౌండును పదిహేనుదినములు వాడి దాని అద్భుతగుణమును తెలిసికొనుము.

మామూలు ధరలకే దొరకును.

వాటర్‌బరీస్ కాంపౌండు

ఆరోగ్యమును కలిగించును.

సర్వోత్కృష్టమైన పవిత్రమైన శాస్త్రములలోని రోగుల పాలిటి వరప్రసాదము లాభము

చమత్కారి నవగ్రహ యంత్రము

దేవతల ఆశీర్వాదము

గొప్ప జ్యోతిష్కులు, సుప్రసిద్ధ పండితులు, పూర్వకాలపు ఋషులు 88,000 మందికి పైగా నవగ్రహ యంత్రమును కొనియాడియుండిరి. వివిధ కార్యములు సఫలమగుటకు ఇది ఉపయోగపడినటులు పురాణములు, శాస్త్రములందు నిదర్శనములు గలవు. వెంటనే అద్భుతమైన ఫలితము కలుగుననుటకు వేలకొలది యోగ్యతాపత్రములు గలవు. ఈ బహుమతి శాస్త్రములకు చెందినది. అందుచే నమ్మకపోవుటకు అవకాశములేదు. శాస్త్రములందు నమ్మకము లేనివారు జీవితమున సుఖపడజాలరని కృష్ణభగవానుడు భగవద్గీతలో చెప్పియుండిరి. (భగవద్గీతలో 16-23 చూడుడు) తపస్సు, ఆధ్యాత్మిక శక్తి, దివ్యదృష్టి సాధన, ఈశ్వరోపాసన మున్నగు వాటికి భారతదేశము ప్రఖ్యాతి వహించినది. నవగ్రహ యంత్రము వీటిలో కెల్ల సర్వోత్కృష్టమైనది.



రిధి సిద్ధి కవచ

నవగ్రహ యంత్రమును శాస్త్రోక్తముగా, మత నియమములననుసరించి తగినజపతపములుచేసి తయారు చేయుదురు. దీనికి దుర్దశను తొలగించు అద్భుత శక్తి ఉండును.

వ్యాపారమునలాటరీలో లాభము, దావాలో, పరీక్షలో జయము, ఆరోగ్యము, సౌభాగ్యము మున్నగునవి ఈ నవగ్రహ యంత్రము ద్వారా లభించును.

ప్రణయములందు వశీకరణము, దుష్టగ్రహములను, శత్రువులనురూపుమాపును, గొప్ప ఇంటిగౌరవము, పేరుప్రతిష్ఠలు సంపాదించుట భార్య అనుకూలముగా నుండుట మొ॥ ఫలితములు కల్గును.

ధనాపేక్ష గలవారు "రిధి సిద్ధి కవచము" తెప్పించుకొనవలెను. ఇంటిలోను, దొక్కము పెట్టెలోను లేక ఆఫీసులోను దీని నుంచుకొనిన కావలసినంత ధనము లభించును. దీని ద్వారా ఆర్థిక స్థితి 16 రెట్లు అధికమగును. ఫలితము లేదని ఋజువుచేసిన డబ్బు వాపసు చేయబడును. వ్రాతమూలమున గ్యారంటీ కోరువారు ఆర్డరుతో పాటు అణా స్టాంపు పంపవలెను. ఖరీదు రూ 2/-, చెండికి రూ 3/-, బంగారపుది రూ 9-9-3 పోస్టేజి 8 అణాలు.

ఖరీదు (1) స్త్రీలకు అనుకూలించు రెండు ఎర్ర పగడములు లేక (2) మగవారికి అనుకూలించు నీలమణులతో సహా నవగ్రహ యంత్రము ఒక్కొక్కటి రు 2/-లు నవగ్రహ యంత్రములు రూ 5-8-0 వెండి నవగ్రహ యంత్రములు రూ 8/-, బంగారు నవగ్రహ యంత్రములు రూ 9—9—8 లు 4 కోర్కెలు సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం॥ 2 కోరుదు. దీని ఖరీదు రూ 5—11—8 లు 5 కోర్కెలకు పైగా సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం. 1 కోరుదు దీని ఖరీదు రూ 9-11-8 పోస్టేజి 8 అణాలు అదనము.

రూ. 500 రొక్కము బహుమతి.

శాస్త్రములను ఆధారము చేసుకొని ఈ యంత్రము పనికిమాలినదనియు, నిష్ప్రయోజనమనియు ఋజువుచేసిన ఖరీదు వాపసు చేయబడును. అణాబిళ్ల పంపిన యంత్రముతో పాటు వ్రాతమూలమున గ్యారంటీ గూడ పంపబడును.

PT. B. R. BHAVISHAVAKTA, (A. P.) BOMBAY 4.

వృద్ధాప్యంలో తనకుగాని లేక తన అనంతరం తనమీద ఆధారపడియున్నవారికిగాని డబ్బు చిక్కులేకుండా తగినంత మొత్తమును చిన్నచిన్న వాయిదాలు కట్టి సమకూర్చుకునే విధానం జీవిత భీమా ఒక్కటే.

అందుచేతనే ప్రతి సంవత్సరము వేనవేలు వివేచనపరులు ముసలితనములో తమయొక్కయు లేక, తమ అనంతరము తమపై ఆధారపడినవారియొక్కయు పోషణకొరకై తమ జీవితములను

"ఓరియంటల్"

లో భీమా చేయుచున్నారు. ఓరియంటల్ మిక్కిలి దృఢమైన అత్యంత ప్రజాభిమానం పొందినట్టి భారతీయ జీవిత భీమా కంపెనీ.

ఆలసించకండి

నేడే ఒక "ఓరియంటల్" పాలిసీని తీయండి

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరన్సు కంపెనీ, లిమిటెడ్.

స్థాపితము. 1874. హెడ్ ఆఫీసు:—బొంబాయి.

వివరములకు ఈ దిసువ విలాసములకు వ్రాయుడు:—

బ్రాంచి సెక్రటరీ, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, గోదావరివీధి, విశాఖపట్టణము.

బ్రాంచి సెక్రటరీ, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

రక్తశోధి

బలహీనము, నరములు బలహీనము

మొదటగవాటికి Deschiens' syrup

రక్తమును శుద్ధపరచు అనుకూలపరచుటకు

ఇది ఆరోగ్యము బలము యివ్వగలిగినదని 30000 యువ్వైద్యులు యివ్వగలిగియున్నారు

దక్షిణాన్నే వారిస్సనుమాట్రిసుగ యనించుము

ఒక్కొక్క సీసా చిరుగు

వైద్యవిద్వాన్ సమ్మేళనము

తీర్మానములు

బెజవాడ, జనవరి 13:—

సప్తమ వైద్యవిద్వాన్ సమ్మేళనము శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారి అమృత భాండాగారమునందు ఆయుర్వేదాచార్య వైద్యవిద్వాన్ పండిత కష్టాసుబ్రహ్మణ్య శాస్త్రిగారి అధ్యక్షతను జరిగి ఈ క్రింది తీర్మానములు అంగీకరించబడెను.

1. శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షులుగను వి. రామజోగిగారు, డి. యస్. నారాయణపండిత్‌గారు, చిట్టి నారాయణమూర్తిగారలు వుపాధ్యక్షులుగను వైద్యవిద్వాన్ కంభంపెట్టు విష్ణువర్ధనరావుగారు ప్రధాన కార్యదర్శిగను, పి. శివశంకరరావుగారు, జి. నమశ్శివాయగార్లు సహాయ కార్యదర్శులుగను పదిమంది సభ్యులుగల కార్యనిర్వాహక వర్గమును రా బోవు సంవత్సరమున అధికార సభ్యులుగా వుండ తీర్మానించిరి.

2 మాపాటి వెంకట తిరుమల వరదాచార్యులుగారి మరణమునకు విచారమును తెలిపిరి.

3. సెంట్రల్ బోర్డు ఎన్నికలందు అభ్యర్థుల పెట్టి ఈ సంఘమువారు నిర్ణయించుచూ అందుకు గాను ఒక కమిటీ నిర్ణయించిరి. ఈ సంఘ నియమావళి తయారు చేయుటకు ఒక వుపసంఘమును నియమించిరి.

రాబోవు సభ బెంగుళూరులో జరుప తీర్మానించిరి.

వెనుకటి సంవత్సరం కార్యనిర్వాహక సంఘమువారిని అభినందించుచూ ఈ సంఘమునందు గల ప్రతి సభ్యుడు సంఘమునకు చందా ఒక రూపాయి చెల్లించవలెనని తీర్మానించిరి.

ఆయుర్వేద ఔషధ కర్మాగారసభ

బెజవాడ, జనవరి 18:—

ఆయుర్వేద ఆవుషధ కర్మాగారసభ యిందూరు వెంకటరెడ్డిగారి అమృతభాండారమునందు భిషగ్రత్న పి. సి. అయ్యావారప్పగారి అధ్యక్షతి క్రింద జరిగి ఆవుషధములు సరియగు పద్ధతిని తయారగుటకుగాను, ఒక కమిటీని నియమించిరి. ఈ సంఘమునకు పి. సి. అయ్యావారప్పగారు అధ్యక్షులుగను డా॥ కంభంపెట్టు విష్ణువర్ధనరావుగారు కార్యదర్శిగను నియమించిరి. శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు తమ భవనము యిచ్చినందులకుగాను వారిని అనేక వుపన్యాసములచే పొగడబడెను. (స్వ. వి)

బెల్లంకొండ రామరాయ విద్వత్కవి

నర్సరావుపేట, జనవరి 13:—

నరసరావుపేటలో 9 వ తేదీ జరిగిన శ్రీ బెల్లంకొండ రామరాయ విద్వత్కవి వర్ధంతి సందర్భమున శ్రీ నడింపల్లి సీతారామయ్యగారిట్లుపన్యసించిరి:—

ఆంధ్రదేశమున ముముక్షు జనోపకారములగు సద్గ్రంథముల రచియించి కృతకృత్యులైన పండితులలో నుత్తమోత్తము లనదగినవారు బ్రహ్మశ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులు తీవ్రప్రతిభా విశేషముల బ్రశంసించుటకు గవియు బండితుడు, నగు వాడు యత్నించుట యుచితము గాని నా వంటివాని కది తగనిపనియని నేనెఱుగకపోలేదు. ఇప్పటికి వారిగ్రంథములలో గీతా భాష్యార్థ ప్రకాశికను, వేదాన్త సూక్తావళిని, శారీరక చతుస్సూత్రవిచారమును,—ఇంక మఱికొన్ని చిన్ని గ్రంథములను, బ్రకటింపబడినవి కొని వ్యాప్తికిం దగిన దోహద మిత్తరుపు గలుగ కుండుట యాంధ్రుల దౌర్భాగ్య మనక తప్పదు.

శ్రీ శంకర భాష్యార్థము సుబోధముగ కీ ప్రకాశిక అత్యంతి ముపకారమై యున్నది. అద్వైత మతావలంబు లయ్యును శ్రీ భగవత్పూజ్య పాదులవారి భాష్యమునుండి దారి దప్పినవారిని విమర్శించుటలో నేమి, పరమతంబుల మోమోటమి లేకయ విమర్శించుటలో నేమి, కీరిపోకడ మిగుల బ్రశంసనీయము. వీరికలే నసూయ రించినవా రొక్క శ్రీ వేంకటనాథ సదీయులు మాత్రమే పూర్వ వ్యాఖ్యాతలలో గలరు.

శారీరక చతుస్సూత్రీవిచార మతి స్వల్ప గ్రంథమైనను బహు గంభీరార్థ గుంభితమై యొలారారుచున్నది. అందు మొదటి సూత్రమందలి "అథః" అను శబ్దమునకు నూరర్థముల వ్రాయుచు నవి సప్రమాణములని నిరూపించి "ఏవ మత శ్శబ్దస్య మితమతి నాపి శతమర్థా మయా దర్శితాః | బుద్ధి మద్భిరితోపి బహువః ఊహ్యాః; నచానన్దాశ్రమిణా వర్ణక చతుష్టయ మేవ దర్శిత మితి వాచ్యం, కిన్తవైవ ముఖజాత స్సూర్యోదయః" అని పాండిత్య పౌరుషమును జూపించిరి.

ఇట్టి వారి యుద్గ్రంథములచే లోకమునకు మితిలేని యుపకార మగునన్నదనుట స్పష్టము. ఇంకను వారి గ్రంథము లనేకములు ప్రకటింపబడక నిలచియున్నవి. చాల వ్రాతప్రతులు బ్రహ్మశ్రీ కామరాజు కోటేశ్వర దీక్షితుల వారి యొద్ద నున్నట్లు విందును. ఏనాటికైన వారి గ్రంథము లన్నియు ప్రకటితములై తత్త్వ జిజ్ఞాసువుల కుపకరింపగోయుట భాషాభిమానుల కర్తవ్యము.

ఇట్టి పండితుల కీర్తి దేశదేశాంతరములందు ప్రసరించుట యవసరము. అందుకు వారి గ్రంథముల నికషమందు నాగరాక్షరములతో ముద్రింపయత్నించుట విధి. ఈ వర్ణాంత్యత్సవ కార్యనిర్వాహకవర్గమువారు కృషిజేకులేని యొక్క వార్షికోత్సవమున కొక్కొక గ్రంథమైన ముద్రించి ప్రకటింపగల రనియు, నింతకుముందు పత్రితములైన వానిని విరివిగా వ్యాప్తిజేయగల రనియు, నమ్మెదను.

కరాచీ కార్పొరేషను

హరిజనులకు విద్యాసౌకర్యము

(అ. ప్రె)

కరాచి, జనవరి 12:—

మునిసిపలు ముస్లిములీగు పార్టికి చెందిన మీర్జా అదంఖానుగారు మేయరు ఆర్. కే. విద్యాగారి పై విశ్వాసము లేదని తెలుపు తీర్మానము ప్రతిపాదించగా మేయరుగారు దాని ప్రవేశమునకు అంగీకరించిరి. త్వరలో అది కార్పొరేషను సభలో చర్చకు వచ్చును.

టర్కీ భూకంపము, వరదల బాధితుల పట్ల సానుభూతి తెలుపుచు ఒక తీర్మానము ఇవాళ సాయంత్రము కార్పొరేషను సభలో ఆమోదింపబడినది. సామ్యు వసూలుకు ఒక బహిరంగ సభ ఏర్పాటు చేయవలసిన దని మేయరును కోరిరి.

అన్ని మునిసిపలు పెకండరీ, మిడిలు హైస్కూళ్లలో హరిజనపిల్లలను ఉచితముగా చేర్చుకొన వలసినదని కార్పొరేషనువారు నిశ్చయించిరి.

ఆయుర్వేద ప్రాశస్త్యము

ఆచంట లక్ష్మీపతిగారి ఉపన్యాసం

బెజవాడ, జనవరి 13:—

నిన్న సాయంత్రం రామమోహన గ్రంథపుస్తక భాండాగారమునందు విజయవాడ ఆయుర్వేద ప్రచారకసంఘమువారి యాజమాన్యమున చుండూరి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను ఆయుర్వేద ప్రాశస్త్యమును గురించి సభజరిగెను. ఆచంట లక్ష్మీపతిగారు, వుపన్యసించుచూ ఆయుర్వేదమును మన మద్రాసు ప్రభుత్వమువారు చులకనగా చూచుట విచారకరమనిరి. మహాత్మా గాంధిగారితో తాను మాట్లాడినప్పుడు ఆయుర్వేద విషయం తమకు సాకల్యముగా చెప్పవలెనని మహాత్ముడు అడుగగా ఒకగంటన్నరసేపులో సాకల్యముగా చెప్పగలిగితిని. అప్పుడు మహాత్ముడు, సత్యము అహింసలయందు ఎంత దృఢమైన నమ్మకముతో తమకాలమంతయు దానికి వినియోగించుచున్నారో ఆయుర్వేదమును గురించి కూడా అంతపని చేయుదునని సెలవిచ్చియున్నారు. మరియు ఆయుర్వేదవైద్యుల నుద్దేశించి మీరందరు రోగము రాకుండు పద్ధతులను ప్రజలకు బోధించుచూ అయికమత్యము కలిగి వుండవలెనని బోధించిరి. తరువాత వేదాలతిరుమల రామానుజస్వామిగారు, వేంపటికోటీశ్వరశాస్త్రిగారు, విటూరి శ్రీనివాసాచారిగారు, నంటు సుబ్బావధానిగారు, కందుకూరి వెంకటసుబ్బారావుగార్లు మొదలుగాగల ఆయుర్వేద వైద్యప్రముఖులు ఆయుర్వేదమును గురించి వుపన్యసించిరి. (స్వ. వి.)

జమీందారుకు శిక్ష

తిరుపూరు జమీరాయితుల కలహముల ఫలితం

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, జనవరి 18:—

కృష్ణాజిల్లాలో తిరుపూరు తాలూకాయందు 1938 సం॥మందు జమీందారుకు రయితులకు తగాదాలువచ్చి దెబ్బలాటలు జరిగి అందు కొల్లి బుచ్చయ్యగారికి తీవ్రమైన దెబ్బలుతగిలి ఆసుపత్రియందు చాలారోజులు వుండినట్టి కథ అంతయు పాఠకులకు తెలిసినవిషయమే. ఆ సందర్భమునందు పోలీసువారు జమీందారుగారికరపునుష్యులను 54 ని, బుచ్చయ్యగారికరపున 42 మందిని బయిండోవరుచేసి విచారణపలిపి బుచ్చయ్యగారి తరపు 17 మందిమీదను, జమీందారుతరపున 14 మందిమీదను తిరుపూరు మేజస్ట్రేటుకోర్టునందు కేసుపెట్టిరి. ఆ కేసును తిరుపూరుమేజిస్ట్రేటు పెమ్మరాజు రామకృష్ణారావుగారు విచారణపలిపి మొన్న అన్నిసెక్షనులక్రిందను కలిపి 1 ముద్దాయి శ్రీ రాజాకోటగిరి జగన్నారాయణంబహదూర్ జమీందారుగారికి 4 వారాలు విడి ఖయిదు, 4 వందలరూపాయలు జరిమానా, జరిమానా చెల్లించనిచో 4 వారాలు విడిఖయిదున్ను విధించిరి. 2 ముద్దాయి కమతం రామారసింహారావుగారికి తొమ్మిదిమాసములు కఠినశిక్ష 100రూపాయలు జరిమానా, జరిమానా చెల్లించనిచో 6వారములు కఠినశిక్ష. జమీందారు పక్షం మిగతా ముద్దాయిలలో 12 మందికి 6 మాసములు కఠినశిక్ష 50 రూపాయలు జరిమానా, జరిమానా చెల్లింపనిచో ఒకనెల కఠినశిక్షయిదు విధించిరి. అందుమీద కైలాసపట్టణపు కలెక్టరుకోర్టులో అప్పీలు దాఖలు చేసిముద్దాయిలకు జామీను అడుగగా జమీందారుగారికి జామీను యిచ్చిరి. రయితులపై పెట్టబడిన కేసు కొట్టివేయబడెను.

రాంఘర్ కాంగ్రెసుఎన్నికలు

తెనాలి, జనవరి 13:—

వినుకొండ నర్సరావుపేట సత్తెనపల్లి ఒంగోలు తాలూకాలందు జనవరి 20 తేదీని బాపట్ల తాలూకాలో 21 వ తేదీ, తెనాలితాలూకాలో 22 వ తేదీ, రేపల్లెతాలూకాలో 23 వ తేదీని, గుంటూరుతాలూకాలో 24 వ తేదీని, గుంటూరు తెనాలి పట్నములందు 25 వ తేదీని రంగుపెట్టెల మూలమున రాంఘర్ కాంగ్రెసు ఎన్నికలు జరుపుటకు శ్రీ వి. సీతారామయ్యగారు గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జిల్లా ఎన్నికాధికారి శ్రీ వెంకటరాజుగారు అధికారమిచ్చినట్లు తెలుపుచున్నారు.

డఫ్రిన్ స్టీమరులో నావిక శిక్షణము

న్యూ ఢిల్లీ, జనవరి 14:—

డఫ్రిన్ స్టీమరులో నావికశిక్షణము పొందుటకు యీ క్రింది అభ్యర్థులు చేర్చుకోబడిరి.

ఎన్జిన్ స్టుడెంటు శాఖకు:—(1) సింగ్ కర్పాల్, (2) యస్. యం. ఏ. రాజ్వి, (3) ఆర్. పి. క్రాస్, (4) యల్. సి. రావు, (5) ఇ. జే. కురువిల్లా, (6) హరిష్ భగత్, (7) యం. పి. శర్మా, (8) పి. బలరామ్, (9) ఆర్. ఆర్. కూపర్, (10) డి. కే. దత్తా, (11) పి. ఐ. జార్జి, (12) సేమూర్ రీస్, (13) వి. ఆర్. కేల్కర్, (14) వి. వి. సింగ్, (15) టి. కే. కుండు, (16) బాబా, (17) సోధి, (18) శ్రీ పి. ఏ. జోసఫ్, (19) వి. యల్. చౌదరి, (20) కే. చంద్రా, (21) పి. యస్. బాట్రా, (22) యల్. యస్. వెల్లింగ్టన్, (23) ఆంగ్ సైన్, (24) ఐ. ఆర్. వైజ్ గార్లు.

ఇంజనీరింగు శాఖకు:—(1) వి. ఏ. కొవాత్, (2) యస్. వి. అహూజా, (3) డి. డైయర్, (4) జడ్. యస్. మీర్జా, (5) సి. యం. జాన్సన్, (6) టి. మున్షఖాని, (7) యస్. డబ్ల్యూ. దేశాయి, (8) యల్. మఫీర్మాలాని, (9) ఆర్. జి. ప్రాతే, (10) కే. యస్. చెట్టి, (11) యల్. ప్రభావల్కర్, (12) యస్. సి. సర్కార్, (13) వి. చెట్టి, (14) మఫీజా, (15) ఆర్. ముత్తుకృష్ణన్, (16) రామకరన్, (17) యస్. ఏ. జోసఫ్, (18) కే. యస్. బాట్రా, (19) యస్. టి. తల్వాల్కర్, (20) హెచ్. జే. సెకీరూ, (21) కే. రామకృష్ణ, (22) నుదన్, (23) సాన్ ప్వే, (24) వి. యస్. గులాటిగార్లు.

ధరలకంట్రోలు, జీతాల హెచ్చింపు

అమృతసరు కార్మికుల కోరికలు

అమృతసరు, జనవరి 14:—

అమృతసరు లేబరు ఫెడరేషను అధ్వర్యమున పంజాబు రాష్ట్ర ప్రేదుయూనియను కాంగ్రెస్ అధ్యక్షుడు ఫజల్ అలాహి కుర్బానుగారి అధ్యక్షతనుజరిగిన సభలో ధరల కంట్రోలు యొక్క అవసరము నొక్కి చెప్పబడినది.

ఇతరవిషయములుగాక, కార్మికుల జీతం హెచ్చింపు, 50 రూపాయలవరకు నెలజీతం పొందేవారి కందరకు ప్రత్యేక యుద్ధ అలవెన్సు, చౌక ఆహారపదార్థస్టోర్సు తెరచుట, కోరబడినది.

సభా నిర్ణయములు ఆచరణలో పెట్టుటకు 25 మంది గల ఒక ఉపసంఘము నియమింపబడినది.

సుక్కూరు అల్లరి

బాధితులకు సహాయము

కరాచి, జనవరి 9:—

సుక్కూరు అల్లర్లవల్ల బాధపడుచున్న జనుల సహాయమునకై రూ 10000 విరాళ మివ్వవలెనని కరాచి కార్పొరేషనులో డా॥ జి. టి. హింగ్వారాణిగారు ప్రతిపాదింప దలచియున్నట్లు నోటీసు అందజేసియున్నారు. అల్లర్లవల్ల బాధపడినవారికి సహాయపడుటకు హిందూ సంఘము కాంగ్రెసు సహాయ్య సంఘము నేర్పరచియున్నవి. ముస్లిములీగుకూడా ముస్లిముల సహాయ్య సంఘము ఏర్పాటు చేయదలచి కమిటీ నియమించినది.

(అ. ప్రె.)

సుక్కూరు హిందూ ముస్లిములకు సమాధానం

కరాచి, జనవరి 12:—

సుక్కూరు ముస్లిములు హిందువులతో సామరస్యంగా సమాధానం ఏర్పరచుకొని హింగువుల హక్కులకు ఏలాటిభంగము కలగకుండా నివసించేయెడల ప్రభుత్వమువారు మంజిల్లాను ముస్లిములకు యిచ్చేందుకు సంసిద్ధులై యున్నారని అసోసియేటెడ్ ప్రెస్సుకు గూఢిగా తెలుస్తున్నది. ఈవిషయమై ప్రభుత్వం నిర్ణయము త్వరలోనే ప్రకటింపబడునని ఎంచబడుచున్నది. (అ. ప్రె.)

నోట్ల చలామణి అధికమగుట

న్యూఢిల్లీ, జనవరి 13:—

యుద్ధము ప్రారంభమైనతరువాత జనవరి మొదటివారములోగా దేశమున చలామణిలో నుండు నోట్లు 55 కోట్లు ఎక్కువనుట వ్యాపారాభివృద్ధి సూచించుచున్నది. 1939 సెప్టెంబరు 1 వ తేదీని చలామణిలోనుండిన నోట్ల మొత్తం 182.12 కోట్లు అయియుండెను. 1940 జనవరి 5 తేదీని ఆమొత్తము 237 48 కోట్లకు హెచ్చెను. మొత్తమున జారీచేయబడ్డ నోట్ల విలువ 268 64 కోట్లు.

అదేకాలములో రూపాయల చలామణి సంఖ్యమాత్రం 75 కోట్ల నుండి 63 కోట్లకు పడిపోయెను. వండిగరలు ఎక్కువకాకుండా జేయుటకు ప్రభుత్వమువారు చేసిన ఏర్పాటువల్ల వండిగరలు 61, లేక 62 కంటె ఎక్కువ కాలేదు.

రిజర్వుబ్యాంకి కేంద్రబోర్డుసభ

ఇండియా రిజర్వుబ్యాంకి కేంద్రబోర్డు సభ జనవరి 22 వ తేదీ సోమవారమునాడు బొంబాయిలో జరుగును. (అ. ప్రె.)

ఢిల్లీలో అగ్నిప్రమాదము

ఒక ముస్లిం స్త్రీ, ముగ్గురు పిల్లలు మరణించుట

(అ. ప్రె. స్పెషలు)

న్యూఢిల్లీ, జనవరి 14:—

ఢిల్లీలో ముస్లిములు నివసించే భాగంలో ఒక ఇంట్లో అగ్నిప్రమాదమునందు ఒకవృద్ధస్త్రీ 8-12 ఏండ్ల మధ్యగల్గిన ముగ్గురు పిల్లలు కాలి మరణించిరి. ఐదుసెలలబిడ్డ ఏమీ ప్రమాదంలేక తప్పించుకొనినది. అగ్నికి కారణం తెలియుటలేదు. పోలీసులు దోగట్టా చేస్తున్నారు.

పాటియాలా సంస్థానమున పోలీసుకాల్పులు

పాటియాలా, జనవరి 12:—

పాటియాలా సంస్థానం దర్నాన్ అను గ్రామమున దౌర్జన్యమునకు గడంగిన ప్రజామండలి సంఘమునుండి 5 మంది పోలీసుబంట్రోతులను రక్షించుటకు పోలీసులు తుపాకులు కాల్చవలసివచ్చెను. ఎవరికి ప్రాణాపాయము కలుగలేదు. ఒక పోలీసు బంట్రోతు రాజకీయసమూలందు పని జేయుచుండిన నొక ప్రచారకుని యింటిలో ప్రవేశించినపుడు బంట్రోతుపై దౌర్జన్యము జూపబడెను. తరువాత అక్కడిసంఘ 5 మంది పోలీసువారిని పట్టుకొని వారినికొట్టిరి. తరువా ఎక్కువమంది పోలీసులువచ్చి జనులు చెదరకపోవుటవల్ల తుపాకులు కాల్చిరి. 6 మంది అరెస్టు చేయబడినట్లు తెలియుచున్నది. (అ. ప్రె)

పంజాబు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ

లాహోరు, జనవరి 14:—

ఈవాళ పంజాబురాష్ట్రీయ కాంగ్రెసుకార్యసంఘసభ 5 గంటలసేపు జరిగింది. కార్యసంఘంవారు ఆహ్వానించినందున గోపీచందు భార్గవగారున్ను, చౌదరీ కృష్ణగోపాలు దత్తుగారున్ను కూడా సభకు వచ్చారు. పంజాబు అసెంబ్లీకి మూల్తానునుంచి శ్రీమతి శరణ్కౌరిగారిని మూలా నాఅబుల్‌కలాం అజదుగారు కాంగ్రెసు అభ్యర్థినిగా నియమించినందున దానిని సభవారు ఆమోదించవలెననే హెచ్చుమంది తెలిపారు. వీనిని గురించి వకతీర్మానమును వ్రాయడానికి సర్దారు సోహాన్‌సింగుజోషు, చౌదరికృష్ణగోపాలదత్తు, లాలా అచింతరాంగార్లను, నియమించారు. తాను పంజాబు అసెంబిలీ సభ్యత్వము రాజీనామా లియ్యడానికిగల కారణాలను భార్గవగారు సభలో చెప్పారు. భారత అసెంబిలీ సభ్యుడు లాలా శ్యామలాలుగారు మృతినొందినందున ఆ స్థలానికి వక కాంగ్రెసు అభ్యర్థిని నిలపడంగురించి మూలానా అజదుగారికి తంతిబార్తను పంపడానికి సభవారు నిశ్చయించారు. టర్కీ భూకంపనిధికి 100 రూపాయలను శాంక్షనుచేశారు. 26వ తేదీనిరాత్రిమందంతటా కాంగ్రెసువారందరూ స్వాతంత్ర్యదిన సభలను చేసి ప్రమాణం చెయ్యవలెనని సభవారు తీర్మానంచేశారు. లాలా శ్యామలాలుగారి మరణమునకు సంతాపమును వారి కుటుంబమునకు సానుభూతిని వెల్లడించారు. (అ. ప్రె.)

భారతీయులు పూర్ణస్వరాజ్యం

రాజేంద్రప్రసాదుగారి ప్రకటన

ఎం. ఎన్. రాయిగారు అభినందించుట

ధారవాడ, జనవరి 13:—

"రాజప్రతినిధి వుపన్యాసానికి భారతకాంగ్రెసుఅధ్యక్షుడు రాజేంద్రప్రసాదుగారు ప్రత్యుత్తరము నిస్తూ భారతీయులు పూర్ణస్వరాజ్యమునే కోరుచున్నారుగాని అధినివేశన స్వపరిపాలనమును కోరడంలేదని స్పష్టంగా తెలపడం చాలాప్రశంసనీయం. దీనివల్ల సంశయాలన్నీ తొలగిపోగలవు. అధినివేశ స్వపరిపాలనమునుకూడా పూర్ణస్వరాజ్యముతో సమానమే అని భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యులు కొందరున్నూ, మాజీకాంగ్రెసు మంత్రులున్నూ ప్రచారంచేస్తున్నారు. ఇది చాలాహానికరం. భారతికాంగ్రెసువారు అధినివేశనస్వపరిపాలనమును అంగీకరిందరని భారత కాంగ్రెసు కార్యసంఘంవారు స్పష్టంగా ప్రకటించవలెను. అని ఎం. ఎన్. రాయిగారు ప్రకటించారు. (అ. ప్రె.)

పంజాబురాష్ట్ర హరిజనమహాసభ

అమృతసరు, జనవరి 14:—

పై మహాసభ ఫిబ్రవరి మొదటివారంలో అమృతసరమునందు జరుగును. (అ. ప్రె.)

చెడ్డ మత్తు పానములను వదలుడు



కల్లు, సారాయము మొదలగు బోదనిచ్చు ద్రావకములను త్రాగుటవలన గలుగు ఫలితము సంతోషము క్షణకాలము వరకే నుండును. 'టీ' త్రాగుటచే యదార్థమయిన మత్తు కలుగదు. అది దేహమునకు క్రొత్త శక్తి ఇచ్చుటయే గాక మనశ్శాంతియు కలుగజేయుచున్నది. 'టీ' పాని ఒకకాలమును చేయనేరదు. బోదను కలుగజేయదు మరియు 'టీ' రోజును త్రాగుటకు అలవాటు చేసినచో, ఇతర మత్తు నిచ్చు పానములను త్రాగవలయునను కోరికను మరచివేయునట్లు చేయగలదు.

ఇండియా టీనే వుచ్చుకొనుడు

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది IK 68



LTK48

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ జనవరి నెల 15-వ తేదీ

సోమవారము

రెడ్డినాయుడుగారి ధోరణి

తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాల కాంగ్రెసేతర పక్షముల నాయకుల మహాసభ యనుపేరుతో, రాజమహేంద్రవరమున జరిగిన సభా తీర్మానములును, దానికి అధ్యక్షతవహించిన సర్ కె. వి. రెడ్డినాయుడుగారి ప్రసంగమును, ప్రజలకు వింతగొలుపక మానవు. అచటి తీర్మానము లన్నియునుగూడ, రెడ్డినాయుడుగారి ప్రసంగము ననుసరించియే యున్నవి. వీనియందు, కాంగ్రెసును దూషించుట, కాంగ్రెసు ప్రజాప్రాతినిధ్యసంస్థ గాదని ఆక్షేపించుట ప్రధానాంశములు. అందుచే, వారీరాష్ట్రమున, నేమనలు డెమాక్రాటికుపక్షమను పేరుతో నొక క్రొత్త రాజకీయపక్షము నేర్పరుచుట అవసరమని తీర్మానించిరి. అది నిజముగ కాంగ్రెసేతరపక్షములనాయకుల సమావేశ మగుచో ఇట్టి తీర్మానము గావింపబడుట విచిత్రము. ఈ రాష్ట్రమునగలజస్టిసుపక్షమువారును, ముస్లింలీగువారును, మరియొక క్రొత్తపక్షము గావలెనను సూచనతో నేకీభవింపజాలరు. అట్లే కీభవించినచో తమ పక్షములు నిష్ప్రయోజనము లనియు రద్దుపరచుకొనబడదగినవనియు అభిప్రాయమున కవకాశ మొసగినవారగుదురు. కనుక నిది, కాంగ్రెసేతర పక్షముల నాయకులసభయని చెప్పుటకన్న జస్టిసుపక్షమునందు గూడ తమ స్థానమును గోల్పోయిన సర్ కె. వి. రెడ్డినాయుడుగారి మిత్రుల సమావేశమని పేర్కొనిన సమంజసముగ నుండును.

ఇంతకంటెనుగూడ, ఆ సభయందు ప్రకటింపబడిన డెమాక్రాటికు సిద్ధాంతములకును అచట గావింపబడిన తీర్మానములకును గల వైరుధ్యము పాఠకులకు ఆశ్చర్యము గల్గించును. ఆతీర్మానములయందు, శాసనసభ యందలి ప్రజాప్రతినిధుల ఆమోదముతో కాంగ్రెసుమంత్రివర్గమువారు గావించిన విక్రయముల పన్ను, శాసనమును, పొగాకుపన్ను శాసనమును, విద్యుచ్ఛక్తిపన్ను శాసనమును, గవర్నరుగారు తన ప్రత్యేకాధికారముల విని యోగించి రద్దుచేయవలెనని కోరిరి. ఆ పన్నులయొక్క యుక్తాయుక్తముల నిచట చర్చించుట అనవసరము. కాని డెమాక్రాటికు పక్షమని పేరుపెట్టుకొనువారు, ఇట్టి తీర్మానముల గావించుటకంటె వైపరీత్యముండజాలదు. వారి కీపన్నులు ఇష్టములేనిచో శాసనసభను రద్దుచేసి తిరిగి ఎన్నికల జరుగవలెనని కోరవచ్చును. ఆ ఎన్నికలలో తమ కార్యక్రమమును ప్రజలకు స్పష్టముగ దెలిపి, కాంగ్రెసుపక్షమునోడించి తాము అధికసంఖ్యాకులుగ శాసనసభల ప్రవేశించి, ఆ చట్టముల మార్చవచ్చును, లేక రద్దు చేయవచ్చును. ప్రజాప్రాతినిధ్య పరిపాలనా సిద్ధాంతములయం దేమాత్రముగాని గౌరవమున్నవారు అవలంబింపవలసిన పద్ధతి అది. అటులగాక, ప్రజాప్రతినిధి సభగావించిన నిర్ణయములను గవర్నరు తన నిశ్శంకుశాధికారముల నుపయోగించి రద్దుచేయవలెనని కోరుటకంటె ప్రజాప్రాతినిధ్య పరిపాలన కొనర్చుగల ద్రోహ మింకొకటి యుండజాలదు. ఆ సిద్ధాంతముల యందేమాత్రము గౌరవమున్న గవర్నరైనను అటులచేయునని భావించుటగూడ పొరపాటు. అటుల గోరుట డెమాక్రాటికుపక్షమని చెప్పకొనువారికే కళంకము.

కాని రెడ్డినాయుడుగారి ధోరణి ఇంతటితో నాగలేదు. భారతీయులు, తమకు గావలసిన స్వపరిపాలిత రాజ్యాంగమును తామే నిర్ణయించుకొనుటకు గానుగోరుచున్న ప్రజాప్రతినిధి పరిషత్తు నిపుడేర్పరుపరాదనిగూడ వీరు ప్రతిఘటించిరి. ఈ రాష్ట్రమున బ్రాహ్మణ బ్రాహ్మణేతరసమస్య పరిష్కారమగువరకును రాజ్యాంగ నిర్మాణమున నేవిధమగు మార్పుల గావింపరాదనిరి. ముస్లింలీగు నాయకుడగు జిన్నాగారి వైఖరికిది అచ్చుప్రతి. కాని జిన్నాగారికిని, రెడ్డినాయుడుగారికిని ఒక్కభేదము గలదు. జిన్నాగారు ప్రజాప్రాతినిధ్య సిద్ధాంతములు పనికిరావని స్పష్టముగ ప్రకటించి, వానితో తెగతెంపులుచేసుకొని ఇట్టి వైఖరి నవలంబించిరి. రెడ్డినాయుడుగారటులగాదు. డెమాక్రాటికు పక్షమను పేరుపెట్టుకొన గోరుచుండిరి. డెమాక్రాసీ పేరిట ఇట్టి వైఖరి నవలంబింపజూచుట ఎంత హాస్యాస్పదమో రెడ్డినాయుడుగారు గుర్తించినటుల లేదు. కాని రెడ్డినాయుడుగారును ఆ సమావేశమును ఇట్టి విచిత్ర ప్రకృతిని గన్పరుచుటకు గల కారణమునకై దూరము వెదకనక్కరలేదు. అది వారి తీర్మానమునందే అంగీకరింపబడెను. ప్రజాపరిషత్తు నిపుడు ఏర్పరచుచో, నది ఇప్పటి మదరాసు అసెంబ్లీవలెనే కాంగ్రెసుమయమగునట. కాంగ్రెసే దానినంతను ఆక్రమించునట. అనగా, ప్రజలు కాంగ్రెసువారినే యెన్నుకొనెదరనియు, కాంగ్రెసువారియందే ప్రజలకువిశ్వాసముగలదనియు, ఇతర పక్షములయందును, తమవంటి వారియందును ప్రజాబాహుళ్యమునకు విశ్వాసములేదనియు, ఆ తీర్మానము వలన వారే అంగీకరించుచున్నారు. వీరికి గావలసినది ప్రజాభిప్రాయముగాదనుటకింతకంటె మరియొక నిదర్శనమక్కరలేదు. కాంగ్రెసునందత్యధికసంఖ్యాకులు బ్రాహ్మణేతరులే. అయినను కాంగ్రెసువారధికసంఖ్యాకులుగ వచ్చుటకూడ వీరి కిష్టములేదు. దీనినిబట్టిచూడగా, వీరికి నిజముగగావలసినదిప్రజాప్రాతినిధ్యము గాని, బ్రాహ్మణేతర శ్రేయస్సుగాని కాదనియు, తమ నాయకత్వమును, తమ ఆధిపత్యమును ప్రజలకు ఇష్టము లేకపోయిననుగూడ, నెలకొల్పు కొనవలెనను స్వార్థపరత్వమే వీరియుద్దేశ మనియు స్పష్టమగుచున్నది. వానికొరకు బ్రాహ్మణ బ్రాహ్మణేతర సమస్యల సృష్టించి వాని నొక యూతగ నుపయోగించుకొన జూచుటకింకను ఇట్టివారు కొందరు ప్రయత్నించుచుండుట శోచనీయము. కాని, ప్రజలిపుడు బాగుగ మేల్కొనిరి. వారినిక, కల్పితములగు నిట్టిమాయ మాటలచే కులాభిమానముల రెచ్చగొట్టి భ్రమింపజేయగల కాలము పోయినది.

రెడ్డినాయుడుగారివంటి ప్రతిభాశాలి, ఇదివరకు గవర్నరుపదవి నలంకరించినవారు - తమ కాలమును సద్వినియోగించి జాతీయైక్యతను అభివృద్ధిపరచి, దేశమున ప్రజాప్రాతినిధ్య పరిపాలనాసిద్ధాంతముల బలపరచి జాతీయ స్వాతంత్ర్యసాధనకు తోడ్పడుచో ఎంతయు గౌరవప్రదముగ నుండెడిది. అది వారికి సాధ్యముగాని యెడల, సర్ మహమ్మదు ఉస్మాన్‌గారి వలెనైనను తటస్థముగనుండినను ఒక విధముగ గౌరవప్రదముగ నుండెడిది. అటులగాక అనలే రాజకీయము కక్షకలచే దుర్బలమగుచున్న ఈ దేశమున నింకను మఖలోపుట్టి పుబ్బలో నదృశ్యమగు రాజకీయపక్షుల కల్పించి జాతీయ స్వాతంత్ర్య సాధనకు నిరోధములను కల్పించు కార్యములయందు తమ కాలమును ప్రతిభావిశేషములను వినియోగించుచుండు టెంతయు శోచనీయము.

బెల్జియం హాలండులో యుద్ధసంరంభం

ఏ-లా-చా పెల్ వద్ద జర్మను సేనలు కేంద్రీకరింపబడినవి

బెల్జియంలో పటాలము లన్నియు సమావేశపరచబడుచున్నవి

హాలండు మంత్రివర్గసమావేశం

బ్రస్సెల్సు, జనవరి 14:—

బెల్జియం దేశంలో 1919 సం॥ 1920 సం॥ 1921 సం॥లలో సైన్యంలో చేరుటకు అర్హులై శిక్షణ పొందినవారు యావన్మంది వెంటనే పటాలములలో చేరవలయునని బెల్జియం ప్రభుత్వము ఉత్తరువును జారీచేసెను. యంత్రనిపుణులును ప్రవీణులైన పనివాండ్లను కూడా వెంటనే సైన్యములకు అనుబంధదళములుగా చేరవలెనని ఉత్తరువులు జారీచేయబడెను.

ప్యారిస్, జనవరి 14:—

పటాలములలో చేరవలసినవారందరును వెంటనే చేరవలసినదిగా జారీచేయబడిన ఉత్తరువులు నేటి యుదయము బ్రస్సెల్సునగరములోని వీధులలో గోడలకు అంటింపబడెను.

బ్రస్సెల్సు, జనవరి 14:—

గడువు నిర్ధారణ లేకుండా సెలవు గైకొనియుండిన సోల్జరులందరును జరూరుగా వెంటనే దగ్గరదారిమార్గంగా ప్రయాణంచేసి బెల్జియం రాజధానీనగరానికి వచ్చి పటాలములలో చేరవలెను. సోల్జరుదుస్తులలో ఉన్నవారికి రైలు ఛార్జీ లేదు. బెడిలేసులో ఉన్న సోల్జర్లు తాము సైనికహోదాగలవారమని ఋజువుచేయగల కాగితములను చూపించినయెడల అట్టివారు ఉచితంగా రైళ్లలో ప్రయాణం చేయవచ్చును. కుర్రాలు, బండ్లు, మోటారుకార్లు వగైరా సామానులు పొత్తులు సైనికశాఖవారి యుపయోగం నిమిత్తం ప్రభుత్వమువారు కోరినవెంటనే ఎచ్చట డెలివరు చేయమంటే అక్కడ ఆసాములు ఒప్పజెప్పవలెను.

పటాలములలో చేరవలసినవారందరును వెంటనేవచ్చి చేరవలసినదిగా బెల్జియంప్రభుత్వమువారు రేడియోలో పలుమార్లు ప్రకటించుచున్నారు. కాఫీహోటళ్ల ప్రాప్రయిటర్లుకూడా ఆయాసోల్జరులకు యీ ఉత్తరువులనుగూర్చి వెల్లడిచేయవలసినదిగా కోరబడికి. పోలీసుఅధికారులుకూడా తెలియజేయవలెను. సినిమామందిరములలో యీ ప్రభుత్వఉత్తరువులు ప్రకటనచేయబడెను. బెల్జియంమీదకు జర్మనులు దండెత్తివచ్చినయెడల బెల్జియంప్రభుత్వం తమ పటాలములను దేశరక్షణకై సిద్ధపరచుటకు యిదివరకే తీర్మానించుకొనెను. ఆతీర్మానమప్రకారముగా యిప్పుడు బెల్జియంపటాలములు సమావేశపరచబడుచున్నవి

సైన్యములలో చేరినవారందరును ఏమకొనులకు పోవలెనో, సైనిక కార్యాలయము యొక్క ప్రధానస్థానము ఎక్కడ ఉండవలెనో అది కూడా నిర్ణయింపబడెను. మామూలుగా సైనికశాఖామంత్రి చేయుచుండినపని యంతయును ఇకముందు నుండియు సైనిక ప్రధాన కార్యస్థానమునం దుండు సేనాధిపతిచే నిర్వహింపబడును.

బ్రస్సెల్సు నగరములో కాఫీ హోటళ్లు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకును, రాత్రి 9 గంటల నుండియు మూసివేయబడినవి. గత ఆదివారంనాడు బ్రస్సెల్సు నగరంలో మామూలు ప్రకారంగానే జనులు సందడిగా చేరియుండిరి.

బెల్జియం సరిహద్దులలో ముఖ్యంగా ఏలా చాపెలువద్ద జర్మనుసేనలు ఎక్కువగా కేంద్రీకరింపబడుచున్నవి. అందుకు ప్రతిక్రియగా బెల్జియంలో యీ బందోబస్తులన్నియు హడావుడిగా చేయబడుచున్నవి. బెల్జియం ప్రభుత్వాన్ని బెదరించుటకొరకు మాత్రమే జర్మనులు ఆర్భాటములను చేయుచున్నారనియు, బెల్జియం ఏమాత్రం ఎగిరింపగలదో మాద్దామని జర్మను సైన్యం సరిహద్దులలో ఆర్భాటం చేయుచుండవచ్చును.

హాలండు మంత్రివర్గసమావేశం

ఆంస్టర్డం, జనవరి 14:—

హాలండు మంత్రివర్గముయొక్క స్థానములు మీటింగును ప్రధానమంత్రి జాన్‌థీసెడెగ్రుగారు సమావేశపరచుచున్నారు.

గత శనివారంనాడు ఒక జర్మను విమానం బెల్జియంలో దిగెను. ఆ విమానంలోని పైలటు వద్ద కొన్ని రహస్యకాగితములు హాలండు ప్రభుత్వానికి అందజేయబడెను.

ఆకాగితములలోని విషయములనుబట్టి హాలండు మంత్రివర్గం అర్జంటుగా సమావేశము కావలసివచ్చెను. బెల్జియం సరిహద్దులలో హాలండు సరిహద్దులలో జర్మను పటాలములు కేంద్రీకరింపబడుచున్నవి. ఆసరిహద్దులలో జర్మను సేనలు అంతకంతకు ఎక్కువగా నున్నవి. నిన్న మెగెరు అను ఊరివద్ద గత నవంబరుమాసములో జర్మను సేనలు ఎక్కువగా సమకూర్చబడెను. కాని అటుతర్వాత అచటినుండితొలగింపబడెను. కాని, తిరిగి అచట అని ఎక్కువగా చేర్చబడుచున్నవి.

హాలండులోని సోల్జరులకు ఇవ్వబడిన సెలవులన్నియు రద్దుచేయబడినవి. కాని వారందరును వెంటనేవచ్చి పటాలంలో చేరవలెనని యుద్దేశించుటలేదు. కాని, క్రొత్తగా సోల్జరులకెవరికిని సెలవులు యివ్వబడవు. ఎవరికైనా ఏవైనా వ్యవహారములు ముగించుకోవలసినవి ఉండేయెడల అట్టివారికి యివ్వబడిన సెలవు రద్దుచేయచేయబడలేదు మొత్తంమీద హాలండు దేశం సర్వసైనికాయత్తమై యున్నది.

ఇటీవల మంచు ఎక్కువగా కురిసినది. అందువల్ల రహదారులన్నియు గడ్డకట్టినవి కాని, ఆ మంచుగడ్డలు యిప్పుడు క్రమేణ కరగిపోవుచున్నవి. అందువల్ల, పెద్దఫిరంగి మోటార్లతో శత్రుసైన్యములు వెంటనే దండెత్తివచ్చుటకు అనుకూలంగా లేదు.

పారిస్, జనవరి 14:—

హాలండుదేశపు రాజధానియగు ఆంస్టర్డం నగరములోనున్న విదేశీయులు గతరాత్రి పట్టుకోబడిరి. చాలామంది పోలీసుస్టేషనులకు పంపబడిరి. వారి రాపుటికౌణాలు వ్రాసికోబడెను. వారి ఆకారస్వరూపములను గుర్తించుటకు వారి ఆవాసవృత్తి వివరములను విశదీకరించుటకు తగిన లైసెన్సు కాగితాలు వారి వద్ద ఉండవలెను. అట్టివ్యక్తికరణపత్రములులేని విదేశీయులు కొందరు హాలండులో కలరు. అట్టివారు విలీలాండు ప్రదేశంలో ఒక నిర్బంధప్రవాసంలో ఉంచబడుదురు.

ప్యారిస్, జనవరి 14:—

జర్మనుగూఢచారు లిద్దరు హాలండులో అరెస్టు చేయబడిరి. ఒకడు తన మోటారుకొరకు ఒక రేడియో శబ్దప్రచారకయంత్రమును తగిలించుకొని హాలండులోని వాతావరణపరిస్థితులను అనుదినము ఆకేకిమోద్వారా జర్మనీకి ప్రచారము చేయుచున్నాడు. రెండవ గూఢచారి మోటారు టైరులను బాగ్రమాణంగా నేకరించి జర్మనీకి పంపుచు చేయవలెనని ఆలోచించుచున్నాడు. కాని, అతని ప్రయత్నం సాగుటలేదు.

జర్మనుమీద హాలండుపిమానం

హేగ్, జనవరి 14:—

జర్మనిమీద నార్డుహార్నువద్ద ఒక హాలండు దేశపు విమానం ఎగురుచుండెనని జర్మనులు వాదించుచున్నారు. కాని యీ విషయం అసత్యమని హాలండు ప్రభుత్వం ఖండించుచున్నది.

హాలండుమీదుగా జర్మనులు దండెత్తెదరు

లండను, జనవరి 14:—

హాలండుమీదుగా జర్మను సేనలు దండెత్తుటకు నిశ్చయించినవని బర్లిను నగరంలోని తటస్థ రాజ్యాల ప్రతినిధులు చెప్పకొనుచున్నారు. వసంతఋతువు ఆరంభంకాగానే యీ దండయాత్ర సాగింపబడునట. ఇంగ్లండుకు సమీపంగా జర్మనుసేనలను చేర్చుటకు పూనుకొనవలెనని జర్మను సర్వసేనాని యస్ గోరింగుగారు వాదించుచున్నారు. కాని, పశ్చిమ రంగం సంగతి యటుండనిచ్చి రుమేనియా మీదుగ జర్మనులు ముందుగా దండెత్తిపోవలెనని జర్మను విదేశాంగమంత్రియగు రిబ్బెన్‌ట్రాప్‌గారు వాదించుచున్నారు. రుమేనియాలో బ్రిటిష్ అధికారప్రాబల్యం హెచ్చింపబడు చున్నదనియు అందువల్ల రుమేనియామీదుగా జర్మను సేనలు ముందుగా పోవలెననియు వాదించుచున్నారు గోరింగుసేనానిమాటనే ఎక్కువమంది శిరసావహిస్తున్నారు. (మూటరు)

బెంగాలు కాంగ్రెసు వివాదము

శరతుబోసుగారి విమర్శలు

కాంగ్రెసు కార్యవర్గంపై దాడి

కలకత్తా, జనవరి 13:—

పటేలుగారికిని, కిరణశంకరరాయిగారికిని జవాబుగా శరతుబోసుగారు చేసిన ప్రకటనయొక్క పూర్తివివరములు:—

"బెంగాలు రాష్ట్రముతో కాంగ్రెసుకు సంబంధము లేదని ప్రకటించక తప్పని పరిస్థితివంకకే బెంగాలు రాష్ట్ర కాంగ్రెసు సంఘపు చర్యలు దారితీయుచున్నవని పటేల్‌గారు అహ్మదాబాదులో చేసిన ఉపన్యాసములో వెదరించినట్లు పత్రికలలో ప్రకటింపబడినది. ఇది నిజమగుచో, బెంగాలుకువారు చూపుచున్న ఈ బెదురువాకే మాత్రము వెంపు కలిగించుటలేదని చెప్పగలను.

బెంగాలులో కాంగ్రెసు ఎన్నికలను జరిపించుటకు కాంగ్రెసు కార్యసంఘమువారు ఒక కమిటిని నియమించుట ఏ విధంగా చూచినను అపమర్యాదనీయముగా నున్నది గనుక, అట్టికమిటిని రద్దుచేయుట బెంగాలుయొక్క ఆత్మగౌరవమునకును, కాంగ్రెసు ప్రజాస్వామికతత్వమునకును అనుగుణముగా నుండును.

పటేలుగారికి సవాలు

ఈ కోరికను మన్నించుటకు పటేలుగారికి ష్టములేనిచో, బెంగాలుకు వచ్చి తమదృక్పథమే సరియైనదని బహిరంగ సభలలో ప్రచారముచేసి బెంగాలు ప్రజలను నమ్మించవలెనని మనవిచేయుచున్నాను. ప్రజాస్వామిక సంస్థయైన కాంగ్రెసు ప్రజాభిప్రాయమును కనుగొనుటకు వెనుతీయవలసిన అవసరము లేదు.

ఎన్నికల కమిటీని రద్దుచేయవలసినదని కాంగ్రెసధ్యక్షునికి నేనుత్తరం వ్రాసినందుకు ఈకమిటీ సభ్యులలో ఒకరైన కిరణశంకరరాయిగారు తప్పుపట్టుచున్నారు. ఈకమిటీ సృష్టికి వారే ముఖ్యకారకులు కానిచో వారికి ఇంత అభిమాన మెందుకు? కమిటీ చేయుచున్న పనులను విమర్శించినచో కమిటీ సభ్యులైనందున వారికి కోపమురావచ్చునుగాని నేనట్టి విమర్శచేయలేదు ఆకమిటీని నియమించుట న్యాయముకాదని చెప్పి దానిని రద్దుచేయవలెనని మాత్రమే నేను కోరుచున్నాను.

1936 వ సంవత్సరములో బెంగాలు కాంగ్రెసు సంఘ వ్యవహారములనుగురించి కిరణశంకరరాయిగారు చేసినఆరోపణలకు ప్రస్తుతము సమాధానము చెప్పతలచుట లేదు. ఇప్పటి ఎన్నికలకమిటీ రద్దుపరచుటకు తగినకారణములను తెలుపనిచ్చినచో కాంగ్రెసు కార్యసంఘమువారిఎదుట సవిస్తరముగా తెలుపుటకు బెంగాలు కాంగ్రెసుసంఘం నాకు అధికారమిచ్చినది. అట్టిఅవకాశము లభించుచో 1936 నుండియూ, ఇంకను అంతకుముందునుండియు జరిగిన వ్యవహారములను చర్చించి నావాదమును నిలువపెట్టుకొందును.

బ్రిటిషు సామ్రాజ్యతత్వమును ఆక్షేపించుటకన్న కాంగ్రెసుకార్యసంఘమునే ఎక్కువగా నాప్రకటనలలో నిందించుచున్నానని కిరణశంకరరాయిగారు నుడువుచున్నారు. ఆప్రకటనలేవో వారు చెప్పలేదు. అసెంబ్లీనిధినిగురించి కాంగ్రెసు అధ్యక్షునితోను, మహాత్మునితోను, నెహ్రూ అజాద్‌గార్లతోను, బాబ్లిబాయి కంపెనీతోను జరిపిన ఉత్తర ప్రత్యుత్తరములను వారు మనస్సులో పెట్టుకొని ఈమాట అన్నచో వారికి ఒక్క సంగతి తెలుపకోరెదను. నిరాధారమైన నీలివార్తలకు ప్రచారము హెచ్చుటవలన ప్రజలకు నిజముతెలుపుటకు గాను ఆ ఉత్తర ప్రత్యుత్తరములను పత్రికలలో ప్రకటించవలసి వచ్చెను.

మేము బ్రిటిషు సామ్రాజ్యతత్వమును ఖండించుటలేదన్న ఆరోపణకు ఒక్కటే సమాధానం. బ్రిటిషుప్రభుత్వమును చూచి జంకువారిలోగాని, బ్రిటిషు ప్రభుత్వంవారి అడుగులకు మడుగులొత్తువారిలోగాని నేనొకడనుగాని. బ్రిటిషుప్రభుత్వంవారి దేశములో క్రూరపద్ధతులవలంబించు సమయములలోనైనను వాకట్టిభావము కలుగలేదు. బ్రిటను చెప్పకొనుచున్న యుద్ధాశయములను ఇటీవలి ఉపన్యాసంలో నేను ఖండించినంత నిర్విచారముగ, నిర్మొగమాటముగా కిరణశంకరరాయిగారును వారి నాయకులైనా కాంగ్రెసు కార్యసంఘసభ్యులును ఎప్పుడు ఖండింతురా అని యెదురుచూచుచున్నాను. హరిపుర కాంగ్రెసు తీర్మానమును పార్శ్వపరిచి బ్రిటిషు సామ్రాజ్యతత్వముతో పోరు యెన్నడు ప్రారంభించునా అని ఎదురుచూచుచుండగా, కాంగ్రెసు కార్యసంఘం, బెంగాలు కాంగ్రెసు సంఘముయొక్క ప్రజాస్వామిక పద్ధతులమీద దాడిచేసినటులకే పూనుకొన్నది.

బెంగాలు శాసనసభలలోని కాంగ్రెసుపార్టీ అఖిలభారత కాంగ్రెసు సంఘమునకును, కాంగ్రెసు కార్యసంఘమునకును లోబడినదని నాకు కిరణశంకరరాయిగారు చెప్పవలసిన పని లేదు. కాని ఆంధ్రాయమైన భక్తిసమర్థనీయమని నాకు తోచుటలేదు.

ఎన్నికల కమిటీని రద్దుచేయవలసినదని నేను కాంగ్రెసధ్యక్షునికి లేఖ వ్రాయుట అవిధేయతయని కిరణశంకరరాయిగారు భావించుచో బెంగాలు అసెంబ్లీసభ్యతకు రాజీనామాఇచ్చి కాంగ్రెసుతరపున గాకుండా స్వతంత్రమను అభ్యర్థిగా ఎన్నికలకు నిలిచెదను. కాంగ్రెసుకార్యసంఘములో బెంగాలు తరపున సభ్యులను నిద్దరిలో ఒకరిని కాంగ్రెసు తరపున నాకు ప్రత్యర్థిగ నిలుచుట కొప్పించుచో కిరణశంకరరాయిగారికి కృతజ్ఞుడుగనుండెదను. కాంగ్రెసునుండి విడిపోవుట మాకెవ్వరికి ఇష్టములేదు. అందులో ఇతరరాష్ట్రములన్న ఎక్కువగానేవ చేసి, స్వాతంత్ర్యోద్యమ మిజరరాష్ట్రములలో ప్రారంభముకాకముందే ప్రారంభించిన మారాష్ట్రమునకు కాంగ్రెసునుండి విడిపోవుట ఎంతవిచారకరమో చెప్పనక్కరలేదు. ప్రజాస్వామిక సూత్రములనుగూడ వెట్టుటే మా ఆశయము. ఆసూత్రములను విస్మరించి, కొందరి పెద్దలచేతిలో యంత్రప్రాయమై కాంగ్రెసు వర్తించునెడలనే దానిని మేము విడిపోవుట తప్పనిసరియగును." (అ. ప్రె)

రాజకీయ ఖైదీలను కొట్టుట

బనగానపల్లి-కథ

తిండిలేకుండ చేయుట

కర్నూలు, జనవరి 15:—

బనగానపల్లి సంస్థాన ప్రజా సంఘాధ్యక్షుడు, అడ్వకేటు, డి. కే. ఖలీలుగారిట్లు తంతి నంపుచున్నారు:—

బనగానపల్లి రాజకీయఖైదీలు జైలులో కొట్టబడిరి. తిండిలేకుండ జేయబడిరి. ఈ విషయంగురించి తక్షణమే జుడిషలువిచారణ జరగవలసినదని ప్రార్థిస్తున్నాను.

సంస్థానప్రజలమహాసభ కర్నూలులో ఈ నెల 22 వ తేదీన జరుగును. ఒక దిట్టమైన సన్మాన సంఘమున అధ్యక్షతను ఏర్పాటుచేయబడినది. యుద్ధవార్తలవల్ల ప్రజలు ఆందోళన చెందుచున్నారు. నవాబుగారు తక్షణమే తిరిగి రావలసినదని కోరుచున్నారు. యుద్ధవిషయంలో వారు నవాబుగారి విధానాన్ని అనుసరించగలరు.

డా॥ రాజేంద్రప్రసాదు

పాట్నా, జనవరి 15:—

కాంగ్రెసు మహాపభాధ్యక్షుడగు డా॥ రాజేంద్రప్రసాదుగారు జనవరి 23 తేదీన యిచ్చటికి రానున్నారు. జనవరి 24, 25 తేదీన జరుగు బీహారు కాంగ్రెసు కార్యవర్గసభలో ఆయన అధ్యక్షత వహించును. (అ. ప్రె.)

తూ॥ గో॥ కాంగ్రెసేతర సభ

ప్రజాపరిషత్తునుప్రతిఘటించుట

క్రొత్తరాజకీయపక్షనిర్మాణము

రాజమండ్రి, జనవరి 13:—

ఈనెల 11 వ తేదీని రాజమండ్రిలో డాక్టరు సర్ కూర్మా వేంకటరెడ్డినాయుడు, కే. సి. ఐ. ఇ. గారి అధ్యక్షతక్రింద తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసేతరనాయకులసభ జరిగింది. ఆ సభలో యీ దిగువ తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

(1) ఘనవరలు శాసనసభలలో యేర్పడిదేరకూ ఆగకుండా ఆంధ్రదేశమును వెంటనే ఒక ప్రత్యేక రాష్ట్రంగా చేయవలసిందని యీ సభవారు రాజప్రతినిధిని బ్రిటనుదొరతనంవారిని కోరుతున్నారు. ఈ విషయంలో యిదివరకే చాలా ఆలస్యం అయింది. కనుక వెంటనే దీనిని యేర్పరచకపోతే ఆంధ్రులిటుపైని సహించివుండరు. చాల విషమ పరిస్థితు లేర్పడతాయి. ప్రత్యేక రాష్ట్రం వెంటనే యేర్పడవలెనని ఆంధ్రులందరూ గట్టిగా కోరుతున్నారు.

2 (ఎ) మదరాసు జనరలు సేల్సు చట్టం చాలా అన్యాయకరంగా వుంది. దీనివల్ల ప్రజలకు చాలా బాధకలుగుతోంది. ఇదివరకే దీనివల్ల చాలా నష్టమున్నూ ఆర్థికదుస్థితియున్నూ రైతులకూ, వర్తకులకూ, ప్రజలకూ కూడా కలిగాయి. దీనివల్ల ప్రజలకు సరుకులను కొనేశక్తి కూడా చాలా తగ్గిపోయింది. అందువల్ల జీవితానికి ముఖ్యావసరమైనవి కూడా లభించక వీరందరూ చాలా కష్టపడుతున్నారు. కాబట్టి దీనిని రద్దుచేస్తూ గవర్నరు వక చట్టమును చేయవలెను. లేదా చిల్లరవ్యాపారానికి మాత్రమే దీనిని వర్తింపజేయవలెను. అని ఈ సభవారు దొరతనంవారిని కోరుతున్నారు.

2 (బి) 1939 టాక్సేషను ఆఫ్ సేల్సు అండు లైసెన్సింగు చట్టము అనబడే మదరాసు పొగాకుచట్టమువల్ల ధనికులకూ, బీదవారికీ కూడా చాలా బాధ నష్టమూ కలుగుతున్నాయి. దీనిని అమలు జరపడంలో చాలాకష్టాలు కలుగుతున్నాయి. దీనివల్ల ఆంధ్రదేశంలో పొగాకు వ్యాపారానికి చాలానిరోధం కలిగింది. పొగాకు వర్తకులకు చాలానష్టం కల్గుతోంది. ఈచట్టములో తమిళులను వక్రరీతిగాను ఆంధ్రులను మరి వక్రరీతిగాను చూడడంవల్ల ఆంధ్రులకు మనస్తాపం మరింత అధికమయింది. కాబట్టి యీచట్టమును రద్దుచేయవలెను, లేదా పన్నురేటును చాలా తగ్గించవలెను. అని యీసభవారు గవర్నరును కోరుతున్నారు.

2 (సి) ఎలెక్ట్రిసిటీమీదను పెట్రోలుమీదను పన్నువేయడంవలన బీదవారికి చాలాయిబ్బందిన్నీ నష్టమున్ను కలుగుతున్నాయి. కాబట్టి దీనిని కూడా రద్దుచేయవలెనని యీసభవారు గవర్నరును సలహాదారులను కోరుతున్నారు.

(3) ఆంధ్రదేశంలో ప్రత్యేకంగా వక డెమాక్రటికుపార్టీ వుండడం చాలా అనవసరం గనుక ఆంధ్రదేశంలో ప్రతిజిల్లాలోను నేమనలు డెమాక్రాటికు పార్టీ మండలసంఘాలను యేర్పరచవలెను. ప్రతి పట్టణంలోను గ్రామంలోను కూడా శాఖాసంఘాల నేర్పరచవలెనని యీ సభవారు కోరుతున్నారు.

(4) a. బ్రాహ్మణులతో బ్రాహ్మణేతరులకు అనగా ముస్లీములు నిమ్నజాతులు మొదలైన అన్ని అల్పసంఖ్యాక సంఘాలకూ యీ సంఘాల హక్కుల రక్షణము గురించి ముందుగా సమాధానం పరిచితేనేగాని రాజ్యాంగవిధానంలో ఆంధ్రదేశానికి సంబంధించినంతమట్టుకు యే విధమైన మార్పును చెయ్యకూడదని యీ సభవారు రాజప్రతినిధికిన్నీ బ్రిటను దొరతనంవారికిన్నీ తెలియజేస్తున్నారు.

(4) b. ప్రస్తుత స్థితిలో దేశంలో ప్రజాప్రతినిధి సంఘమును యేర్పరచడాని కెంతమాత్రం వీల్లేదు. ఈ స్థితిలో అటువంటి సంఘమును యేర్పరిస్తే, మదరాసు అసెంబ్లీలో లాగే దీనిలోకూడా కాంగ్రెసువారికే మెజారిటీ యేర్పడుతుంది. పైని తెలిపిన ప్రకారం అల్పసంఖ్యాక సంఘాలతో బ్రాహ్మణులు సమాధానపడితేగాని ప్రజాప్రతినిధి సంఘమును యేర్పరచగూడదు.

4 (సి) ఈ రాష్ట్రంలో అల్పసంఖ్యాకసంఘాలకూ యితర తెగలకు రాజ్యాంగవిధానంలో తగిన రక్షణ లుండితీరాలి. ఒకసంఘం మరివక సంఘాన్ని అణచివేయడానికి లేశమైనా అవకాశం వుండకూడదు.

5. ఎజమానులున్నూ కార్మికులున్నూ పరస్పరలాభంకోసం సహకార భావంతో పనిచేస్తూ వుండవలెను. కార్మికులకు యజమానులు అన్ని సౌకర్యాలను కలుగజేయవలెను.

6. ఈ సభవారు యీ యుద్ధంలో బ్రిటను మిత్రమండలివారికి యే మద్దతులూ కోరకుండా సహాయం చేయడానికి సిద్ధంగా వున్నారు. ఈ విషయంలో షరతులను కోరడం నీతి విరుద్ధం. ఈ గొప్పదేశం యొక్క విఖ్యాతి సాంప్రదాయిలకిని అసంగతం.

7 మాడీమద్రాసు కాంగ్రెసు ప్రభుత్వంవారు యీ ప్రెసిడెన్సీలో కొన్ని సెకండరీ పాఠశాలలలో హిందీని నిర్బంధకావీయ విషయాలలో చేర్చారు. ఇది యీ సభవారి కెంతమాత్రం యిష్టంలేదు గనక హిందీని కంపల్సరీ సబ్జక్టుగా తీసేసి ఆప్షనలు సబుజక్టుగా చేయవలెను. దానిని చదవడం మానడం విద్యార్థుల యిష్టంమీదా వారి తలిదండ్రుల యిష్టంమీదా ఆధారపడి వుండవలెను అని యీ సభవారు గవర్నరును కోరుతున్నారు".

అనే యీ యేడు తీర్మానాలు యేగ్రీకంగా ఆమోదింపబడెను అని కార్యదర్శి ఆర్. వేంకటేశ్వరరావుగారు రాజమండ్రినుంచి వ్రాశారు.

హెలిసింకిపై బాంబులు

—(*)—

ఫిన్లాండుకు రవాణా చేయబడిన ఇటలీ యుద్ధసామగ్రి

ఫిన్లండుకు పంప జర్మని అంగీకరించుట

రష్యాపత్రికలలో స్కాండినేవియా రాజ్యముల దూషణ

స్టాకహోం, జనవరి 14 —

కొన్ని దినములక్రితము ఇటలీనుండి ఫిన్లాండుకు రవాణాచేయబడిన యుద్ధసామగ్రిని జర్మని అధికారులు స్వాధీనపరచుకొనియుండిరి. ఇప్పుడు ఆ సామగ్రిని ఫిన్లండుకు పంపు విషయమై తను కెట్టి ఆక్షేపణలేదని జర్మని అధికారులు తెలుపుచున్నారు. సరకుల రవాణాకు ఆటంక మేర్పడుటకు రాజకీయములు కారణము కాదనియు, రవాణా సౌకర్యములు లేనందువల్ల ఈ ఆలస్యము జరిగిన దని జర్మని అధికారులు చెప్పుచున్నారు.

హెలిసింకిపై బాంబులు

హెలిసింకి, జనవరి 14:—

నేటిదినము ఉదయం 9 రష్యావిమానములు హెలిసింకిపై దాడిచేసి బాంబులను వేసినవి. వెయ్యి అడుగుల ఎత్తునుండి బాంబులు వేయబడెను. కార్మికులుండు నగరభాగములపై ఎక్కువగ బాంబులు వేయబడెను. నగరమందున్న గుఱ్ఱాలశాలలన్నియు శత్రువిమానములపై మండుగుండువర్షము కురిపించినవి. రష్యా విమానములను తరుముటకు ఫిన్లండు వైమానికులు పంపబడిరి. ఒక రష్యావిమానము ధ్వంసము చేయబడెను. మిగిలిన విమానములు తరిమివేయబడెను. బాంబులప్రయోగమువల్ల కలిగిన నష్టము అల్పమైనదని తెలియుచున్నది.

హెలిసింకినగరమునకు 15 మైళ్లదూరమున విన్పూ అను గ్రామము గలదు. ఫిన్లండులోని విదేశరాజ్యముల ప్రతినిధులునివాసము లీగ్రామమందున్నవి. ఈ నగరముపై కూడ బాంబులు వేయబడెననియు, అమెరికా ప్రతినిధి యుండు భవనముపై బాంబులుపడి కూలిపోయినదనియు వార్త వచ్చినది. అమెరికాప్రతినిధి కొన్నిదినములక్రిందట గ్రామమును వదలిపోయెను. ఈ బాంబులప్రయోగమువల్ల ఇతర విధమగు నష్టమేమియు కలుగలేదు. నిన్నటిదినము వైమానికదాడులవల్ల 13 మంది మరణించిరనియు 71, మందికిగాయములు తగిలిన వనియు అధికార ప్రకటన గావింపబడినది.

స్కాండినేవియా రాజ్యముల దూషణ

మాస్కో, జనవరి 14:—

రష్యా పత్రికలలో స్కాండినేవియా రాజ్యముల దూషణ అధికమగుచున్నది. ఫిన్లాండుకు సహాయార్థమొసగుటను నార్వే స్వీడనురాజ్యములు మానుకొననిచో, జర్మని రష్యాలతో ఈ రాజ్యములకు గల స్నేహసంబంధములు చెడిపోవునని ప్రవాదపత్రిక ఒక హెచ్చరిక ప్రకటించుచున్నది.

స్వీడను వాలంటీరులు

లండను, జనవరి 14:—

నిన్నటిదినము 3 వేలమంది వాలంటీరులు స్వీడను నుండి ఫిన్లాండుకు ప్రయాణమైరనియు, స్వీడనుదేశము నుండి ఫిన్లాండుకు వాలంటీరులు పోవుచున్నారని బర్లిను పత్రికలు అంగీకరించుచున్నవనియు గోము నుండి రేడియో ద్వారా ఒకవార్త వచ్చినది.

రష్యావిమానము ధ్వంసము చేయబడుట

హెలిసింకి, జనవరి 14:—

నీబార్డుప్రాంత్యమున ఒకరష్యా విమానమునకు ఫిన్లండు విమానమునకు సంఘర్షణము జరిగినదనియు, రష్యావిమానము ధ్వంసముచేయబడినదనియు వార్త వచ్చినది. ఫిన్లండుశిక్షిమానము బ్రిటనునుండి ఫిన్లండుకు పంపబడిన విమానములలో ఒకటియనియు తెలియుచున్నది.

మాస్కో అధికారులప్రకటన

మాస్కో, జనవరి 14: —

ఫిన్లండు సేనలకు ఇటీవల గొప్ప విజయము కలిగినదనియు, రష్యాసైనికశాఖ పునర్నిర్మాణమునకు జర్మనిసైనిక నిపుణులు మాస్కోకు పిలిపింపబడిరని ప్రకటింపబడినవార్తలు నిరాధారమైనవని రష్యాసైనికాధికారులు ఒక ప్రకటన గావించిరి.

స్వీడనుపై విదేశరాజ్యముల విమానములు

స్టాకహోం, జనవరి 14:—

శెలవిదినము స్వీడను రాజ్యభాగములలో హపరాండ రావియా ప్రాంతముల మీదుగ కొన్ని విదేశరాజ్యముల విమానములు పోయినవనియు, మంచువల్ల ఈ విమానములు ఏరాజ్యమునకుచేరినవో గుర్తుపట్టుటకు వీలులేక పోయినదనియు స్వీడెను విదేశాంగ శాఖ మరొక ప్రకటన గావించుచున్నారు. లావియా సరస్సుపై కొన్ని బాంబులు వేయబడెననియు, మంచుగడ్డపై ఈ బాంబులు ప్రేలినవనియు, ఈవిషయమై అధికారులు తగు విచారణచేయుచున్నారనియు ప్రకటింపబడినది.

నౌకా విఘాతములు

—(*)—

జర్మను విమానముల బాంబులు

మందుగనులవల్ల ఒక స్టీమరు మునుగుట

ఫ్రెంచిమంత్రి సముద్రయుద్ధకథ తెలుపుట

(రూటరు)

లండను, జనవరి 12:—

గ్రిమ్సులీవారి ట్రాలరు "క్రాక్టనులు" పై బాంబులువేసి, మరఫిరంగులుకాల్పుటవల్ల అది ఉత్తరసముద్రంలో గురువారం ఉదయం మునిగిపోయినది. అతిర్వాగ 24 ఘంటలనేపు ఒకచిన్న పడవలో సముద్రములో తేలుతూ, తొమ్మిదినుండి నావికులు ఇవాళ మధ్యాహ్నం తూర్పు కోస్తాకేవు చేరారు.

"బాహియాబ్లాంకా" మునుగుట

లేకుజావికు, జనవరి 12:—

నావికులను రక్షించిన ట్రాలరులోనికి దాని కెప్టాను ఎక్కిన తక్షణమే, "బాహియాబ్లాంకా" దీపాలు ఆరిపోయినవి. అదిమునిగినట్లు ఆప్రాంతంలో వెదికిన విసులాండు గిస్పీపడవగూడ గృహరచినది.

"కీన్సు మునుగుట"

లండన్, జనవరి 12:—

నిన్న ఉత్తరసముద్రములో జర్మను విమానములచే బాంబుచేయబడి మునుచబడిన బ్రిటిషు స్టీమరు "కీన్సు" (1700టన్నులు)లోని 17 మంది నావికులు ఇవాళ సేలచేరారు. స్టీమరుపై రెండుమారులు దాడితీసి, ఒకవిమానం అయిదు బెబ్బలు ప్రత్యక్షంగాతీసినా, వైర్లెసు ఆపరేటరుకు మాత్రం గాయమయినది.

"గ్రాంటా"మందుగనికి తగిలి మునిగిపోవుట

తూర్పుకోస్తాకు దూరంగా మందుగని తగిలి బ్రిటిషు స్టీమరు "గ్రాంటా" (2719 టన్నులు) మునిగిపోయినవని వార్తవచ్చినది. నావికులను మరొక స్టీమరు తీసుకొన్నది.

బెల్జియం కోస్తాలో యుద్ధంలేదు

బెల్జియం కోస్తాకుదూరంగా జర్మను యుద్ధనౌకలతో "అకిలీసు" పోరాడుతున్నదన్నవార్త ఆసత్యమని అడ్మిరాల్టీవారు తెలుపుచున్నారు. ఆ ప్రాంతంలో జర్మను యుద్ధనావ ఉన్నీసంగతే తెలియదన్నారు.

"పిట్సైన్సు" ను బాంబు చేయుట

ఇవాళ యార్కుషైరుకోస్తాకు దూరంగా, "పిట్సైన్సు" (932 టన్నులు) అనే బ్రిటిషు స్టీమరుపై నజర్మను విమానములు బాంబులనువేసి, మరఫిరంగులు కాల్చినవి. నావికులు పడవలలో దిగిపోయారు. అందరు రక్షింపబడిరి. స్టీమరును లాగి తీసికొని వెళ్లినారు. ఒక ఘంటకాలం బాంబులశబ్దం కొండమీదినుండి వినబడవచ్చినది.

"జెవింగ్టనుకోర్టు" నావికుల అదృష్టము

బ్రిటిషు స్టీమరు "జెవింగ్టనుకోర్టు" యొక్క నావికులు ఇప్పుడే కేవుచేరారు. కొన్నాళ్లక్రిందట జర్మను విమానందాడినుండి ఆశ్చర్యకరంగా తప్పించుకొన్నందుకు వారు సంతోషపడుతున్నారు. ఆ విమానం మాటిమాటికి క్రిందికి దిగి, గుండ్లు ప్రేల్చినది. స్టీమరు పైకెలైట్లు బద్దలయినవి. డైనామో ఆగిపోయినది. కాని దెబ్బ నావికుల కెవరికీ తగులలేదు. తర్వాత ఆ విమానం బాంబులు వేయ ప్రారంభించినది. స్టీమరు వంకరవంకరగా నడచి వాటిని తప్పించుకొన్నది. రెండు బాంబులు స్టీమరుకు ఆరడుగుల దూరంలో సముద్రములో పడినవి. ఆ ప్రేలుడువల్ల స్టీమరును నీటిలోనుండి ఎత్తివేసినట్లయినది. బాయిలర్ల నేస్ఫీవాల్వులు తొలగిపోయినవి. తాకుడువల్ల బొగ్గుపొడి తీవ్రంగా రేగినది. స్టీమర్లకు పొగక్రమ్మినది చూడగా విమానంఅదృశ్యమైనది. గందరగోళమునుండి నావికులు రక్కాడినిచూడగా, స్టీమరుకు గొప్పనష్టం ఏమీకలుగలేదని తేలినది. ఆతర్వాత ప్రయాణం సాగించినారు.

జర్మను విమానప్రయత్నము భగ్నమగుట

లండను, జనవరి 13:—

జర్మను విమానము ఉత్తర సముద్రంలో ప్రయాణంచేసే నావలపై దెబ్బతీసే కథలలో, ఇప్పుడొక తేలికపడవను బాంబుచేసే ప్రయత్నము, బ్రిటిషు పోరాటవిమానములు రావడంవల్ల, భగ్నమయినది చేరియున్నది. ఆబర్డీనుట్రాలరు "ది ఫానియా"యొక్క నాయకుడు తేవుకు చేరినతర్వాత చెప్పినకథ ఏమనగా, పొగమంచు క్రమ్మియుండగా అకస్మాత్తుగా జర్మను విమానంవచ్చి 50 అడుగుల ఎత్తునుండి మరఫిరంగులు ప్రేల్చి, బాంబులువేయ ప్రారంభించెను. ఎవరికి దెబ్బతగలలేదు. బాంబులన్నీ గురితప్పినవి. కాని, నీళ్లు రేగి ఇంజనుగదిని పగం ముంచినవి. పైపులు, చుక్కాణి పగిలిపోయినవి.

జర్మను విమానమును కూల్చుట

దక్షిణ షీల్డ్సుపైన గురువారంనాడు ఎగిరిన ఒక జర్మను విమానమును ఉత్తర సముద్రములో బ్రిటిషు పోరాటవిమానములు కూల్చగా తాము చూచితిమని ఒక ఆస్నేయతేవును చేరిన లండను స్టీమరుసిబ్బందిచెప్పారు. జర్మను విమానము వేరుగా క్రిందికి సముద్రంలోనికి దిగి తిరిగి లేవలేదు.

మరొకట్రాలరును కొట్టు ప్రయత్నము

లండను, జనవరి 14:—

"ఎరికు స్ట్రాండు" ఇవాళ స్కాట్లండులో ఒకతేవు చేరినది. దాని విలాద జర్మను విమానం దాడితీసిన కథను నాయకుడు తెలిపెను. ఆవిమానము సుమారు 25 బాంబులు వేసినదట కాని ఒకటి తగలలేదు. పదకొండు మార్లు తాకినది. మరఫిరంగు అతితీవ్రంగా కాల్చినది. నావికులు ఒకపడవనుదించినా ట్రాలరుపైన నుండుటకు నిశ్చయించారు. తర్వాత నిండుపేగంగా వంకరటంకరగా ట్రాలరునువడిపారు. జర్మను విమానం వెంటబడి బాంబులు వేయసాగినది, కాని మరఫిరంగుల ప్రేల్పువల్ల కొద్దిగా మాత్రమే దెబ్బతగిలినది. సిబ్బందికెవరికి కాగాయము కలుగలేదు.

జర్మను వైమానికుడు రక్షింపబడుట

నిన్నకూలిన హెంకేలు విమానములో బ్రదికిన జర్మను యువక వైమానికోద్యోగి మూడు ఘంటలసేపు నీటిమీద తేలియుండగా ఆర్. ఏ యఫ్. లాంచి అతనిని ఎత్తుకొన్నది 20 మైళ్లదూరముననున్న బ్రిటిషు కోస్తాకు ఈదవలెనని అతడు ప్రయత్నించుచుండెను, లాంచిలోనికి అతనిని తాళ్లు, పగ్గాలుపట్టి ఎత్తవలసి వచ్చింది. బ్రిటిషు సాజెంటు ఒకడు నీళ్లలోనికిదిగి తాళ్లుకట్టాడు. తనతోడివా డొకడు గాయపడి నీళ్లలోనుండెనని ఆజర్మను యువకుడుచెప్పగా వెదకిరిగాని వృథాయయ్యెను.

రష్యనుస్టీమరును వెదకుట

హాంకాంగు, జనవరి 13:—

రష్యనుస్టీమరు "సెలంగాను"ను రాయలంకేవీ ఆపి, నిషిద్ధవస్తువులకుగాను దానిని సోదాచేసే నిమిత్తం కేవుపు తెచ్చారు.

ఇలా ఆపడం మామూలుచర్య అనిన్నీ, ఈ స్టీమరును బహుమతిగా ఎంచరనిన్నీ తెలుపబడినది.

ఫ్రెంచి మంత్రికథ

ప్యారిసు, జనవరి 13:—

యుద్ధంజరుగుచున్న 4 సెలలలో మిత్రమండలివారు సముద్రంలో సాధించిన పంగతులను పత్రికలకువ్రాస్తూ, ఫ్రెంచి సముద్రమంత్రి యం. కాంపించిగారు ఒక ప్రకటనచేశారు. మిత్రమండలివారి వాణిజ్యము నిరాఘాటంగా సాగునట్లును, జర్మను సముద్రాంతర వ్యాపారము పేరుపోకుండునట్లును, 400 జర్మనునావలు తటస్థదేవులలోదాసుకొనునట్లును మిత్రమండలివారు చేసారు ఫ్రెంచి నౌకాదళముమాత్రమే పదియూబోట్లను ముంచివేసినది. 289 స్టీమర్లను సోదాచేసినది. జర్మని ఉద్దేశింపబడిన 622 వేల టన్నుల సరుకును ఆపివేసినది. "ఒక్క బాల్టికులో తప్ప తక్కిన మన సముద్ర మార్గాలను మామూలురీతిగనే వాడుకొనునట్లుగా ఫ్రెంచి, మిత్రమండలి నౌకాదళములు చేసినది. బలపరాజ్యములనుండి ఒక్కప్రాణమైనా నష్టంలేకుండా ఒకపైన్యం యావత్తూ వచ్చిచేరినది. ఫ్రెంచి తేలికపైన్యములు రక్షణక్రింద 1300 మిత్రమండలి నావలు, 200 కాన్వాయీలు సముద్రాలను దాటినవి. మిత్రమండలివా రందరు కలసి ముప్పది యూబోట్లను సముద్రగర్భమునకు పంపివేసినవి.

ఫ్రెంచి నష్టములన్నో, ఫ్రెంచి యుద్ధనావలలో నొకదానికిన్నీ ఏపాటి నష్టములుగలేదు. ఫ్రెంచి వ్యాపారనౌకలలో 11 నష్టమైనవి. అందులో 7 జలాంతర్గాములచే ముంపబడినవి. సెప్టెంబరులో ఫ్రాన్సుకున్న వ్యాపారనౌకలలో ఇది నూటికి 2 వంతు 126 యుద్ధనావలను ఫ్రెంచివారు వేగంగా నిర్మిస్తున్నారని తెలుపుతూ కాంపించిగారు తమ ప్రకటన ముగించారు.

నార్వేస్టీమరు మునిగెను

ఆస్లో, జనవరి 14:—

ఫ్రెష్విల్లిఅను 1150 టన్నుల నార్వేదేశపు స్టీమరు ఉత్తర సముద్రములో మందుగనికి తగిలి మునిగెను. 5గురు నావికులు రక్షింపబడిరి, 11మంది మరణించిరి. (రూటరు)

జపాను మంత్రివర్గపు రాజీనామా

అడ్మిరలు యోనాయిగారు మంత్రివర్గ మేర్పరచెదరు

టోకియో, జనవరి 14:—

జపాను ప్రధానమంత్రి నేటిదినము చక్రవర్తిని సందర్శించి జపానుమంత్రివర్గపు రాజీనామాను అందచేసిరి. జపాను వార్ కౌన్సిలు సభ్యులగుగనున్న అడ్మిరలు మిటుమాసయోనాయగారిని నూతన మంత్రివర్గ మేర్పరుప చక్రవర్తిగారు ఉత్తరు వొసగిరి.

జపాను స్టీమరు మునిగిపోవుట

షాంగహే, జనవరి 14:—

యాంగుటుజినదిలో హంకోకు 25 మైళ్ల దూరమున సుమేమారు అను జపానుస్టీమరు మునిగిపోయినదని ఒకవార్త వచ్చినది. కొంతకాలము క్రిందట చైనా వారుంచిన మందుగని తగులుటవల్ల ఈప్రమాదము జరిగినట్లు ఊహింపబడుచున్నది.

సోవియటుకు ప్రతికూల విధానము

నార్వే స్వీడను రాజ్యముల వైఖరి

రష్యా ఆక్షేపణలు—ఆరోపణలు

మాస్కో, జనవరి 15:—

నార్వే స్వీడను రాజ్యములు అనుసరించుచున్న సోవియటు ప్రతికూల విధానమును ఖండించుచు రష్యా ప్రభుత్వీయులు ఈ రెండు రాజ్యముల ప్రభుత్వీయులకు సందేశములు పంపినవని టాస్ ఏజెన్సి వార్తవల్ల తెలియుచున్నది. రెండు దేశములలోను ముఖ్యమైన పత్రికలు కొంతమంది ప్రముఖులు, ప్రభుత్వాధికారుల మద్దతుతో రష్యా చర్యలను ఖండించుచు తీవ్రముగ ప్రచారము సలుపుచున్నారు. స్వీడను నార్వే రాజ్యములందలి రష్యా రాయబారులు ఈ విషయమై ఆయా ప్రభుత్వములకు ఆక్షేపణ తెలిపిరి. ప్రభుత్వ ఆదరణను ప్రకటింపబడు స్వీడను పత్రికలు రష్యా దూషణను తీవ్రముగ సాగించుచున్నవనియు, స్వీడను రష్యాలకు యుద్ధము జరుగుచున్నపుడు, యుద్ధమునకు ఉభయులు సిద్ధపడుచున్నపుడు మాత్రమే ఇట్టిదూషణ ప్రచారము సరియగునని రష్యా మంత్రి స్వీడను ప్రభుత్వమునకు ఆక్షేపణ తెలిపిరి. ఈ ఆక్షేపణలకు స్వీడను నార్వే ప్రభుత్వములు పంపిన ప్రత్యుత్తరములు ఎంతమాత్రము తృప్తికరముగ లేవని రష్యా అధికారులు అభిప్రాయపడుచున్నారు. ఫిన్లండు రష్యా సంఘర్షణమున స్కాండినేవియా రాజ్యములు పోల్గొనునట్లు ఇకర రాజ్యములు కలుగజేయుచున్న ఒత్తిడిని నార్వేస్వీడను రాజ్యములు ప్రతిఘటింపజాలనిస్థితి యందున్నవని రష్యా అధికారులు అభిప్రాయపడుచున్నారు.

టర్కీ భూకంపము

39 వేలు మరణించిరి

అంకార ప్రాంత్యమున తోడేళ్లు

అంకార, జనవరి 14:—

అంటోలియా భూకంపమువల్ల 39 వేలమంది మరణించిరని యు 20 వేలమంది గాయములు తగిలినవనియు 50 వేల భవనములు కూలిపోయినవనియు ప్రభుత్వమువారు ప్రకటించిన లెక్కలవల్ల తెలియుచున్నది ఒక్కటోకటు జిల్లాలో 20 లక్షల పశువులు మరణించినవి. ఇతరజిల్లాలకుకూడ ఇంతనష్టము కలిగినదని ఊహింపబడుచున్నది అంకార ప్రాంత్యమున చలి అత్యధికముగ నున్నదనియు కొండలయందలి తోడేళ్లు ఆహారమునకై నగర పరిసరములయందు తిరుగుచున్నవని ఒకవార్త వచ్చినది.

భారతీయుల సానుభూతి

అంబాల, జనవరి 14:—

అంబాల మునిసిపలుసంఘమువారు టర్కీ భూకంప బాధితుల సహాయార్థము 150 రూపాయలు విరాళముపంప తీర్మానించిరి.

పిషావరు, జనవరి 14:—

మహమందు జాతినాయకుడు కడచినశుక్రవారము ప్రార్థనల సమయమున జాతివారందరు టర్కీ బాధితులకు విరివిగ సహాయపడవలయన్న ఉద్బోధించిరి.

బ్రిటనునుండి ఆహారపదార్థములు

ఇస్తాంబులు, జనవరి 14:—

భూకంప బాధితుల సహాయార్థమై బ్రిటనుపంపిన 650 టన్నుల ఆహార పదార్థములు మందులతో నిండిన రెండు బ్రిటను యుద్ధనావలు నేడు అలెగ్జాండ్రెట రేవుచేరినవి.

ఫిన్లాండుకు అమెరికా ఋణము

అమెరికా సెనేటు రిపబ్లికను సభ్యుల ఆక్షేపణ

వాషింగటను, జనవరి 14:—

6 కోట్ల డాలర్లు ఫిన్లండుకు అప్పుగ ఇవ్వవలయునని అమెరికా ప్రభుత్వమువారు గావించిన సూచనను ప్రతిఘటింప రిపబ్లికను పక్షపు సభ్యులుద్దేశించుచున్నారు. ఈవిషయమై ప్రభుత్వమువారు స్పష్టమగు ఉద్దేశములను వివరింపవలయునని వీరు కోరుచున్నారు. విదేశాంగశాఖ స్థాయిసంఘ సభ్యులను రిపబ్లికనుపక్షపు నాయకులలో నొకరును అగు సెనెటరు కొనలిగారు ఈ విషయమై ఈక్రింది ప్రకటన గావించిరి:— మాకు కూడ ఫిన్లండుపట్ల సంపూర్ణ మగు సానుభూతికలదు. కాని యుద్ధము చేయుచున్న రాజ్యములకు ధనసహాయ మొసగుటకు ప్రభుత్వమువారికి హక్కులేదని మాపక్షమువారిఅభిప్రాయమైయున్నది.

స్వాతంత్ర్య దిన ప్రమాణం

బీహారు సోషలిస్టుపార్టీ తీర్మానం

పాట్నా, జనవరి 13:—

ఈవాళ సాయంకాలం పాట్నాలో రాహులు సంకీర్తనయ్యంగారి, అధ్యక్షతక్రింద బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు సోషలిస్టుపార్టీసభ జరిగింది. మరునాటిప్రార్థనమళ్లీ సభజరిగింది. సోషలిస్టులు కాంగ్రెసువారు జరిపే స్వాతంత్ర్య సభలలోనే పాల్గొంటారుగాని ప్రమాణంలో కొత్తమరతులను చెప్పరు. (ఆ. ప్రె.)

పశ్చిమరంగం

రీజ్‌వద్ద జర్మను సేనలు యుద్ధసన్నద్ధమగుట

బ్రిటిషుసోల్జరుల కెవ్వరికి సెలవుఇవ్వబడదు

ప్యారిస్, జనవరి 14:—

13-1-40 తేదిని జర్మను విమానమొకటి ఫ్రెంచి సైనికమకాసులవద్ద పడగొట్టబడెను.

జర్మనుప్రకటన

బర్లిను, జనవరి 14:—

జర్మనుప్రభుత్వమిట్లు ప్రకటించెను:—

జర్మను విమానములు వేసుచూచుటకై నిన్న ఫ్రాన్సుమీదకు ఉత్తర సముద్రప్రాంతానికి వెళ్లెను. ఒక జర్మను విమానం ఏమైనదో తెలియుట లేదు. హాలండుదేశ విమానమొకటి జర్మనీ సరిహద్దులలో నార్టు వారమవద్ద ఎగిరెను. హార్టుమీది జర్మనీలో ఎగిరెను.

ఫిరంగులు విమానాలు

ఎక్కువ చురుకుగా పనిచేయుట

ప్యారిస్, జనవరి 14:—

పశ్చిమరంగంలో వోస్గేసుపడమరగాను తూర్పుగాను బిచికి ఉత్తరముగాను ఫిరంగులు ఎక్కువగా కాల్పబడెను. ఉభయపక్షముల విమానాలు నిన్న ఎక్కువగా తిరిగినవి. జర్మను విమానాలు ఫ్రాన్సు ఉత్తర ప్రాంతంలోను తూర్పు భాగంలోను వేసుచూచుటకై తిరిగెను.

బ్రిటిష్ విమానములు మాత్రమేగాక ఫ్రెంచి విమానములు కూడ జర్మనీ దక్షిణభాగములకు వెళ్ళి వేసుజూచి అనేక ఫొటోలను తీసెను.

బెల్జియంలోని లీజ్ నగర ప్రాంతమున సైన్యములు యుద్ధానికిసిద్ధమగుచున్నవి. ఆప్రాంతంలో జర్మను విమానములు చాలా క్రిందుగా ఎగురుచున్నవి.

క్రొత్త బ్రిటిషువైమానిక సేనాని

లండను, జనవరి 14:—

పశ్చిమ రంగంలోని బ్రిటిషు విమానదళముల కన్నింటికిని సర్వసేనానిగా నియమింపబడిన బ్రాటుగారు ఫ్రాన్సులోని యుద్ధరంగంలో ఒకచోట తమకొముకుచేరి తమయధికార పదవిని స్వీకరించి పనిచూచుకొను చున్నారు. ఫ్రెంచివిమానాలతో బ్రిటిషువిమానాలు కలిసిమెలసి పోరాడునని తెలియజేయు ఒక ఉత్తరువు మీద వారు మొదటి సంతకమును ఆహోదాలో చేసిరి.

బ్రిటిషు సోల్జరులకు సెలవులు యివ్వబడవు

లండను, జనవరి 15:—

బ్రిటిషు పటాలములలోని కొందరు సోల్జరులకు ఇదివరకు సెలవులు యివ్వబడెను. అట్టివారు వెంటనే తిరిగి రావలసినదిగా కోరబడరు. కాని క్రొత్తగా ఎవరికిని తిరిగి సెలవులు యివ్వబడవు.

హాలండు సరిహద్దులవద్దను, బెల్జియం సరిహద్దులవద్దను జర్మను పటాలములు ఎక్కువగా కేంద్రీకరింప బడుటవల్ల బ్రిటిషు సైన్యములలో సోల్జరుల కెవరికి సెలవులు యివ్వబడుటలేదని ఊహించుచున్నారు.

విమానములపై ప్రయోగించే క్రొత్త ఫిరంగిగుండ్లు

వాషింగటను, జనవరి 14.—

విమానాలమీద సరిపెట్టి క్రిందనుండి కాల్చుటకు క్రొత్త రకపు ఫిరంగిగుండ్లు అమెరికాలో తయారుచేయబడినవి అని ఫ్రాన్సుకు దిసుమతియైనవి. ఆ ఫిరంగిగుండ్లు పైకెత్తిన పిమ్మట దానిలో నుండి పెద్ద ఉట్టివలె ఒక ఆకాశగొడుగు తయారై వికసించును దాని చేరులు ఉక్కు బద్దలతో చేయబడినవి. అవి వందలకొలది అడుగుల పొడుగు గలవి. ఆ ఉక్కుచేరులుగల వలలో శత్రువిమానాలు తగుల్కొని విమానముయొక్క ముందు భాగంలో ఎలెక్ట్రిసిటి విసనకర్రవలె తిరిగే చక్రము చెడిపోయి ఆగిపోవును.

ఆంధ్రోనీయాడెనుగారు కోస్తాపహారాతిరుగుట

లండను, జనవరి 14:—

ఇంగ్లాండు కోస్తాపహారా తిరిగే పెద్ద పైజలవిమానములలో బ్రిటిషు మంత్రి యగు ఆంధ్రోనీయాడెనుగారు స్టాఫ్లీబ్రూకుగారును నేడు కోస్తావెంటతిరిగిరి. ఆవిమానములను ఆస్ట్రేలియా నుండి వచ్చిన వైమానికులు నడిపించిరి.

(రూటర్)

యుద్ధమునకు ఉత్తర రొడేసియా విరాళం

లూసీకా, జనవరి 13:—

ఉత్తర రొడేసియాప్రభుత్వంవారు చాలమంది యువకులను విమానముల నడపుటయందు తరిపీయతుపొందివచ్చుటకుగాను తూర్పుఆఫ్రికాకుపంపనిశ్చయించిరి. గవర్నరుగారు నేడు శాసనసభాసమావేశమును ప్రారంభించుచు, బ్రిటిషుప్రభుత్వంవారు యుద్ధకార్యములకొరకు 62000 పౌనులవిరాళమును మాత్రమే కోరినను రొడేసియా ప్రజల తరపున తాను 200 వేల పౌనుల విరాళము నొసగితిననియు ప్రకటించెను. 60 వేల పౌనుల ఆదాయమును సమకూర్చుటకుగాను క్రొత్త పన్నులు విధింపబడునని తెలియజేసెను.

ఐరోపాయుద్ధరంగమునకు పంపబడుటకుగాను వలంటీయరుదళము నేర్పరుచుటకు ప్రయత్నములుకూడ గావింపబడుచున్నవి. (రూటరు)

సరిహద్దు దౌర్జన్యములు

మేజరుడగ్లస్ గారి విడుదల

ముడుపు చెల్లించకుండ

మిత్రులగు సరిహద్దుజాతుల కృషిఫలితము

క్రొత్తఢిల్లీ, జనవరి 15 —

నవంబరు 24 వ తేదీ ఫిటనీస్ మహాసూన్ అను సరిహద్దుజాతులకు సంబంధించిన 40 మంది పదీరుస్థానం జిల్లాలో పాతాలజీ ఆక్టెంటు డైరెక్టరుగా పనిచేయుచున్న మేజరు అమరనాథ డగ్లస్‌గారిని అపహరించుకొని పోయిరి కారు డ్రైవరునుచంపిరి.

మహాసూదు జాతిలో ఇండియాప్రభుత్వంవారికి మిత్రులైన కొందరిమూలముగా డగ్లస్‌గారు విడుదలైనట్లు వార్తవచ్చినది. ఇండియాప్రభుత్వంవారు విడుదలకుగాను ఆజాతివారికి డబ్బేమియు చెల్లించలేదు. డబ్బు చెల్లించము అని మొదటనే చెప్పిరి. అంత అవసరమనుచో తామేసొంతంగా డబ్బు చెల్లించిడగ్లస్ గారిని విడుదలచేయించెదమని మిత్రులగు మహాసూదులు చెప్పియుండిరి డగ్లస్ గారిని అపహరించినవారి చేతనే అపహరింపబడిన ఇద్దరు హిందువులు గూడ విడుదలయైనారు.

నిన్నరాత్రి 12-30 గంటలకు ఘోరిపాలా అను గ్రామములో జొరబడి సరిహద్దుజాతులవారు కొందరు ఒకస్త్రీని ఇద్దరు బాలికలను ఎత్తుకొనిపోయిరి. గ్రామస్థులు వారిని వెంటాడుచున్నారు.

లారీకడ్డముగా చెట్లు నరికిపడవేసి లారీ ఆగగానే లారీలో ఉన్న ఎకైనజ ఇన్‌స్పెక్టరు మహమ్మద్ అస్లాముగారిని మరి ఏడుగురిని సరిహద్దుజాతులవారు చెరపట్టుకొనిపోయినట్లు తెలియచున్నది. ఇట్లు జరిగినది కోహాట్ తాల్ రోడుమీద.

పెషావరు, జనవరి 15:—

డగ్లస్ గారు త్వరలో డేరా ఇస్మయిల్ ఖానుకు పోగలరు.

డగ్లస్ గారిని చెరపెట్టినప్పటినుండి సరిహద్దు రాష్ట్రప్రభుత్వము నిష్కర్షగా చర్యతీసుకొని అపహరింపబడిన హిందువులనేరులను విడుదల చేయించెను. (ఆ. ప్రె)

వార్ధాలో కాంగ్రెసు నాయకులు

గాంధీగారు సంపదింప నుండుట

వార్ధా, జనవరి 15:—

సర్దారు వల్లభాయిపటేలు, బులాభాయిదేశాయి, సుబ్బారిలాలునందా గార్లు ఇవాళ ఇక్కడికి చేరారు.

వారును డా॥ రాజేంద్రప్రసాదు, సి. రాజగోపాలాచారి గార్లును కలసి, ఇవాళ మధ్యాహ్నం గాంధీమహాత్ముని తో సంప్రదించెదరు. జనవరి 21 న వార్ధాలో జరగబోవు సి. పి. అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సమావేశమునకు సర్దారు పటేలుగారు వెళ్లెదరనిన్నీ, ఆ సమావేశంలో కాంగ్రెసు శాసనసభ్యుల భవిష్యత్కార్యక్రమము నిర్ణయింపబడునని తెలియుచున్నది. ఈ సభ నవభారతవిద్యాలయములో జరుగును.

కెనడాయుద్ధ ఋణము

అటవా, జనవరి 14:—

కెనడా ప్రభుత్వంవారు 2000 లక్షల డాలర్లు యుద్ధఋణమును రేపు ప్రకటింపనున్నారు. దీనికి వడ్డీరేటు నూటికి నాలుకి 8¼ చొ॥న. అమ్మకం వెల నూటికి నూరు.

నార్వే స్వీడెనులను రష్యా బెదరించుట

రష్యా చేసిన ఆరోపణలు అసత్యములు

లండను, జనవరి 15.—

స్వీడెనునుండి వేలకొలదిగా, సైనికులు ఫిన్లండుసహాయార్థమై ఫిన్లండుకు పంపబడుచున్నారనియు, ఆయుధసామగ్రికూడా పంపబడెననియు స్వీడెనునుండి లిండెలు సేనానికూడా ఫిన్లండుకు పోయెననియు, ఇతరదేశాల సైనికులు కూడా స్వీడెనుగుండా ఫిన్లండుకు పోవుటకు స్వీడెను అనుమతించుచున్నదనియు, ఈవిధముగా స్వీడెను తటస్థరాజ్యముగా నుండుటకు మారుగా యుద్ధంలో పాల్గొనునున్నదనియు, నార్వేకూడా తటస్థముగా నుండనే ఒకప్రత్యేక పటాలమును నార్వేనుండియు ఫిన్లండుకు పంపెననియు, నార్వే స్వీడెనులు యీరీతిగా ప్రవర్తించే యెడల చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడగలవనియు రష్యాప్రభుత్వము నార్వే స్వీడెను ప్రభుత్వాలకు తెలియజేసెను.

స్వీడెనునుండికొందరుయువకులుతమంతతాము ఐచ్ఛికభటులుగా ఫిన్‌లాండుకు పోయిరేగాని స్వీడెనుప్రభుత్వ పటాలము లేమియు పంపబడలేదని స్వీడెనుప్రభుత్వము 6-1-40 తేదీని రష్యాకు జవాబు నొసంగెను. 11-1-40 తేదీని నార్వేకూడా యిట్టిప్రత్యుత్తరమునే రష్యాప్రభుత్వమున కొసంగెను. (రూటరు)

కపూర్థాలా రాజ్యాంగ ప్రణాళిక

అధికారసభ్యుల సహకారవాగ్దానము

కపూర్థాలా, జనవరి 13:—

కపూర్థాలా రాజ్యాంగ ప్రణాళిక కమిటీకి మేవలోమహారాజుచే నియమింపబడిన నలుగురు అధికారసభ్యులు కమిటీ సమావేశములు తిరిగి గించవలసిన దనిన్నీ, తాము సంపూర్ణసహకారము చేసెదమనిన్నీ కమిటీఅధ్యక్షునికి వ్రాసినారు. (అ. ప్రె.)

ముస్లింలీగు సమావేశాధ్యక్షత

బీహారు జిన్నాగారిని నియమించుట

(అ. ప్రె.)

పాట్నా, జనవరి 14:—

లాహోరులో జరుగనున్న అఖిల భారత ముస్లింలీగు వార్షిక సమావేశమునకు జిన్నాగారే అధ్యక్షుడుగ నుండవలసినదని బీహారు రాష్ట్ర ముస్లింలీగు కార్యనిర్వాహకవర్గము ఇవాళ సమావేశమున నిశ్చయించినది.

కడుపులో గుడగుడగా వున్నదా?

కడుపులోని వేగులు పట్టుకొనునట్లు బాధా? తూలనొప్పివలని బాధా?

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా తక్షణమే శాంతి నిచ్చును

బిడ్డలకు కలుగు నొప్పులను తక్షణమే బాధ లేకుండా నయముచేయుటకు ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను మించిన ఔషధము వేరొకటి లేదని డాక్టర్ల అభిప్రాయము.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా బిడ్డయొక్క కడుపులోని, నొప్పి కలిగించు ఆమ్లమును (ఆసిడ్) విరిచివేసి తక్షణమే బాధ శాంతించునట్లు జేయును. ఈ దివ్యమైన ఆమ్లనివారిణి అంత్రచలనమునకు గూడా ఉపయోగించును. అంత్రములను మెల్లగా కదిపి సరియైన స్థితిలోనికి దెచ్చి జీర్ణకోశమును నక్కబరిచి ఆరోగ్యము నిచ్చు మంచిగుణము లీ మందులో గలవు.

ఫిలిప్సుమిల్కు ఆఫ్ మెగ్నీషియా పసిబిడ్డలకును ఎదుగుచున్న బిడ్డలకును పెద్దవారికి గూడా శ్రేష్టమైనమందు. ప్రతియింటిలోను ఈ మందువలన అనేకమైన ముఖ్యోపయోగము లున్నవి. ఈ ఔషధము నుపయోగించు పూర్తి వివరములు ప్రతి సీసాతోను పంపబడును.

ఫిలిప్సు

మిల్కు ఆఫ్ మెగ్నీషియా

ఆమ్లమును విరిచి విరోచనమును కలిగించును.

M 1 V

మీరుగూడ యౌవనులుగా అగుపడవచ్చును



మీరు ఎంత నీరసముగాను, నిరుత్సాహముగానున్నను, మీ మెడికల్ సర్టిఫికేటు ఇదివరలో ఎంత నిరాశనుకలిగించుచున్నను, మీరు అద్భుతమైన ఆరోగ్యము, పటుత్వము, యౌవనము సంపాదించవచ్చును.

ZIN GOLD TONIC PILLS. జిన్ గోల్డు టానిక్ పిల్సు. ఈ మాత్రలుపైన 100% బంగారము రేకుతో కప్పబడియున్నవి. దేహపుష్టిని, యౌవనమును కలిగించు ప్రభావము ఇందున్నది. వైద్యశాస్త్రపరిశోధనలో చాల గొప్పదని అందరు కొనియాడియుండిరి.

ఒక సీసానువాడి, మీకు దానివలన ఎట్టిఫలితము కలుగునో గమనింపుడు.

బుడ్డి 1-కి రు 4-0-0, పోస్టేజి అ 8 ప్రత్యేకము. రెండుబుడ్లు రు 8/- పోస్టేజి ఉచితము.

ఉచితము! శరీర ఆరోగ్యమునకు సంబంధించిన విషయములన్నియు చిత్రపటములతో సహా పొందుపరుపబడిన మా 44 పేజీల క్యాటలాగునూ మీ స్వంతభాషలో నొక క్యాటలాగునూ, మాకు వ్రాసినవెంటనే ఉచితముగా పంపబడును. 16 సి. యం. యస్. ప్రక్రియలు పూర్తి వివరములతో వ్రాయబడినవి.

సి. యం. యస్. ఔషధములన్నియు క్రొత్తవి సీలువేసి, బాగుగ ప్యాకింగుచేయబడిన స్థితిలో మా సోల్ సెల్లింగు యేజెంట్లవద్దనున్న ధరల పట్టీ ననుసరించి అమ్మబడును:—

జే. బాలూభాయ్ అండ్ కో., 260, చైనాబజార్ రోడ్, మద్రాసు.

ప్రాన్‌లాల్ అండ్ సన్స్, 51, ఆర్కాట్ శ్రీనివాసాచార్ స్ట్రీటు, బెంగుళూరు సిటీ.

హైదరాబాద్ & సికింద్రాబాద్ : డి. జె. పారిఖ్ అండ్ కో.

లేక

చైనీసు మెడికల్ స్టోర్ (స్థాపితము 1980)

హెడ్‌ఆఫీసు:—28, అపోలోస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

బ్రాంచీలు :— అహమ్మదాబాదు, ఢిల్లీ, & కలకత్తా.

డా॥ గోపీచందుభార్గవగారి నాయకత్వము

రాజీనామా యివ్వవద్దని సభ్యులు కోరుట

(అ. ప్రె. స్పెషలు)

లాహోరు, జనవరి 13:—

పంజాబు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడైన డా॥ గోపీచందు భార్గవాగారిని తమపార్టీ నాయకత్వమునకు రాజీనామా యియ్యవద్దనియు, వారియందు తమకు నమ్మకము ఉన్నదనియు, దేశంయొక్క క్షేమాన్ని గమనించవలసినదనియు అనేకమంది పార్టీసభ్యులు మనవిచేసికొనినట్లు "ట్రిబ్యూను" పత్రిక తెలుపుచున్నది.

పంజాబు అసెంబ్లీ సమావేశము

రాజకీయ ఖైదీల విడుదల గురించి ప్రభుత్వం ఆలోచించలేదట

(అ. ప్రె.)

లాహోరు, జనవరి 12:—

ఇవాళ పంజాబు అసెంబ్లీ సమావేశమునందు ప్రశ్నకాలమున లాలా దునిచందుగారు (కాంగ్రెసు) అడిగిన ప్రశ్నకు ప్రధానియొక్క పార్లమెంటరీ కార్యదర్శి జవాబిస్తూ, రాజకీయఖయిదీల విడుదల గురించి కాంగ్రెసు వర్కింగుకమిటీచేసిన విజ్ఞప్తిని మంత్రివర్గపు సమావేశములలో ఎప్పుడును ఆలోచించనే లేదని చెప్పారు.

మరొకప్రశ్నకు జవాబిస్తూ, ఆచార్యనరేంద్రదేవుగారు క్రిమినలు లా-సవరణ చట్టంక్రింద పంజాబునుండి పంపివేయబడిరని ఆ పార్లమెంటరీ కార్యదర్శియే చెప్పెను.

పత్రికలనుండి ధరావతులు

ప్రెస్సు ఎమర్జెన్సీ చట్టంక్రింద ఏప్రిలు మొదటి తేదీనుండి డిసెంబరు 31, 1939 వరకు 8 పత్రికలనుండి ధరావతు కోరబడినదనిన్నీ, అందులో నాలుగు అడుగబడిన ధరావతు చెల్లించినవనిన్నీ ఆ పార్లమెంటరీ కార్యదర్శి చెప్పెను.

ఎన్నికపిటిషనుల ఫలితంగా ఆరుగురు అసెంబ్లీసభ్యులు సభ్యత్వము పోగొట్టుకొనిరని డా॥ భార్గవాగారి ప్రశ్నకు జవాబియ్యబడెను.

దీర్ఘ సమావేశము

ఇప్పుడు జరుగుచున్న పంజాబు అసెంబ్లీ సమావేశము గత నవంబరులో ప్రారంభమై మే మాసం మధ్యవరకు జరిగి, పంజాబు శాసనభా చరిత్రలో రికార్డు సమావేశమగునట్లున్నది ఈ సారి సిమ్లాలో సమావేశము జరగదని అధికారు లంటున్నారు. బడ్జటు మార్చి 1 న అసెంబ్లీయెదుట ఉంచబడును. చర్చ 8, 11, 12 న జరుగును. గ్రాంటు వోటుచేయుటకు 10 దినములు ప్రత్యేకింపబడినవి. నిరుద్యోగసంఘ నివేదికచర్చకు ఫిబ్రవరి 8 ప్రత్యేకింపబడినది. జనవరి 10 మొదలు 28 వరకు ఇన్ సెలవులు, ఫిబ్రవరి 10 మొదలు 20 వరకు మెహరం సెలవులు ఉండును.

ప్రాథమిక విద్యాబిల్లు

పై బిల్లు ఇవాళ పంజాబు అసెంబ్లీలో చర్చింపబడినది. గుర్తింపబడనిస్కూళ్లలో స్కూళ్ల నిర్వచనమునందు చేర్చవలసినదని చౌదరీ కృష్ణగోపాలదత్తుగారు ఒక సవరణ తెచ్చారు. దానిని విద్యామంత్రి మియాన్ అబ్దుల్ హాయిగారు ఆక్షేపిస్తూ ప్రాథమిక పాఠశాలలను గుర్తించుటలో పంజాబు ప్రభుత్వం అనుసరించే విధానమును తెలిపిరి. సవరణ 16 వోట్లు అనుకూలంగా 51 వోట్లు ప్రతికూలంగా ఓడిపోయినది.

అంతకు ముందు మొదటిక్లాజు ఆమోదింపబడినది. రెండోక్లాజు చర్చ జరుగుచుండగా సభ సోమవారమువరకు వాయిదా వేయబడినది.

ప్రశ్నాకాలం తర్వాత ఈ బిల్లు చర్చింపకముందు డెవలపుమెంటుమంత్రి గౌ॥ సర్ ఛోటూరాంగారు పంజాబు పరిశ్రమల సహాయ (సవరణ) బిల్లుపై సెలెక్టుకమిటీ నివేదిక సమర్పించిరి.

అఖిలభారత చర్చ పోటీ

సర్ రాధాకృష్ణనుగారు అధ్యక్షత వహింతురు

(అ. ప్రె. స్పెషలు)

కలకత్తా, జనవరి 14:—

ఆషుతోషు స్మారక ట్రోఫీకిగాను అఖిల భారత చర్చ పోటీజనవరి 27, 28లందు జరుగును. వివిధరాష్ట్రములలో మంత్రులు రాజీనామా యిచ్చుట సరియైనమార్గమున జరిగిన పని" అను విషయముపై చర్చజరుగును. ఇది కలకత్తావిశ్వవిద్యాలయ లా-కాలేజి ఆధ్వర్యమున జరుగును. సర్ సర్వేపల్లి రాధాకృష్ణనుగారు అధ్యక్షత వహింతురు. ఇండియాలోని ప్రతి గుర్తింపబడిన కాలేజి, విశ్వవిద్యాలయము ఇద్దరు ప్రతినిధులను పోటీకి పంపవచ్చును. ఒకరు తీర్మానపక్షమున రెండవవారు వ్యతిరేకంగా మాట్లాడవలెను.

సింధు మంత్రివర్గమునకూ కాంగ్రెసుకు సంబంధం

కరాచీ, జనవరి 13:—

మేము 15 వ తేదీకి వార్ధా రాలేము 17 వ తేదీకి వార్ధా చేరుతాము అని డాక్టరు చౌతరాం ప్రొఫెసరు ఘనశ్యాంగార్లు మల్లీ వల్లభాయిపటేలుగారికి తంతినంపారు. (అ. ప్రె.)

నౌఖాలీజిల్లాలో హిందూ-ముస్లిం వైమనస్యము

విచారణ తీర్మానము

బెంగాలు కౌన్సిలులో వీగిపోవుట

(అ. ప్రె)

కలకత్తా, జనవరి 12:—

నౌఖాలీజిల్లాలో హిందూ ముస్లిం వైమనస్యములకు కారణములు విచారించి, వాటికి నివారణ మార్గము సూచించుటకుగాను ఒక కమిటీ ఏర్పాటు చేయవలసినదని బెంగాలు లెజిస్లేటివు కౌన్సిలులో లలితచంద్రదాసుగారు (కాంగ్రెసు) ఒక తీర్మానం తెచ్చారు. అది వోటింపు లేకనే వీగిపోయినది.

తీర్మానముపై చర్చ తిరిగి సాగిస్తూ, డా॥ రాధాకుముద ముఖర్జీగారు (కాంగ్రెసు) నౌఖాలీ పరిస్థితుల గురించి విచారణ చేయవలసిన అవసరము స్పష్టంగా ఏర్పడిందనిరి. ఇతరరాష్ట్రములలోని కాంగ్రెసు ప్రభుత్వములపై చార్జిషీటు దాఖలు చేసిన బెంగాలు ప్రధానమంత్రిగారి రీతిననుసరిస్తూ, ఇప్పటి బెంగాలుప్రభుత్వముపై ఒకరకం చార్జిషీటును, ముఖ్యంగా నౌఖాలిలో గత కొలది కాలంగా దౌర్జన్యము, అధికారతిరస్కారము సాగుచుండు విషయంలో పరిపాలనారీతినుగురించి దాఖలుచేయ గోరుచున్నామని డా॥ ముఖర్జీగారనిరి. ఒక సంఘముయొక్క నాయకులు అనభవిస్తున్న అనియమితస్వాతంత్ర్యమువల్ల ఆజిల్లాలో అల్పసంఖ్యాకులైన ఒక సంఘము భీతావహము చెందుచున్నదనిరి.

ప్రభుత్వపక్షమున హోంమంత్రి ఖ్వాజా సర్ నాజిముద్దీనుగారు జవాబిచ్చారు. తీర్మానప్రతిపాదకుడు, బలపరచినవారు మంత్రివర్గముపై చేసిన ఆరోపణలను ప్రతిఘటించారు. ఆ ఆరోపణలు యథార్థాంశములపై నాధారపడలేదనిరి. నౌఖాలీ పరిస్థితులలో విచారణ చేయడం అవసరమైతే, అలాంటి విచారణ అవసరమని రుజువును ఏ సభ్యుడైన చూపిస్తే రాష్ట్రం వెలుపలినుంచైనా పక్షపాతం లేనివారిని పిలిపించి విచారణజరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగానున్నదనిరి. ప్రజలస్థితి బాగుచేయాలని ఈ ప్రభుత్వఉద్దేశము అన్నివర్గములవారిని న్యాయంగా సమానంగా వారు జూస్తున్నారు. సాంఘిక దృష్టితో నాశనము చేస్తున్నారన్న ఆరోపణను హోం మంత్రిగారు తీవ్రంగా ఖండించారు. నౌఖాలీలో పరిస్థితులు మామూలుగానే ఉన్నవని కమిషనరు, కలెక్టరు నివేదిక పంపారని మంత్రిగారు పల్కి ముగించిరి.

అసాం అసెంబ్లీ

ఫిబ్రవరిలో సమావేశము

(అ. ప్రె.)

షిల్లాంగు, జనవరి 13:—

అసాం లెజిస్లేటివు అసెంబ్లీ యొక్క రాగల సమావేశము ఫిబ్రవరి 22 వ తేదిన షిల్లాంగులో ప్రారంభమునని "అసాం గెజెటు" తెలుపుచున్నది. ఈ సమావేశము బహుశః మార్చి ఆఖరువరకు జరగును.

సంయుక్తరాష్ట్ర విద్యార్థులమహాసభ

లక్నో, జనవరి 12:—

సంయుక్తరాష్ట్ర విద్యార్థులమహాసభ లక్నోలో జనవరి 28, 29 తేదీలందు జరుగును. మహాసభవిజయమును కోరుచూ డా॥ రవీంద్రనాథ టాగూరు, పండిత జవహరిలాలునెహ్రూ శ్రీనివాసశాస్త్రి, సర్ శికిందర్ హయత్ ఖాన్, శ్రీ బి. జి. ఖేరు, శ్రీ సత్యమూర్తిగార్లు ఇతరనాయకులనుండి సందేశములు అందియున్నవి. (అ. ప్రె.)

క్రొత్త డలైలామా పట్టాభిషేకం

కాళింపంగ్, జనవరి 13:—

క్రొత్త డలై లామాయొక్క పట్టాభిషేక మహోత్సవం లోహాసాలో ఫిబ్రవరి 21 వ తేదీ జరుగునని వార్త రూఢిగా తెలుస్తున్నది. బి. జే. గౌండుగారు రాజకీయాధికారి గూడా ఉత్సవమునకు హాజరయ్యెదరు.

14 వ డలైలామా పట్టాభిషేకం ఫిబ్రవరి 21 తేదీని జరుగునని బర్మాపునకు చైనాయుద్ధ సాహాయ్య రాయబారనాయకుడు రెవరెండు మైహ్సూగారువార్తవినగానుసంతోషము ప్రకటించుచూ యీ ఉత్సవం చైనాదేశమునకు ప్రత్యేక ప్రాముఖ్యముతోకూడిన అంశమనియు, చైనా, టిబెటు దేశమునిపట్ల స్నేహభావము ప్రకటించి అభినందనము తెలుపుట కొకరాయబారము ఒకసెలముందు టిబెటుకు పంపబడెననియు తెలిపిరి.

రెవరెండు మైహ్సూగారు విశ్వభారతిలో కొన్నిరోజు లుండెదరు. (అ. ప్రె.)

శ్రీ కే. నటేశయ్యర్ గారు

న్యూ ఢిల్లీ, జనవరి 12:—

సింహళమున భారతీయుల అవస్థలనుతెలుపుటకువచ్చిన శ్రీ కే. నటేశయ్యరుగారు సర్ జి. యస్. బాజ్పాయిగారిని, బాజ్మాన్‌గారిని నేడు సెక్రిటేరియటునందు కలుసుకొనిరి. తరువాత వారికి హిందూ ప్రతినిధి, శ్రీ బి. శివరావుగారొసగిన విందులో పత్రికా ప్రతినిధులను కలిసి మాట్లాడిరి. (అ. ప్రె.)

హిస్సారు క్షామ బాధితులకు సహాయము

నారింజపండ్లు, వెచ్చనిబట్టలు

(అ. ప్రె.)

లాహోరు, జనవరి 14:—

హిస్సారు డిప్టీకమిషనరుకు లాహోరునుండి 18-20 చేల నారింజపండ్లు పంపుటకు పంజాబు ప్రభుత్వమువారు ఏర్పాటుచేశారు. ఈవారంలో లాహోరులో జరిగిన వార్షిక ఫలప్రదర్శనము నందు పాల్గొనిన పండ్లయజమానులు ఇచ్చిన ఈ పండ్లు హిస్సారు క్షామబాధితులకు పంప నుద్దేశింపబడినది.

లాహోరు ఆర్సెనలునుండి పంజాబు ప్రభుత్వము సంపాదించిన సుమారు 2000 కంబళ్లు, జెర్సీలు మొదలగు వెచ్చనిబట్టలుకూడ ఆజిల్లాకు పంపబడినవి. ఇంతకు పూర్వము 3500 కంబళ్లు పంపబడినవి. ఢిల్లీకి చెందిన పన్నాలాలు శివశంకరదాసు కంపెనీవారు పంపిన 110 జాకెట్లను హిస్సారు డిప్టీకమిషనరు కృతజ్ఞతతో స్వీకరించెను.

హిందువుల ఇంటివసారా పడగొట్టవలెనట

కపూర్థలాలో ముస్లింవలంటీర్ల అరెస్టు

కపూర్థలా, జనవరి 18:—

ఒక మసీదుకు అతిసమీపముగనున్న ఒక హిందూ గృహముయొక్క మేడవసారాను పడగొట్టుటకుగాను మల్కానాధికి వెళ్లుచుండగా నిన్న సాయంత్రం అరెస్టుచేయబడిన నలుగురు ముస్లిం వలంటీర్లు తర్వాత వదలిపెట్టబడిరి.

ఇవాళ సాయంత్రము కూడ, ఆ స్థలానికి వచ్చుచుండిన మరి నలుగురు ముస్లిం వలంటీర్ల జట్టును మల్కానాధికి ప్రారంభమున ఆపి, నగరకొత్వాలికి తీసుకొనివెళ్లిరి. తగాదాస్థలమును పోలీసులు అహోరాత్రములు కాపలాకాచుచున్నారు న్యాయమంత్రి ఆ స్థలమును ఇవాళ ఉదయం వచ్చి చూచిపోయినారు.

ప్రయాగలో మాఘమేళ ప్రారంభము

నూతన నగరసృష్టి

(అ. ప్రె)

అలహాబాదు, జనవరి 14:—

వార్షిక మాఘమేళ ఇవాళ మకరసంక్రాంతి నాడు గంగాయమునా సంగమమున ప్రారంభమయినది. ఈ మేళ మామూలు మాసముకన్న ఎక్కువకాలము జరిగి, ఫిబ్రవరి 23 న ఆఖరగును.

దేశమంతటినుండి వచ్చు యాత్రికుల సౌకర్యార్థము ఒక నూతననగరము రస్తాలు, విద్యుచ్ఛక్తి దీపములు, నీటిసరఫరా, పోస్టాఫీసు, పోలీసుస్టేషను, ఆఖరుకు వినోదములతో సహా అన్ని సౌకర్యములతో సృష్టింపబడనిది.

ఇవాళ 2 లక్షలమంది యాత్రికులు సంగమంలో స్నానం చేసారు. ఒక మిఠాయికొట్టులో అగ్ని రేగి, మూడు దుకాణాలను కాల్చివేసినది. ఆస్తినష్టం కలిగినా ప్రాణనష్టం కలుగలేదు. అనేక సేవా సంఘములు పనిచేయుచున్నవి.

ఇవాళ మేళకువచ్చిన ప్రముఖులలో సర్ రామస్వామి ముదలియారుగారి పత్ని, యు. పి. మాజీమంత్రి డా॥ కట్జూగార్లుండిరి. గవర్నరు సర్ మారిసు హేలెటుగారు మేళకు రాగలరు. ముఖ్యస్నానదినములు ఫిబ్రవరి 8, 13, 23. ఒక్క ఫిబ్రవరి 8 న మాత్రమే సుమారు 8 లక్షల మంది యాత్రికులు స్నానం చేస్తారు.

గుంటూరు పురపాలకసంఘపు ఎన్నిక

గుంటూరు, జనవరి 14:—

గుంటూరు పురపాలకసంఘ సభ్యుడుగానుండిన శ్రీ కే. సంపత్‌కుమార్‌గారు రాజీనామా నొసగుటచే ఖాళీఅయిన స్థానము భర్తీచేయుటకు యీ క్రింది కార్యక్రమ మనుసరించి ఎన్నిక జరుపబడును. నోటీసు ప్రచురణ జన 15 నాడు నేడనులు అందుకొనుట, జన 23, 24 తేదీలందు మధ్యా 2 నుండి 4 గం. లోగాను, జన 25 తేదీ ఉద 10 నుండి 4 గం. లోగా పరిశీలన, జన 27 ఎన్నిక 20-2-40. ఓట్లు లెక్కించుట ఫిబ్ర 21 ఉద 8 గం.

శింగరేణిగనుల యుద్ధనిధి

శింగరేణి, జనవరి 14:—

యుద్ధమునకు సహాయ పడుటకుగాను శింగరేణిగనులజనులు యుద్ధనిధి రూ 2500 వసూలు చేసియున్నారు. డబ్బు వసూలు కార్యమున ఆంధ్రనటుడు శ్రీ డి. వి. సుబ్బరావు వారికంపెనీ నాటకములాడి సహాయపడిరి. ఈ నిధి సహాయార్థము పరవిక్రయ ప్రదర్శనము కూడా జరుగుచున్నది. (ఒ. వి)

సింధులో సుక్కూరు అల్లరుల విచారణ నివేదిక

కరాచీ, జనవరి 13:—

భారత అసెంబ్లీ సభ్యుడైన ఖాను అబ్దులు ఖాయంగారు సుక్కూరులో 200 మందివద్ద సాక్ష్యంపుచ్చుకున్నారు. దానిమీద ఆధారపడి నివేదికను వ్రాస్తున్నారు. (అ. ప్రె.)

శాసనవార్తలు

రాకపోకలు

మదరాసు, జనవరి 15:—

సర్ టి. విజయరాఘవాచారిగారు నిన్న రాత్రి కోయంబత్తూరుకు వెళ్లారు.

పబ్లికు సర్వీసు కమిషను సభ్యులు రావుబహదూరు యం. నరసింహంపంతులు, యం. రత్నస్వామిగార్లు నిన్న రాత్రి బళ్లారికి వెళ్లారు.

యస్. ఇ. జేమ్సు యం. యల్. ఏ. (కేంద్ర) ఇవాళ ఉదయము కూనూరునుండి వచ్చారు.

ప్రధాన ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు అబ్బాసు అలీగారు ఇవాళ ఉదయము కొడైకెనాలునుండి సెలవు ముగిసిన తర్వాత తిరిగి వచ్చారు.

వెటరినరీ సర్వీసు డైరెక్టరు టి. జే. హాల్లీగారు ఇవాళ ఉదయము పొల్లాచి నుండి తిరిగి వచ్చిరి.

శ్రీ టి. ప్రకాశంపంతులుగారి పర్యటనము

మదరాసు, జనవరి 15:—

శ్రీ టి. ప్రకాశంపంతులుగారు నేడు సాయంత్రము కలకత్తా మెయిలులో బయలుదేరి రేపు సామర్లకోటచేరెదరు అచట రేపు నానులా పల్లి, కోట, కొండేవరముల యందలి గ్రామపునర్నిర్మాణ కేంద్రముల పరీక్షించెదరు. 17 వ తేదీన బెజవాడ వచ్చెదరు. అచట నాదినమున ఆం. రా కాం. కార్యసంఘసభకు హాజరయ్యెదరు. 18, 19, 20, 21 తేదీలలో కృష్ణాజిల్లాలో సంచార మొనర్చెదరు. 22 తేదీ అనంతపురంలో రాష్ట్రీయ గ్రామపునర్నిర్మాణ సమావేశము జరుగును. 23, 24, 25 తేదీలలో తాడిపత్రి, కర్నూలు, చిత్తూరు, జిల్లాలలోని గ్రామపునర్నిర్మాణ కేంద్రముల పరీక్షించెదరు. 26 తేదీన మదరాసు చేరెదరు.

ఈపర్యటనమున బి. ఎస్. మూర్తిగారు గూడ ప్రకాశంపంతులుగారితో కలిసి ప్రచార మొనర్చెదరు.

గోగినేని లక్ష్మీనారాయణ గారిపై జామీను కేసు

ఒంగోలు, జనవరి 12:—

గుంటూరు జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు యిటుపుల్లపాడు సభలో రాజద్రోహకర ఉపన్యాసం యిచ్చినందుకు (124-ఏ, 153-ఏ, యిండియన్ పెనల్ కోడు, 108 క్రి. ప్రో. కోడు) క్రింద పెట్టబడిన జామీను కేసు ఒంగోలుకు ఫిబ్రవరి 1 తేదికి వాయిదా వేయబడినది.

కోర్టుకు లక్ష్మీనారాయణగారి సోదరులు శ్రీ ఆచార్య రంగా (యం. యల్. ఎ. సెంట్రల్), రాయలసీమ రైతునాయకులు శ్రీ వల్లభరావుగారు, విశాఖపట్టణంజిల్లా రైతునాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు, కోర్టుకు విచ్చేసిరి. మరికొందరు స్థానిక రైతునేతలుగూడ హాజరైరి.

కేసువిచారణపూర్తి అయ్యేలోపల లక్ష్మీనారాయణగారు బహిరంగ సభలలో మాట్లాడగూడదని, అందుకుగాను యింటరిం బాండు తీసుకోవలెనని పోలీసువారు కోరిరి.

విచారణపూర్తి అయ్యేలోపల బహిరంగసభల్లోమాట్లాడనని శ్రీ లక్ష్మీనారాయణగారు చెప్పేయెడల బాండుని యివ్వనవసరములేదని మాజస్ట్రేటుగారు తెలిపిరి. శ్రీ లక్ష్మీనారాయణగారు విచారణపూర్తి అయ్యేలోగా బహిరంగసభలలో మాట్లాడనవసరముండదనుటచే, యింటరింబాండు అవసరము లేదని చెప్పగా కేసును ఫిబ్రవరి ఒకటోతేదికి సి. ఐ. డి. యిన్స్పెక్టరు సాక్ష్యము కొరకు మేజస్ట్రేటుగారు వాయిదావేసిరి. (స్వ. వి.)

ఘంటపాడువిద్యార్థుల సమ్మె

తాడేపల్లిగూడెము, జనవరి 13:—

ఘంటపాడు యస్. టి. వి. యన్. హిందూ హైస్కూలు, హైస్కూలు ఫయినలు, తరగతి విద్యార్థులు జనవరి 11 వ తేదీ నుండి సమ్మె సాగించుచున్నారు. స్కూలు ఫయినలు తరగతిలో కొంతమందిని పబ్లికు ఎగ్జామినేషనుకు వెళ్లకుండ నిలిపి వేసిరని సమ్మె ప్రారంభించిరి.

కాని, సెలెక్షనుజాబితాను పాఠశాలవారింతవరకు ప్రకటించనట్లు తెలియుచున్నది. విద్యార్థులు ప్రకటించ కున్నను 8 క్లాసులను నిలిపివేసిరనుచున్నారు.

నిన్న 50 మంది స్కూలు ఫయినలు విద్యార్థులు సమ్మెలో పాల్గొనిరి. ఇతర తరగతుల విద్యార్థులు క్లాసులకు పోవుచున్నారు. పికెటింగు జరుగుట లేదు. (స్వ. వి.)

భూలాభాయి దేశాయిగారు

బొంబాయి, జనవరి 14:—

భూలాభాయి దేశాయిగారు ఇవాళరాత్రి వార్ధా వెళ్లినారు. (అ. ప్రె.)

వైస్రాయిగారు బరోడాకువెళ్లుట

బొంబాయి, జనవరి 14:—

వైస్రాయిగారు సతీపరివార సమేతంగా ఇవాళరాత్రి బరోడాకు బయలుదేరినారు. వారి సన్నిధానము ప్రయివేటుగా జరిగినది.

ఇండియాప్రభుత్వ సహాయము

న్యూఢిల్లీ, జనవరి 12:—

ఇటీవల అనటోలియాలో భూకంపం మూలమున నివాసములు గోల్పోయిన జనులకై ఇండియాప్రభుత్వం 1000 సైన్యపుసుడారములు ఉచితముగా నొసగనున్నారు. సుడారములు అప్పుడే టర్కీకి పంపబడెను. వాటిలో 16000 జనులు నివసింపవచ్చును. ఈసహాయమును టర్కీప్రభుత్వము అందుకొనెను. (అ. ప్రె.)

మద్రాసు మార్కెటు రిపోర్టు

(15-1-1940)

స్వదేశీ మిల్లునూలు ధరలు

	రు.	అ.	పై
80 నెంబరు నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్లు	7	2	0
60 నెంబరు నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్లు	6	0	0
40 (10 పౌనులకట్ట) కోయంబత్తూరు మిల్లు	6	10	0
20 నెంబరు నూలు (10 పౌనులకట్ట) మధుర మిల్లు	5	8	0

ఇత్తడి రాగిరేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిటర్మాజో" ఎ. పి. సి.	285	0	0
రాగిరేకులు (బారువు)	890	0	0

సిమెంటు ధరలు

గిల్టుహోం ("వెయ్యి" బ్రాండు) పీపా 1-కి	12	0	0
,, 94 పౌను బస్తా 1-కి	2	8	0
"నీలగిరి" బ్రాండ్ కోయంబత్తూరు సిమెంటు నూట 112 పౌనులు	2	0	0

పదునుచేసిన తోళ్ల ధరలు

అవుతోలు (8-8½) ఆక్ కంట్రీ	రు 0	12	6 టు 0 13 0
పదునుచేసిన అవుతోలు ఆక్ కంట్రీ (7-7½) ,,	రు 0	13	3 టు 0 13 9
,, (5-5½)	రు 0	14	3 టు 0 15 6
,, (8-8½)	రు 0	13	9 టు 0 14 3
పదునుచేసిన (5-5½)	రు 0	15	0 టు 1 1 0
ఎజవాడ (7-7½)	రు 0	13	0 టు 0 13 9
గేదెతోలు (10 పౌ 12)	రు 0	9	2 టు 0 9 6
(రకం) టు	0	10	6 టు 0 12 8
గేదెదూడతోలు	రు 1	11	6 టు 1 13 6
ఆవుదూడతోలు	రు 0	15	3 టు 1 1 0

వేరుసెనగలు

చెన్నపురి, జనవరి 15.—

కోరమాండల్ మెషిన్ పస్తు ఫ్రెంచి			
,, క్రొత్తది మెషిన్		30	4 0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) పాండుచ్చేరి అండు కడలూరు			
కడప, పొద్దుటూరు	రెడి	65 0 0	65 8 0
ఎర్రపూరు	రెడి	రు. 65 0 0	65 8 0
టెంకాయనూనె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల			
కొలంబో		85 0 0	86 0 0
నువ్వులనూనె (89½ పౌనులు తూకం గల డబ్బా వరంగల్ రకము)		7	8 0
ఆముదము (మిల్ డిలివరీ) ఎర్రపెల్లారు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		100	0 0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 15.—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి) స్వదేశీ కృష్టల్ పంచదార జావా రెడి		36	0 9
ప్యారీస్ "యస్" షుగర్ బస్తా		35	12 9
మాండేయా ఇండియన్ షుగర్		38	12 9
రిపైండు బ్రిటిష్ చక్కెర		38	0 9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 15:—

పవరను 1-కి (టోకుధర)		26 15	0
పవరను 1-కి (చిల్లరధర)		26 15	6
మింటుబార్ గోల్డుతులము 1-కి (రెడి)		41 15	0
,, ,, (వా)		42 0	0
గోల్డునూసా తులము 1-కి		41 9	0
సీమవెండి తులము 100-కి (రెడి)		61 4	0
వెండి ,, (వాయి)		60 4	0
కండితులము 1-కి		0 9	9

అఖిలభారత ప్రాచ్య పరిషన్మహాసభ

పండిత మదనమోహన మాలవ్యాగారెన్నుకొనబడుట

తిరుపతి, జనవరి 11:—

తిరుపతినగరమున, మార్చిమాసము 21, 22, 23, 24, తేదులలో జరుగనున్న దశమ ప్రాచ్య అఖిలభారత ప్రాచ్య పరిషన్మహాసభకు శ్రీ పండిత మదనమోహన మాలవ్యాగారు, ఏకగ్రీవముగ అగ్రాసనాధిపతిగా ఎన్నుకొనబడిరని తిరుపతిలోనుండు లోకల్ కార్యదర్శిగా రసు రావు బహదూర్ కే. వి. రంగస్వామయ్యంగార్ వారికి నేటి దినం సాయంకాలం తంతివార్తవచ్చినది.

శ్రీ పండిత మదనమోహన మాలవ్యాగారు అధ్యక్షత వహించుటకున్నూ అంగీకరించినట్లు వార్తవచ్చినది. (స్వ. వి.)

మద్రాసు రేడియో

(16-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 కం వైద్యుని చిన్న పలహాలు. 7-35 గం. శ్రీ ఆర్. శ్రీనివాసన్ (గాత్రం), 8-0 గం. తెలుగువార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. శ్రీ యస్. శ్రీనివాస అయ్యర్, శ్రీ యస్. వెంకట్రామన్ (మురళి) 8-50 గం. ఆంగ్లవార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ కే. వి. కేశవ భాగవతరు (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1-35 గం. శ్రీ యస్. శ్రీనివాస అయ్యర్, శ్రీ యస్. వెంకట్రామన్ (మురళి) 2-0 గం. కళాశాల బ్రాడ్కాస్టు. 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 గం. పిల్లలకు బ్రాడ్కాస్టు. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. కర్నాటక ఆర్కెస్ట్రా. 5-10 గం. తెలుగు వార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీమతి బెంగుళూరు నాగరత్నమ్మ (గాత్రం) 6-0 గం. ఆంగ్లవార్తలు. 6-5 గం. శ్రీ కే. వి. కేశవభాగవతరు 6-40 గం. (తెలుగు ప్రసంగం.) 6-45 గం. తమిళవాటిక. 7-0 గం. (అరవ ప్రసంగం) 7-5 గం. "కాలానుగుణ్యముగ ప్రవర్తించుట." తెలుగు ప్రసంగం. 7-15 వాద్య సంగీత. 7-20 గం. తెలుగువార్తలు 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీమతి. యస్. సి. వసంతకోకిలం (గాత్రం) 9-0 గం. వారపువార్త లచర్చ. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-45 గం. (ఫిడేలు) 10-0 గం. శ్రీమతి యస్ సి. వసంతకోకిలం (గాత్రం) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2 (60.98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. నుండి 6-45 గం. వరకు గ్రామీణుల కార్యక్రమం. 6-45 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. పాండవ విజయం నాటకం. (తెలుగు) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

(17-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం దిన సందేహపరిశ్రమ. 7-40 గం. శ్రీ టి. సత్యనారాయణశాస్త్రి (వీణ) 8-0 గం. తెలుగు వార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. శ్రీ కే. సుబ్రహ్మణ్య అయ్యర్ (గాత్రం) 8-40 శ్రీ టి. సత్యనారాయణశాస్త్రి (వీణ) 8-50 గం. (ఆంగ్లవార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ కే. సుబ్రహ్మణ్యఅయ్యర్ (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1-35 గం. శ్రీ కే. సుబ్రహ్మణ్య అయ్యరు (గాత్రం) 2-0 గం. హైస్కూళ్ల బ్రాడ్కాస్టు, 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 గం. బడి పిల్లలకు బ్రాడ్కాస్టు. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. కర్నాటక ఆర్కెస్ట్రా; 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ యల్. పరశురామ అయ్యర్ (గాత్రం) 6-0 గం. ఆంగ్లవార్తలు. 6-5 గం. శ్రీ పి. వీరాస్వామిపిళ్లై (నాగస్వరం) 6-40 గం. తెలుగు ప్రసంగం. 6-45 గం. శ్రీ యల్. పరశురామయ్యర్ (గాత్రం) 7-0 గం ప్రసంగం. (అరవం) 7-15 గం. సంగీతము, 7-20 గం. తెలుగువార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. శ్రీ పి.ఎస్. వీరాస్వామిపిళ్లై (నాగస్వరం) 8-30 గం. శ్రీమతి విజయలక్ష్మి (గాత్రం) 9-0 గం. ప్రసంగం. (ఇంగ్లీషు) 9-15 గం. ఆంగ్ల ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్ల వార్తలు. 9-45 గం. నుండి 10-30 గం. వరకు యూరోపియను సంగీతము. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీ టి. సత్యనారాయణ శాస్త్రి (వీణ) 10-0 గం. శ్రీమతి విజయలక్ష్మి (గాత్రం) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు

వ్యాయామక్రీడలు

భారతీయులు 4 వికెట్లతో గెలుచుట

ఏ. వి. కృష్ణస్వామి భారతీయజట్టుకు ఓటమి తప్పించుట

మదరాసు, జనవరి 15:—

చెన్న రాష్ట్రీయ క్రికెటు పోటీయందు భారతీయులు యూరోపియనులను నిన్న 4 వికెట్లతో ఓడించి విజయము గాంచిరి.

వెనుకటి నోజున యూరోపియనులు ప్రారంభించిన 2 వ ఇన్నింగసును వారు నేడు సాగించి 213 పరుగులకు అందరు అవుటయిరి. వైలరు గారు మాత్రము దివ్యముగ ఆకర్షణీయమగు ఆట ఆడి 91 పరుగులతో అవుటయిరి. వారు 125 నిమిషములు ఆడి ఒక సిక్సరు 9 బౌండరీలను చేసిరి. వార్డు 30 పరుగులు జేసెను.

పోటీ గెలుచుటకుగాను 146 పరుగులు జేయవలసి యుండి దాదాపు 180 నిమిషముల కాల వ్యవధితో భారతీయులు తమ 2 వ ఇన్నింగసు మొదలు పెట్టిరి. కాని దురదృష్టమున ప్రారంభమున కొద్ది పరుగులకే అనగా 28 పరుగులకు మాత్రమునకే 4 గురు ఆట కొండ్రు, భద్రాద్రి, రామసింగు, సి. కే. నాయుడు, గార్లు అవుటయిపోవుటవల్ల భారతీయులు ఆటలో ఓడిపోయెదరాయని భయపడవలసిన సమయముకూడా తటస్థించెను. కాని ఏ. వి. కృష్ణస్వామి జి. పి. గార్లు నిలుకడతో ఆడి కొంతవరకు యీ భయమును ఉపశమింపజేసిరి. ఇరువురు నిపుణతతో బౌలింగును యెదుర్కొనుచు పరుగులు ఎక్కువగా జేయుచుండిరి. 89 పరుగులపుడు కృష్ణస్వామి 43 పరుగులతో అవుటయిరి. అప్పటికి పార్థసారథి 33 పరుగులు చేసియుండెను. 97 పరుగులపుడు పార్థసారథికూడా 35 పరుగులతో అవుటయ్యెను. (97-5-35) అనంతరము గోపాలన్ వెంకటేశన్ గార్లు స్థైర్యముతో బాగా ఆడి విజయమునకు కావలసిన తతిమ పరుగులు చేయగల్గిరి. గోపాలన్ 21 వెంకటేశన్ 26 పరుగులతో అవుటుకాకుండి 6 వికెట్లపు మొత్తము 146 పరుగులసమటుజేసి పోటీని గెలిచిరి. ఇట్లు కొంత కష్టముమీద భారతీయులు 4 వికెట్లతో గెలిచిరి.

పరుగుల సంఖ్యలు

యూరోపియనులు 259 మరియు 213 భారతీయులు 328 మరియు 4 గురికి 146.

యం. యు. సి. ఫుట్‌బాల్

మదరాసు, జనవరి 15:—

యం. యు. సి. ఫుటుబాల్ పందెములు గత శుక్రవారము వై. యం. ఆర్. సి., వై. యం. సి. ఏ. (బి) జట్ల మధ్య పోటీతో యం, యు. సి. ఆవరణలో ప్రారంభమయ్యెను. వై. యం. ఆర్ సి. జట్టు 4-3 తో గెలిచెను.

ఆంధ్ర చెన్నపురి జిల్లా కాంగ్రెసుసంఘము

జిల్లా కాంగ్రెసుసంఘ యెన్నికలు

జిల్లా కాంగ్రెసు సంఘసభ్యుల ఎన్నికలకు యీదినువ కనుబరచిన తేదీలను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్య సంఘమువారు నిర్ణయించియున్నారు.

ఈవిధముగా జిల్లా సంఘసభ్యుల ఎన్నికలు జరుగవలసియున్నది.

సదరు జిల్లా కాంగ్రెసుసంఘముల ఎన్నికలకు యీక్రింది కార్యక్రమము నిర్ణయింపబడెను.

5-2-40 తేది నామినేషన్లకు ఆఖరు తేది
6-2-40 ,, నామినేషన్ల పరిశీలన
10-2-40 ,, ఉపసంహరించుకొనుటకుగడువు
20-2-40 ,, ఎన్నికలు
22-2-40 ,, ఓట్లు లెక్కపెట్టుట
5-3-40 ,, అధికారసభ్యుల ఎన్నిక.

ఈపైవిధముగ కార్యక్రమము నిర్ణయింపబడియున్నది. జిల్లా సంఘసభ్యులుగా నిలువదలచువారు 3 సంవత్సరములు వరుస సభ్యత్వపు ధృవపత్రమును పొందితీరవలయును. సదరు ధృవపత్రమునకు వెతుకుడు రుసుము రూ 1-0-0 తో యీనెల 20-1-40 తేది సాయంకాలము 5 గంటలలోగా జిల్లాసంఘ కార్యాలయము (169 నెం. గోవిందప్పనాయుని వీధి)నకు స్వయముగా గాని, వార్తాహరునిద్వారా కాని ధృవపత్రపు దరఖాస్తు పంపవలయును. దరఖాస్తు ఫారములు జిల్లాసంఘ కార్యాలయములో దొరకును.

ఈనెలాఖరులోపున ధృవపత్రములు అట్టి యోగ్యత కలవారికి అందజేయబడును. ఫిబ్రవరి 5 వ తేదిలోపు తాము పొందిన ధృవపత్రపు వరుససంఖ్య నుదాహరించి జిల్లాసంఘసభ్యత్వపు దరఖాస్తును 5 వ తేది సాయంకాలము 5 గంటలలోగా ఒకరూపాయి దరఖాస్తు రుసుముతో జిల్లా సంఘాధ్యక్షునిపేరున కార్యాలయమునకు పంపవలయు. ఫిబ్రవరి 5 వ తేది సాయంకాలము 5 గంటలకు దాటివచ్చిన దరఖాస్తులుగాని, రుసుముతో పంపనిదరఖాస్తులుగాని అంగీకరింపబడవు.

దరఖాస్తుదారులు నిత్యఖద్దరు వస్త్రధారులై యుండవలయును.

తట్టా వేంకటరాఘవాచార్యులు,
ప్రధానకార్యదర్శి.

మేజరు సి. కే. నాయుడు

ఆంధ్రమహాసభా స్థాయిసంఘ సన్మానము

చెన్నపట్నం, జనవరి 15:—

ఆంధ్రమహాసభా స్థాయిసంఘమువారు జగద్విఖ్యాతిగాంచిన క్రికెటుక్రీడా నిపుణులగు శ్రీ మేజరు కొఠారి కనకయ్య నాయుడుగారికి ఒసంగబడిన సన్మానపత్రములో ఇట్లుగలదు:—

ఆటలన్నిటిలో ఎన్నికగన్న క్రికెట్ క్రీడయందు జగద్విఖ్యాతిచెందిన రాష్ట్రేతర ఆంధ్ర సోదరులగు తమకు ఆంధ్రమహాజనులందరితరపున ఆంధ్రమహాసభా స్థాయిసంఘమువారము హృదయపూర్వకముగ స్వాగత మొసంగుచున్నాము.

ఆంధ్రమహాసభ ఆంధ్రజాతికంతటికి అభ్యుదయము నాశించుచున్నది. అట్టి అభ్యుదయము సమగ్రము, సంశోభితము కావలయునన్నచో బ్రతుకును సజీవమును, సౌభాగ్యవంతమును చేయగల విశేషములన్నిటి నదియాక్రమించి, చిగిర్చి, చెన్నారవలయును. కావున, భారతదేశమందలి క్రీడాపరులలో కెల్ల ప్రఖ్యాతిబడసిన మిమ్ము మీసోదరాంధ్రులగు మేము గౌరవించుట యెంతయు సమంజసము.

చెన్నపురమున క్రికెట్ క్రీడాభివృద్ధికిని, ప్రస్తుతపు దాని యున్నతస్థితికిని మిక్కిలిగా కారకులైన ఆంధ్రుల నిచట ప్రస్తావించుట యుక్తము. అందు ముఖ్యముగా కీ. శే బుచ్చిబాబుగారు ఎన్నదగినవారు. వారు చెన్నపురమందలి క్రికెటుజట్టును సమకూర్చుటకు నాటుపడినవారిలో ప్రప్రథములనుటయేగాక, స్వయముగా నీయాటయందు విశేషమగు నేర్పరులునై యుండిరి. ఇంతేకాదు; వారి కుమారులు మున్గురును ఇరువదేండ్లుగా, ఇచట 'బాట్' పట్టిన వారిలో కెల్ల అగ్రగణ్యులై వెలయుచున్నారు. మీ నేర్పు నాదర్శనముగాదలచి ఏకలవ్యునివంటి శిష్యగణమెంతో మన ఆంధ్రజాతియందుద్భవించి వ్యాయామక్రీడల ఇంతవరకు ప్రతిభచూపిన ఆంధ్రసోదరుల పేరు పెంపుచేయుదురని విశ్వసించుచున్నాము.

మీరు, క్రికెట్ ఆటయందుచూపు ప్రాగల్భ్యము, మీరందు కన్పరచు లాఘవము, ఆ బాల గోపాలమునకు కొట్టినపిండియే కావున తిరిగి యిచ్చుట ఏకరువుపెట్టుట చర్విత చర్వణమగును. కాని యింతమాత్రము చెప్పనచాలును. ఈ ఆట యొక్క రహస్యము లెరిగిన పెద్దలు ఈ యాటలోని విశేషములెల్ల వ్యక్తీకరించుటలో తమకు పండితులందురు. తమకీ క్రీడయందుగల అధికృత ఆయా పందెముల మీ రంతసాధించిరని కాదు; సూర్యరశ్మిచే జిగజిగ మెరయు పచ్చపట్టు పచ్చికబయళ్లు, రంగస్థలమున నర్తనవిలాసి, ఒక్కొక్క ప్రయోగమున నిజ ప్రతిభావిశేషముచే, తాము చూపు విలాస లాలిత్యములు క్రీడావర్ణన ముగ్ధులైయున్న జనుల తన్మయత్వమున మైమరపించుచుండును.

చిరాయురారోగ్యైశ్వర్యము లొసంగి తామిట్లే యింకను యెన్నో సంవత్సరములు వ్యాయామక్రీడలందు పాల్గొనుచు ఇంతికన్నను మించిన పేరు ప్రతిష్ఠలు సంపాదింప నవకాశ మొసంగుగాకయని భగవంతుని ప్రార్థించుచున్నాము.

మీ ప్రియ సోదరులు,
ఆంధ్రమహాసభా స్థాయిసంఘ సభ్యులు.

పదియవ ఆంధ్ర వైద్య పరిషత్ సమావేశము

బెజవాడ, జనవరి 11:—

పదియవ ఆంధ్రవైద్య పరిషత్ సమావేశము ఈరోజుపువదయం 8 గంటలకు శ్రీ చుచూరు వెంకటరెడ్డిగారి అమృత భాండారమునందు ఆయుర్వేదాచార్య వేదాల తిరుమల వేంకటరామానుజస్వామిగారి అధ్యక్షతనుజరిగెను. దీనితోపాటు ఎనిమిదవ వైద్యవిద్య సమ్మేళనము ప్రథమ ఆయుర్వేద ఔషధ కర్మాగార కార్యనిర్వాహకులసభ జరిగెను. వైద్యవిద్య సమ్మేళనమునకు వైద్యవిద్వాన్ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారును ఆయుర్వేద ఔషధ కర్మాగారసభకు పి. సి. అయ్యావారప్పగారు అధ్యక్షత వహించిరి. సభకు ఆచంట లక్ష్మీపతిగారు దయచేసిరి ఆహ్వానసంఘాధ్యక్షులగు గంపలగూడెం కుమార రాజాగారు రాజాలక పోయినందున డి. వీరరాఘవయ్యగారు రాజాగారి స్వాగతోపన్యాసమును చదివిరి. తరువాత సభను ప్రారంభించుచూ యస్. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాలు డాక్టరు పి. శ్రీనివాసాచారిగారు ఉపన్యసించుచూ అన్ని శాస్త్రములలోనికి ఆయుర్వేదము చాలా ప్రశస్తమైనదియున్నది. దీనినిసరించి విదేశములలోకూడా మంచి అభివృద్ధియలమేయున్నది. విదేశములందు కొన్నికొన్ని పత్రికలో కొన్నికొన్ని విషయములనుగురించి విమర్శన చేయుచున్నారు. ఆ విమర్శలన్నియు మనము చూచి వాటిని ఖండించుచూ ప్రకటనలు చేయకపోయినయెడల కొంతమందికి దీనియందు అభిమానము తగ్గును. అటుల తగ్గినయెడల ఇంటర్ నేషనల్ సంఘమునందు స్థానముండదు. ఇంటర్ నేషన్ సంఘ పానులూతలేనిది ఎవైన్న అభివృద్ధి పొందుట కష్టమని చెప్పిరి. (స్వ. వి.)

అఖిలభారత ముస్లిములీగు

కరాచి, జనవరి 9:—

అఖిలభారత ముస్లిములీగు వార్షికసభ మార్చి 22-వ తేదీనుండి మూడు రోజులు జరుపబడుటకు నిశ్చయింపబడినట్లు తెలుస్తున్నది. ఈ సభలో ముస్లిములీగు గమ్యస్థానము నిర్ణయించు, అనేక యితర ముఖ్యవిషయములు ఆలోచించబడును. (అ. ప్రె.)

బల్లారి కవివారమహోత్సవము

కవులకు సన్మానము

బల్లారి, జనవరి 12:—

పురపాలకోన్నత పాఠశాల సారస్వత సంఘ యాజమాన్యమున ప్రారంభింపబడిన కవివార మహోత్సవములు నిన్న సాయంత్రము కవుల సన్మానోత్సవముతో సమాప్తి యయ్యెను.

శ్రీ ఎ. సుబ్రహ్మణ్యముగారు కోలాచలం శ్రీనివాసరావు, ఆంధ్రనాటక పితామహ రామకృష్ణమాచార్యులుగార్ల కవిత్వమును పొగడుచు, ఎ. భీమాచారిగారి అధ్యక్షతను, ఉపన్యసించిరి. శ్రీనివాసరావుగారినాటకములను విమర్శించుచు, వారి రచనానైపుణికి పెక్కు నిదర్శనములను రామరాజు నాటకమునుండి చూపిరి.

అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యముగారి ఉపన్యాసమును పొగడి, సమావేశమును ముగించిరి.

మైసూరు ప్రభుత్వోద్యోగియగు యమ్. వెంకటేశయ్యంగారు, కన్నడములోను, బల్లారి ఆఫీషియల్ రిసీవరైన అబ్దుల్ బాసీత్ గారు ఉర్దూలోను, ఆయాభాషాసంస్కృతిని, రచనా పాటవమును గురించి ఉపన్యసించిరి.

నిన్న సాయంత్రము, కవీశ్వరులకు సన్మాన మహోత్సవము జరిగెను. బి. జూగప్పగారు అగ్రాసనాధిపత్యము వహించుచు, భాషావైషమ్యములు లేకుండ చేయుటకై ఇట్టిసమావేశములు మిక్కిలి అవసరమని నొక్కి చెప్పిరి. కె. యస్. వేదాంతముగారు, ప్రధానోపాధ్యాయులు, వారి పాఠశాలలో సంస్కృతపండితులైన కె. వెంకట్రామశాస్త్రిగారికి మదరాసు విశ్వవిద్యాలయమువారు, మాస్టర్ ఆఫ్ ఓరియంటల్ లెర్నింగు అనే బిరుదు నొసంగినందులకు వారిని సన్మానము చేయవలెననియు, మదరాసు రాష్ట్రమున కంతకును అట్టి పట్టమును బడసినవారు ముగ్గురు మాత్రమేననియు, చెప్పిరి.

పిమ్మట 25 మంది కవులు, ఆంధ్ర, కన్నడ, ఉర్దూభాషలలో తాము నెరపిన కృతులలో నుండి ఒకొక్కరు అయిదు నిమిషములు భోగములను చదివి వినిపించిరి. శ్రీ సుబలక్ష్మమ్మ పి. సుశీలమ్మగార్లుకూడ ఇందులో వాల్గొనిరి.

కవుల కందరకు ఫలహార తాంబూలము లొసగబడెను.

శ్రీ కె. వెంకట్రామశాస్త్రిగారికి శాలువ బహుమతిగా నొసంగబడెను. (స్వ. వి.)

కోప్రాస్ టూత్ పేస్టు
తమ్మ రసాయనద్రవ్యాలు మిళితమైనవి
"KOP"
Highly concentrated
ప్రతిచోటన్నూ దొరుకుతుంది.
మూడు సైజులలో దొరికును.

శ్వాసనాళీ ప్రదాహము,
గుండెనొప్పిని నిర్మూలింపుము

శ్వాసనాళీప్రదాహమువలన గాని, లేక అదే మాదిరి తదితరవ్యాధివలన గాని మీరు బాధపడుచుండిన పెప్సు మీకు అద్భుత ఉపశమనము చేకూర్చును. ఊపిరితిత్తులకు మంచి గుణ మొసగు "పయిల్ ఫాక్టర్" మాదిరి గల ఈవిమనివారక అగ్రాణ గుళికలు చేతికి అంటుబాటులో నుండు చిన్నపైజులోనే ఎక్కువ గుణ మొసంగును.

పెప్సును నోటియం దుంచుకొనిన దీనిలోని మందు ప్రభావము గాలిని పీల్చినప్పుడెల్లా ఊపిరితిత్తుల లోనికి వ్యాపించును. ఈ రీతిగా పెప్సు బాధను కలిగించు కఫమును తగ్గించి, గుండెనొప్పిని తొలగించును. సులభముగా ఊపిరి పీల్చుటకు తోడ్పడును. పెప్సు మీ గొంతుక నొప్పిని తగ్గించును విషక్రిములు చేరకుండు నటుల కాపాడును. నుంచుల వర్తకు లందరు పెప్సు నీసా రూపాయి వంతున అమ్ముచున్నారు.

ఏజంట్లు దాదా అండ్ కో,
పి టి పదరాసు.

యెల్లప్పుడు పెప్సు కే వింపుడు
PEPS
విషనివారకమైన అగ్రాణ గుళికలు.

ప్రఖ్యాతిగాంచిన సినీమాతారయగు
పద్మా దేవి
ఈలాగున చెప్పుచున్నది. "సౌందర్యవంతులుగా నుండవలయునన్న, పామాలివ్వుటే నేను సిఫారసుచేయుదును".
Padma Devi

OLIVE TREE
COCONUT TREE
PALM TREE
PERFUME
PALMOLIVE
LARGE TABLET 3 ANNAS
SMALL TABLET 1 ANNA
SHAMPOO
SHAMPOO As 12

పామాలివ్ సబ్బు అందము నిచ్చును. దానియొక్క సౌందర్యోపకరణములగు ఆలివ్, మరియు తాటి చమురులు, ఈ చర్మమునకు ప్రత్యేకముగా సౌందర్యము నొసగుటకు, ఒకరహస్యసూత్రములో అమర్చబడియున్నవి.

పామాలివ్‌యందున్న నీమ నెట్టి చమురుయొక్క నరుగు, తడితిర నరుగులవలె కాక, చక్కగా చర్మ రంధ్రములలో దూరి, అందుండు మురికిని తీసి, సౌందర్యము నొసగును. అందుకనే ఇంగ్లాండు, ఫ్రాన్సు, జర్మనీ, అమెరికా, తదితర 67 దేశములలోని దేవకుపేలు స్త్రీలు ఇష్టపడి, ఈ సబ్బును, ముఖమున, దేహమున కాంతి నిచ్చుటకుగాను ఉపయోగింతురు.

పామాలివ్‌నందు ఏలాటి పశుక్రొవ్వులేదు. అందువల్ల అది క్షేమకరమైన సబ్బు.

"పామాలివ్ షాంపూ, నా నెండ్రుకలను మృదువుగాను సువాసనకలదిగ నుంచును."
మీరుకూడా నిజమైన అందమైన సంగ్రహకలను, ఆలివ్ ఆయిల్ షాంపూను ఒక వారము ఉపయోగించినయెడల పొందవచ్చును. పామాలివ్ షాంపూ, శుభ్రపరచి ఈ తేజకము నిచ్చి తల చర్మమునకు ఆరోగ్యము నిచ్చు, మరుపు మెరిసి గల కాంతులకు సహకరించును.

Advertise in
Andhra Patrika
31st Annual Supplement

ఆంధ్రపత్రిక

1940 సం॥ జనవరి 15 వ తేది సోమవారము

ఆంధ్రపత్రిక
31 వ ఉగాది సంచికలో
మీప్రకటనలను ప్రచురింపుడు

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నిక

ఎం. ఎన్. రాయిగారి హెచ్చరిక

బోసుగారికి పోటీ చేయు అవకాశ మియ్యవలెను

జేరాపూను, జనవరి 10:—

కాంగ్రెసు అధ్యక్షపదవికి జరుగబోవు ఎన్నిక విషయమై ఎం ఎన్ రాయిగారు ఈ క్రింది విధముగ కాంగ్రెసు కార్యనిర్వాహకులకు హెచ్చరించు చున్నారు:—

"స్వాతంత్ర్యముకొరకు బ్రిటిషుప్రభుత్వముతో జరుపవలసిన పోరాటమును అస్పష్టమును మాటల మాటున మరుగుపరుచు ప్రాద్దుపుచ్చుచున్న కాంగ్రెసు అంతఃకలహములను పెంపొందించుకొనుటకే సర్వశక్తిని వినియోగించుచున్నది. స్వాతంత్ర్య పోరాటమునకు ప్రధానమైన మనవరమను సాకుతో కాంగ్రెసుపెద్దలు, కాంగ్రెసులోని ఇతరులను నోరెత్తకుండ చేయుచున్నారు.

కాంగ్రెసుయొక్క ప్రస్తుత అధికారవర్గము మారకుండనున్నచో స్వాతంత్ర్యపోరాటము జరుగనే జరుగదు. తుదకు ఏకోటక సాకుచెప్పి, కాంగ్రెసుకు విజయము చేకూరెనదని ప్రకటించి పోరాటమున కావశ్యకతలేదని సద్దుపుచ్చగలరు. కాని కాంగ్రెసులో చేరిన ప్రజాసామాన్యమునకు ఇంత సులభముగా నమ్మకము కలిగించుట సంభవముకాదు. వారిలో ఇటీవల అఖండమైన రాజకీయోత్తేజము కలిగినది. వారికిని ప్రస్తుత నాయకులకును తీవ్రమగు పోరాటము జరుగుచున్నది. ఇటివలకు మాటు అధ్యక్షుని ఎన్నికమూలముగా ఉత్పన్నమైన తగాదా తత్సంబంధమైనదే. సుభాష్‌బోసుగారి విజయము కాంగ్రెసుకు నాయకులుగానుండి సకల వ్యవహారములు నడుపుచున్న గాంధిగారి పక్షమునకు గండె చెరుగు కలిగించెను. అందువల్ల సుభాష్ బోసుగారు రాజీనామా ఇచ్చు పరిస్థితులు కల్పించిరి. బెంగాలుకాంగ్రెసు సంఘమునకును, కాంగ్రెసు కార్యసంఘమునకును ఇపుడు ఉదయించిన శత్రుభావమునకు, బోసుగారు రాజీనామా ఇయ్యక తప్పని పరిస్థితులు కల్పించినందుకు బెంగాలీలకు కలిగిన ఆగ్రహమే కారణము. ఈవిధముగా కాంగ్రెసులో అంతఃకలహములు పెచ్చు రేగుచున్నవి. సాధారణ మానవులతో నిండిన కాంగ్రెసుసంస్థలో కలవరములు చీలిక లుదయించుట విపరీత మని చేననగాని అట్టి సందర్భములలో పరిష్కారభారమును యావత్తు కాంగ్రెసు సభ్యసముదాయమునకు వదిలి పెట్టుట సముచితము. అట్లుచేయుటకు బదులు, కాంగ్రెసులో మన్న ప్రజల సంపుయొక్క తెలివితేటలు వృద్ధియగుట తమ నాయకత్వమునకు భంగకరమని తలచి, వారినియంత్రిప్రాయములుగా తమ మాట ప్రకారం నడవవలసిన వారినిగా చేయుటకే ప్రస్తుతకాంగ్రెసు నాయకులు సర్వవిధములను ప్రయత్నించుచున్నారు. తెలివితేటలు లేని ప్రజాసముదాయముద్వారా స్వాతంత్ర్యము సంపాదించుట అసంభవమని నుర్తించుటలేదు.

స్వాతంత్ర్య ప్రమాణమును గూర్చి గాంధితత్వమును ప్రతిబింబిస్తూ అనస్థీంచనట్లు నిర్బంధించుచున్నారు. ఇట్టి సూత్రమును కాంగ్రెసు బహిరంగ సమావేశములో చర్చకుపెట్టి అధికసంఖ్యాకులొప్పుకొనునెడల అనులపరచిన పబుబుగానుండెడిది. మహాత్మునికి కాంగ్రెసువారిలో అధికసంఖ్యాకు లనుకూలురని చెప్పవచ్చు. వారికున్నదికేవలము మూఢవిశ్వాసము మాత్రమే. వారికే పాటి రాజకీయ పరిజ్ఞానమును స్వబుద్ధియు లేదనుటకు ఈ మూఢవిశ్వాసము నిదర్శనము.

ఈఏడు కాంగ్రెసధ్యక్షపదవికి ఎన్నికజరిపినపుడు తమపక్షపు అభ్యర్థి పోటీలేకుండ నెగ్గుటకు ప్రస్తుత నాయకవర్గమువారు గట్టి ప్రయత్నము చేయుచున్నారు. తమపక్షంవారే ఎన్నికలలో గెలుచునట్లు ఏర్పాట్లు చేసినారుగదా? తమ అభ్యర్థి పోటీయున్నను విజయుడగుట తప్పదు. అట్టిశరి పోటీగా ఎవరైన నిలిచినచేమి? సుభాష్ బోసుగారిమీద నిషేధాజ్ఞ తొలగించి వారిని అభ్యర్థిగా నిలువనిచ్చుట న్యాయము. చాలాడిపోవుటయే జరుగును. ఏనప్పటికిని వారి పక్షమునకును చాలా వోట్లువచ్చిన సంగతి విశదమగును. ఇరుపక్షముల బలా బలములు తెలియుట చాలా అవసరము." (అ. ప్రె.)

మునిగినస్టీమరులో టపామునిగిపోవుట

కలకత్తా, జనవరి 12:—

సముద్రమార్గముద్వారా కలకత్తా జి. పి. ఓ. నుండి హాంకాంగ్, షాంఘై, బోబ్‌బోకియో, ఒసాకా, యోకహామా, నాగాసకి, జపాను దేశములకు గత అక్టోబరు 26 వ తేదీని పంపబడ్డ టపా 1939 నవంబరు 13 వ తేదీని సింగపూరు కోస్తావద్ద మునిగిన సర్దా అను స్టీమరుతో మునిగిపోయెనని బెంగాలు అసాము సర్కిలు పోస్టు మాస్టరు-జనరలు గావించిన ప్రకటన తెలుపుచున్నది. (అ. ప్రె.)

సత్యాగ్రహానికి సిద్ధంగా ఉండాలి

జవహరలాలు కిద్వాయిగార్ల ప్రబోధం

సం. రాష్ట్రరైతుల స్వాగతం

ముదరాబాదు, జనవరి 13:—

సంయుక్తరాష్ట్రం వాయవ్య జిల్లాలలో పండిత జవహరలాలుగారు వారంరోజులు సంచారం చేశారు. ఈ నెల 7 వ తేదీని :ఆలిఘరు నుంచి బయలుదేరి బులందమహరు, మీరటు, ముజఫరునగరు, మహరాన్పూరు, ముదాదబాదుజిల్లాలలో చాలా గ్రామాలలోను పట్టణాలలోను సభలలో ప్రసంగించారు. ప్రతిరోజూ 3-4 సభలలో మాటలాడారు. గ్రామాలలో హిందువులు ముస్లిములుకూడా జవహరలాలుగారికి స్వాగతమిచ్చారు. బులందమహరు జిల్లాలో చరారీ ఎస్టేటులో యిటివరకు రైతులు స్థిరమైనయిళ్లను కట్టుకోడానికి వారి కదికారం వుండేదికాదు. టెనెన్సీచట్టం ఆమోదించబడిన తరువాత వారికా అధికారంవచ్చింది అందువల్ల వకరైతు స్థిరమైన గృహమును కట్టడానికి నిశ్చయించాడు. దీనికి జవహరలాలుగారు శంకుస్థాపన చేశారు.

సత్యాగ్రహం చెయ్యడానికి మీరందరూ సిద్ధంగా వుండాలని గ్రామాలలో జవహరలాలుగారు ప్రజలకు తెలియజేశారు.

పట్టణాలలో జరిగిన సభలలో అల్పసంఖ్యాక సంఘాలసమస్య మొదలగువాటినిగురించి జవహరలాలుగారు చెప్పారు.

"రాజప్రతినిధి బొంబాయిలో చేసిన సూచనలను కాంగ్రెసువారామోదించడానికి వీల్లేదు. కాంగ్రెసువారు పూర్ణస్వరాజ్యమునే కోరుతున్నారు. దేశానికి తగిన రాజ్యాంగవిధానమును దేశీయులే నిర్ణయించవలెను. అందుకు ప్రజాప్రతినిధిసంఘం యేర్పడాలి. ఈనెల 23వ తేదీని దేశమునందంతటా స్వాతంత్ర్య దిన సభలను జరిపి ప్రమాణముచేయవలెను" అని మహరాన్పూరులో జరిగిన సభలో జవహరలాలుగారు చెప్పారు.

చాలాచోట్ల చాలామంది కార్మికులసభలలో జవహరలాలుగారు మాట్లాడారు. జవహరలాలుగారు లక్నోలో వకరోజువుండి 16వ తేదీఉదయమునకు అలహాబాదు చేరుతారు.తరువాత వార్ధా వెళతారు. అక్కడ యీనెల 19వతేదీని భారత కాంగ్రెసు కార్యసంఘసభ జరుగుతుంది.

అయోధ్యజిల్లాలో

రఫీఅహమదు కిద్వాయీగారి సంచారం

సంయుక్తరాష్ట్రాల మాజీ కాంగ్రెసు రివిన్యూ మంత్రి రఫీ అహమదు కిద్వాయీగారు అయోధ్య జిల్లాలో యీ నెల 11, 12 తేదీలలో సంచారంచేసి 12 సభలలో మాట్లాడారు.

కిద్వాయీలో జరిగిన సభలో టెనెన్సీ చట్టం వల్ల రైతులకు కలిగే లాభాలను తెలియజేశారు. ఈ చట్టం ఆమోదించబడకుండా చెయ్యడానికి జమీందారులు చాలా ప్రయత్నాలు చేశారు. గాని అవన్నీ వ్యర్థమయినాయి. ఆ కడుపుమంట వల్ల వారిప్పుడు కాంగ్రెసు మీద లేనిపోని నిందలను మోపుతూ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెసుకు యిప్పుడు వెనకటికంటే బలం చాలా అధికమయింది. స్వరాజ్యం త్వరలోనే లభించవలెనంటే రైతులూ కార్మికులూ యూనయన్లందు కాంగ్రెసులో చేరాలి రెంటు రిమిషను బిల్లుకు గవర్నరు అనుమతి నిస్తాడని నాకిపుడు లక్నోలో తెలిసింది. కార్మికుల బాకీల రద్దుబిల్లుకూడా త్వరలోనే ఆమోదించబడవచ్చును. కాంగ్రెసువారికి దొరతనం వారు సంతృప్తికరమైన జవాబును చెప్పకపోతే కాంగ్రెసువారు త్వరలోనే సత్యాగ్రహమును ప్రారంభిస్తారు. అందుకు ప్రజలందరూ సిద్ధంగావుండాలి. భారత సత్యాగ్రహ పర్వనేవాని గాంధి మహాత్ముడు దీన్ని నడిపిస్తాడు. స్వరాజ్యం వచ్చిందాకా యిది సాగుతునే వుంటుంది. కాంగ్రెసు మంత్రుల పరిపాలనంలో జనసామాన్యానికి చాలా సౌకర్యాలు కలిగాయి. ఆరు డిప్టీ కలక్టరు పదవులకు స్వయసాయదారుల కుటుంబాలవారినే నియమించారు. ఇదివరకెన్నడూ యీ కుటుంబాలవారిలోనిలాటి పదవులకు నియమించి వుండలేదు. సామాన్య కుటుంబాలవారికిచాలామందికి పోలీసుశాఖలోను, యితరశాఖలలోను ఉన్నతోద్యోగాలు నిచ్చారు" అని గోండాలో జరిగినసభలో కిద్వాయీగారు చెప్పారు (అ. ప్రె)

స్వాతంత్ర్యదినోత్సవం

పాట్నా, జనవరి 12:—

పాట్నా కళాశాల విద్యార్థులు, జనవరి 26 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవము జరుప నిశ్చయించి, ఆనాడు విద్యార్థులెవరూ కళాశాలకు హాజరుకాకూడదని కోరబడిరి. ఆరోజున కళాశాలాధికారులు కళాశాలమూసుకొనియెడల విద్యార్థులు సమ్మెజేయవలెననికూడా కొందరు సూచించిరి. తుదకు ఆరోజు సెలవుగా ప్రకటించవలెనని పబ్లిసు ఇన్‌స్ట్రక్షను డైరెక్టరును కోరుటకు నిశ్చయింపబడెను. (అ. ప్రె.)



చెన్నరాష్ట్రీయ వార్షిక క్రికెటుపోటీ పందెములయందు, నిన్నటిదినమున, భారతీయులజట్టు ఐరోపీయనులజట్టు నోడించి విజయమందెను. ఈచిత్రమునందు మధ్యకూర్చొనియున్న గవర్నరుగారికి ఎడమవైపున భారతీయజట్టునాయకుడు గోపాలన్‌గారు. రెండవవైపున ఐరోపీయను జట్టునాయకుడు జాన్‌స్టన్‌గారు, వారిప్రక్కను సి. కె. నాయుడుగారు.

సంయుక్తరాష్ట్రములలో పండిత నెహ్రూగారు పర్యటన మొనర్చుచున్నారు. గాజిబాదులో వారికి ఘనమగు స్వాగత మొసగబడెను. జిల్లాకాంగ్రెసుసంఘపు కార్యదర్శి పండిత నెహ్రూగారికి స్వాగతపత్రమునుంచి రజతపేటికను అందజేయుచున్నారు.

రాజప్రతినిధి ఇంకొకమెట్టు దిగాలి

డా॥ పట్టాభిగారి ఉపన్యాసము

నిర్మాణకార్యక్రమం వేదాంతంగాదు

స్వాతంత్ర్య దినోత్సవం అద్భుతంగా జరపాలి

(స్వకీయవిలేఖరి)

బందరు, జనవరి 13:—

బందరుపట్టణ సంయుక్త కాంగ్రెసుసంఘము వారి యాజమాన్యమున నిన్నటి సాయంకాలము శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయమునెదుట, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులును, కాంగ్రెసు వర్కింగుకమిటీ మెంబర్లునగు డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు "ప్రస్తుత రాజకీయ పరిస్థితులు" అను విషయముపై ఉపన్యసించిరి.

10 వ తేదీన వైస్రాయిగారు బొంబాయిలో చేసిన డిక్లరేషనుగురించి మాట్లాడుచూ డా॥ పట్టాభిగారు వైస్రాయిగారు రెండుమెట్లు దిగిరనియు, ఇంకా ఒకమెట్టు దిగవలసియున్నదనిరి. వెస్టమినిస్టరు స్టాట్యూటు ననుసరించి యిండియాకు డొమినియన్ స్టేటసు అర్హతను ఒప్పుకొనుచూ, యిండియాలోనున్న వివిధ పార్టీల నుద్యమించు తగాదాల పరిష్కారము చేయుటకు వాగ్దానమిచ్చిరి. కాని యీ పర్యాయము వైస్రాయిగారు దేశములోని వివిధ పార్టీలకుగల రాజకీయ భేదాభిప్రాయములు దేశమునకు రాగలస్వాతంత్ర్యమునకడ్డమగుచున్నదనిమాత్రము చెప్పలేదు. మరియు కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీ యిండియాకు తగియున్నదనియు, దాని ద్వారా కాన్‌స్టిట్యూషనల్ పరిస్థితిని మార్చుటకు సిలుపనని వైస్రాయిగారు చెప్పలేదు. లోగడ చెప్పినవితిని ఈపర్యాయము కాంగ్రెసువారు బ్రిటిషువారికి యుద్ధములో సహకారము చూపవలెనని కోరెను. ఈధోరణి అంతా మంచిదిగాను దేశమునకు అనుకూలముగా కన్పించినప్పటికి, కాంగ్రెసువారి ఆశయములు నెరవేరునని పొరబాటు కలుగకూడదు. వైస్రాయిగారి డిక్లరేషను పరిశీలించుటకుగాను 19 వ తేదీని వార్ధాలో కాంగ్రెసు వర్కింగుకమిటీ మీటింగు జరుగును. గాంధిమహాత్ముడును ఈవర్కులో పాల్గొనును.

ఏలూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ చర్చలు, తీర్మానములు గురించి మాట్లాడుచూ డా. పట్టాభిగారు ప్రజలు తీర్మానములపై తీవ్రచర్చ జరిగినదని భావించుచున్నారు. అది సహజమే. యువకులు, ఎడమ పక్షమువారు చర్చలో పాల్గొన్నారు. పెద్దలుచేసే తీర్మానాలు యువకులకు వారు పక్షమువారికి నచికరావు. వారు ఏవిషయములో నైన ముందుకు దూకుదు మందురు. పెద్దలు వారి ఆలోచనలు గుర్తించి దేశములోని రాజకీయ విషయముల తీర్మానించెదరు. త్రోసివేయాలనే పెద్దలే దేశమునొక్క రాజకీయములను యింతవరకు తీసుకువచ్చినది. దేశము పోరాటమునకు తగియున్నదా యను విషయమును అనుభవజ్ఞులు నిర్ణయించాలి. రాజకీయ పోరాటమునకు దేశమును సంసిద్ధపరచుటకు గాంధిమహాత్ముడు నిర్మాణకార్యక్రమమును జరుపవలెనన్నాడు. దానివలన అహింసాతత్వము దేశములో ప్రబలముగా నిగడుటయేగాక, గాంధిమహాత్ముడు దేశమునకు ప్రజలను సిలుపుటకు అవకాశము కలుగును. కావున నిర్మాణ కార్యక్రమమును ప్రతిజైందవుకుమను అవలంబించవలెను. దానివలన అహింసాతత్వము దేశమునకు అలవడును. పోలిటిక్సు, యువకులుకూడా అహింసాతత్వమే కావాలంటారు. కాని గాంధిమహాత్ముడు మాత్రమే దేశనాయకత్వము వహించువాడని ఒప్పుకోరు.

పనిచేసేవాడు కొద్దిగా త్రాగకుండా ఎట్లావుండడం? "త్రాగుడు తీసేశామని చెప్పే జిల్లాలలో ఇదివర కెంత త్రాగుడుండేవాళ్లో ఇప్పుడూ అంతే త్రాగుడున్నారని నేనుఛాలెంజి చేసి చెప్పగలను- అని రెడ్డిగారు నొక్కి వక్కాణించిరి. దీనివల్లచేత త్రాగుడుమాన్పించారనడం పద్ధఅబద్ధం.

ఆంధ్రులకు ప్రభుత్వశాఖలలో చాల అన్యాయములు జరిగినవని ఉదాహరణతో రెడ్డినాయుడుగారు నుడివిరి.

"కాంగ్రెసు ప్రభుత్వం అంత్యమైతేనేగాని యీ దేశానికి గడులు లేవు"-అని రెడ్డిగారు హుంకరించిరి.

కాంగ్రెసువారి పరిపాలనలో చాల దుర్నయములు జరిగిన వనిరి. కాబట్టి శాసనసభలలో వారిసెడురోకును సభ్యులు ఉండలెవనిరి. నేమనలు డెమోక్రెటికు పార్టీ నిర్మించుట అవసరమనిరి.

ఆంధ్రరాష్ట్రము వెంటనే ప్రత్యేకముగా యేర్పాటుకాబడవలెనియు, కాంగ్రెసు ప్రభుత్వము విధించిన పన్నులు అంతరింపబడవలెనియు తీర్మానములు గావించిరి.

త్రాగుడు నిషేధించటం తప్పు

సర్ కె. వి. రెడ్డినాయుడుగారి వ్యంగాలు

"కాంగ్రెసుప్రభుత్వం అంతంకావాలి"

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, జనవరి 14:—

నిన్న సాయంకాలము కొంతమంది వర్తకులచే యేర్పాటుచేయబడిన బహిరంగసభలో సర్ కె. వి. రెడ్డినాయుడుగారు కాంగ్రెసుప్రభుత్వమువారి చర్యల విమర్శించుచు ఉపన్యసించిరి. పొగాకువర్తకులు స్వాగతపత్రము సమర్పించిరి. దివాన్‌బహద్దరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు మాట్లాడుచు అమ్మకపు పన్ను, పొగాకుపన్ను తగ్గింపునని యిదివరలో కోరినప్పటికి కాంగ్రెసుప్రభుత్వమువారు తీసివేయనందున, యిప్పటి ప్రభుత్వమును తిరిగి కోరుటలో ఆక్షేపణ లేదనిరి. నేమనలు డెమాక్రెటిక్ పార్టీ స్థాపించి, శాసనసభలను ప్రతినిధుల పంపి ఆందోళన చేయవలసిన అవసరమేర్పడిన దనిరి.

శ్రీ రెడ్డినాయుడుగారు మాట్లాడుచు, రెండున్నరయేండ్లు కాంగ్రెసు ప్రభుత్వము దేశమునల్లకల్లోలముచేసిన దనిరి. పురాణాలలో చెప్పిన ప్రకారం "ఏనాడు ప్రపంచమునకు భారమైనట్టి ప్రభుత్వము సంచరించునో అప్పుడు భగవంతుడు మానవస్వరూపమున అవతారమెత్తి ప్రజలకు తోడ్పడును. అట్లే నేను మీకు తోడ్పడగలను." కాంగ్రెసువారు ప్రజలకు చేసిన వాగ్దానములలో ఒక్కటైనను సరిగా నెరవేర్చలేదు. వారు చేసిన పనులన్నీ వోట్లు సంపాదించడానికు పనికొచ్చేవే. "నాగరికత, జ్ఞానము హెచ్చయినకొలదులో మరఖాతో పనిచేద్దాము అని చెప్పి పనక్కూడదామంటే ఏరూ లాభంలేదు" అని రెడ్డినాయుడుగారనిరి. మద్యపాననిషేధం చేయుతో క్రొత్తపన్నులు ప్రజలనెత్తినిరుద్దారు. గోజంతాకష్టపడిన తర్వాత కొంత శాంతినొందుటకు

బొంబాయి రాష్ట్రీయ ముస్లింలీగు నిధి

జిన్నాగారు ధనమును సమకూర్చుట

బొంబాయి, జనవరి 14:—

"బొంబాయి రాష్ట్రీయ ముస్లింలీగునిధికి ధనమును సమకూర్చడానికిన్నీ, ముస్లిం సామాన్య ప్రజలతో యొక్కువ సంబంధమును కలుగజేసుకోవడానికిన్నీ ఎం. ఏ. జిన్నా, సర్ ఇబ్రహీం కరీంబాయి. ఐ ఐ. చుంద్రిగరుగార్లు మొదలైనవారు కథియవారులో సంచారం చేస్తారు. కథియవారు ముస్లిముల ప్రతినిధులు బొంబాయి వచ్చి జిన్నాగారితో మాట్లాడారు కథియవారావల సిందని జిన్నాగారిని కోరారు. ఈనెల 21 వ తేదీని పీరు కథియవారు మెయిలులో బొంబాయి నుంచి బయలుదేరి రాజకోట, ధోరాజీ, కుటియానా, బటవా మొదలైన స్థలాలకు వెళ్లతారు. అని యీ నిధి కార్యదర్శి ప్రకటించాడు. (అ. ప్రె.)

కాంగ్రెసు ఆఫీసుసోదా

అనంతపురము, జనవరి 13:—

నిన్న సాయంకాలము సుమారు 4 గంటలప్పుడు అనంతపురం జిల్లాకాంగ్రెసుసంఘ కార్యాలయమునకు జిల్లామేజస్ట్రేటు వారంటుతో పోలీసు డిప్టీసూపరింటెండెంటు, పోలీసు సిబ్బందితో వచ్చి కార్యాలయమునందును రహస్యకరపత్రములకై సోదాచేసిరి. జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీ పి. రామాచార్యులుగారు హాజరుండిరి. "స్వతంత్రభారత్" అను పత్రికలు మూడు సంచికలు అచట ఉండగా పోలీసులు తీసుకొని వెళ్లిరి. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వ ఎన్నికలు

అనంతపురము, జనవరి 13:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వమునకు వచ్చిన దరఖాస్తులలో కొంతమంది ఉపసంహరించుకొన్నందున త్రియుతులు కె. సుబ్బిరెడ్డి, ఇ. వెంకటరామయ్యచెట్టిగార్లు కదిరి తాలూకా నుండి పోటీ నేక ఎన్నుకోబడిరి. ధర్మవరము, సత్తి తాలూకాలయందు మాత్రము పోటీ జరుగవలసి యున్నది. అందుకై 24, 25 వ తేదీలు నిర్ణయింప బడియున్నవి. (స్వ. వి.)

కీ॥ శే॥ నెంపటి సాంబశివరావుగారు

బందరు, జనవరి 13:—

బందరు కాపురస్థులును చాలాకాలము బోర్డు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నుండి రిటైరు అయినట్టి శ్రీ నెంపటి సాంబశివరావుగారు నిన్న మధ్యాహ్నము తమ స్వగృహమున 60 వ ఏటను పరలోక గతులయిరని తెలుపుటకు చింతిలుచున్నాము. (స్వ. వి.)

గాంధిగారు డాక్టరువంటివాడు రోగికి ఏమందు నిచ్చిన రోగము కుదురునో తెలుసుకొన సమర్థుడు. అటులనే గాంధిమహాత్ముడు దేశస్వాతంత్ర్య సంపాదనకు ప్రజలను ఏ స్థితికి తీసుకురావలెనో తెలుసుకొనగలవారు. ఆంధ్రులబలము మహాత్మునకు తెలుసును కాని ఆంధ్రులకు ఓర్పులేదనికూడా వారికి తెలుసును. ఈ కారణములవల్ల మననాయకులు ఏమికోరిన దానిని చేయవలసియున్నది. మన ఏర్పాటు లన్నియు ప్రభుత్వమునకు ప్రతినిధులను మనప్రజలద్వారానే తెలియుచున్నవి. దేశములో రాజకీయములపట్ల చేయుపనులను, దేశీయుల కోర్కెలను గాంధిమహాత్ముడు వైస్రాయిగారికి తెలుపు నేయున్నాడు. వైస్రాయిగారిని ప్రజల ప్రయత్నముల విషయము అనుమానించుటలు చేయుటలేదు.

బ్రిటిషువారి అవినీతికార్యముల గురించి ప్రతిదినము జర్మనీవారు తెలుపుచున్నారు. మరియు ఇంగ్లీషువారి ప్రతిష్ఠపోయినదని తెలుపుచున్నారు. ఆంగ్లేయులకు పరపతిపోయిందంటే వారిఆర్థిక స్థితి నెనుకబడియున్నదన్నమాటే. రాష్ట్రములలో మంత్రులను పరిపాలనకు తీసుకొనిరావలెనని ప్రభుత్వము వారు ఆదుర్దాపడుటలేదు. కాని హిందువులు బ్రిటిషువారి ఆజ్ఞలకు లొంగరని బ్రిటిషువారు తెలుసుకొన్నారు. ఈతాంత్రికములను తొలగించి దేశమును స్వపరిపాలనకు తెచ్చుటకే గాంధిమహాత్ముడు నిర్మాణ కార్యక్రమమును ఆచరించవలె నంటున్నాడు. దేశదారిద్ర్యమును తొలగించి ఆర్థికముగా స్వరాజ్యము తీసుకు రాగల్గినట్టియు, నిర్మాణ కార్యక్రమములో ఒక మెట్టుకు నూలువడుకుట గురించి మిమ్ములను మహాత్ముడు ప్రశ్నించును. మీరు నూలువడకరు, ఖద్దరుకట్టరు. కాని లోకల్ బోర్డులు, మునిసిపాలిటీలలో అభ్యర్థిత్వమునకు మాత్రము ఖద్దరుకట్టెదరు. యీ నిర్మాణ కార్యక్రమాన్ని ఏలూరు మహాసభలో వేదాంతంఅన్నారు. దేశానికి రైతులు, కార్మికులు ప్రభుత్వము కావలంటున్నారు. అదినిజమే. యీనెల 26 వ తేదీ జరుగబోవు స్వాతంత్ర్యదినమున అవలంభించవలసిన తీర్మానములలోని ఖద్దరు, నూలువడుకు భాగములకు ఎడమపక్షమువారు అక్షేపించుచూ, యీ రెంటిని మినహాయించి మిగతా తీర్మానాన్ని ఆమోదించెదరట. కాని మహాత్ముడు వీరి అభిప్రాయముతో ఏకీభవించలేదు. ఖద్దరు, నూలువడుకుట యీ రెంటిమూలనుగదే దేశమునకు స్వతంత్రము రాగలదని మహాత్ముని అభిప్రాయము. యువకులు కాంగ్రెసువారి ఆశయములను నియమావళిని ఒప్పుకొనరు. వారు రష్యాదేశపు చరిత్ర చదివి మార్క్సు సిద్ధాంతమును యిండియాలో కాంగ్రెసు అవలంభించాలని పట్టువదలగా యున్నారు. వారుమాత్రము ఇండియన్ నేషనల్ కాంగ్రెసు చరిత్ర చదువరు. అందులోని మంచిని గ్రహించరు. మనము మహాత్ముని కోరిక ప్రకారము నిర్మాణకార్యక్రమము అవలంభించిన దేశ స్వాతంత్ర్యమును తెప్పక తెచ్చుటకును, బ్రిటిషువారిని మన వృత్తమునకు మరల్చుటకును, అవకాశము గలదనుచూ పట్టాభిగారు స్వతంత్ర దినమున మహాత్ముని కోరికప్రకారం ప్రమాణము తీసుకొని, ఖద్దరునే కట్టవలెనని ప్రజలను హెచ్చరించిరి.

తిర్వాత శ్రీ చెలుకువాడ వెంకటనరసింహం పంతులుగారు నిర్మాణకార్యక్రమముపై ఒక గంట ఉపన్యసించిరి.

Printed & Published by S. Sambhu Prasad. at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras